సమావేశము – VI
వాల్యూము – VI
నెం. 2

వెల : రూ. 20–50
4 జనవరి, 2017
బుధవారం,
(శక సం. 1938,
పుష్యం – 14)

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

<u>విషయ సూచిక</u>

**పేజి. నెం.**

1. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు ... 01

2. ముఖ్యమంత్రిగారి వివరణ : ... 15

ఉదయ్ పథకంలో తెలంగాణ – కేంద్రంతో ఒప్పందం

3. సభా కార్యక్రమం : ... 17

వాయిదా తీర్మానాల అనుమతి గురించి

5. లఘు చర్చ : ... 17

"ఫీజు రీయింబర్సుమెంటు పథకం మరియు విద్యార్థులకు ఉపకార వేతనాల" గురించి.

* * *

# తెలంగాణ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ  ఎస్. మధుసూదనాచారి |
| ఉప సభాపతి | : | శ్రీమతి ఎం.  పద్మా దేవేందర్ రెడ్డి |
| కార్యదర్శి | : | డా. ఎస్.  రాజ సదారామ్ |
| సంయుక్త  కార్యదర్శి | : | డా. వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి. బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గాప్రసాద్<br>శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి  వి.ఎస్. ప్రసన్న కుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. శ్రీనివాస్ |

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

# అధికార నివేదిక

## ( ఆరవ సమావేశము - పదునాల్గవ రోజు)

## బుధవారం, జనవరి 4, 2017

(సభ ఉ.గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

### నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

**MR. SPEAKER:-** Please resume your seats. Now, Question Hour.

### కళ్యాణ లక్ష్మి పథకం

* ప్రశ్న నెం.(52)1815 శ్రీమతి కొండా సురేఖ (వరంగల్-వెస్ట్), శ్రీమతి బోడిగ శోభ (చొప్పదండి), శ్రీమతి అజ్మీరా రేఖ (ఖానాపూర్), శ్రీమతి కోవా లక్ష్మి (ఆసిఫాబాద్), శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్ (ఉప్పల్)- గౌరవనీయులైన ఇంధన మరియు షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) కళ్యాణలక్ష్మి పథకం క్రింద ఇప్పటివరకు లబ్ధిపొందిన ఎస్.సి, ఎస్.టి, కుటుంబాల సంఖ్య ఎంత ;

ఆ) ఇందుకు సంబంధించి జిల్లావారీ వివరాలు ఏమిటి ;

ఇ) వెనుకబడిన తరగతులు, ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు కూడా కళ్యాణ లక్ష్మి పథకాన్ని విస్తరించే ప్రతిపాదనలు ఉన్న విషయం వాస్తవమేనా ;

ఈ) అయితే ఆ వివరాలేమిటి ?

**ఇంధన మరియు షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ (శ్రీ జి. జగదీష్‌రెడ్డి) :** అ) కళ్యాణలక్ష్మి పథకం క్రింద ఇప్పటివరకు ఆర్థిక సహాయం సమకూర్చిన కుటుంబాల సంఖ్య 81,879. అందులో 52,205 కుటుంబాలు షెడ్యూల్డు కులాలకు 29,674 కుటుంబాలు షెడ్యూల్డు తెగలకు చెందినవి.

ఆ) జిల్లావారీ వివరాలను ఈ క్రింద ఇవ్వడమయింది.

**జిల్లావారీ వివరాలు**

| జిల్లా పేరు | షెడ్యూల్డు కులాలు | షెడ్యూల్డు తెగలు | మొత్తం |
|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 |
| 1. అదిలాబాదు | 4732 | 5389 | 10121 |
| 2. భద్రాద్రి కొత్తగూడెం | 86 | 239 | 325 |
| 3. హైదరాబాదు | 1500 | 121 | 1621 |
| 4. జగిత్యాల | 79 | 16 | 95 |
| 5. జనగాం | 74 | 94 | 168 |
| 6. జయశంకర్ భూపాల్‌పల్లి | 1 | 3 | 4 |
| 7. జోగులాంబ గద్వాల్ | 35 | 5 | 40 |
| 8. కామారెడ్డి | 59 | 36 | 95 |
| 9. కరీంనగర్ | 7207 | 879 | 8086 |
| 10. ఖమ్మం | 4576 | 4705 | 10281 |
| 11. కొమరంభీమ్ ఆసిఫాబాద్ | 17 | 46 | 60 |
| 12. మహబూబాబాద్ | 14 | 129 | 143 |
| 13. మహబూబ్‌నగర్ | 7645 | 3354 | 10999 |
| 14. మంచిర్యాల | 19 | 19 | 38 |
| 15. మెదక్ | 4895 | 1961 | 6856 |
| 16. మేడ్చల్-మల్కాజిగిరి | 125 | 9 | 134 |
| 17. నాగర్‌కర్నూలు | 0 | 0 | 0 |
| 18. నల్గొండ | 6804 | 3731 | 10535 |
| 19. నిర్మల్ | 2 | 0 | 2 |
| 20. నిజామాబాద్ | 3379 | 1683 | 5062 |

| 1 | 2 | 3 | 4 |
|---|---|---|---|
| 21. పెద్దపల్లి | 13 | 3 | 16 |
| 22. రాజన్న సిరిసిల్ల | 8 | 4 | 12 |
| 23. రంగారెడ్డి | 4519 | 1496 | 6015 |
| 24. సంగారెడ్డి | 328 | 174 | 502 |
| 25. సిద్దిపేట | 116 | 7 | 123 |
| 26. సూర్యపేట | 176 | 92 | 268 |
| 27. వికారాబాద్ | 90 | 68 | 158 |
| 28. వనపర్తి | 38 | 23 | 61 |
| 29. వరంగల్ రూరల్ | 98 | 178 | 276 |
| 30. వరంగల్ అర్బన్ | 5514 | 4177 | 9691 |
| 31. యాదాద్రి భువనగిరి | 56 | 33 | 89 |
| మొత్తం | 52205 | 29674 | 81879 |

ఇ) అవునండీ.

ఈ) ప్రభుత్వం 2016, ఏప్రిల్ 1వ తేదీ నుండి "కల్యాణలక్ష్మి పథకం" క్రింద వివాహ సమయంలో సామాజికంగా, విద్యా పరంగా, వెనుకబడిన తరగతులు, ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు చెందిన ప్రతి అవివాహిత యువతికి రూ.51,000/-ల (యాభై ఒక్క వేల రూపాయలు మాత్రమే) ఆర్థిక సహాయాన్ని విస్తరిస్తూ 21-4-2016 తేదీ గల వెనుకబడిన తరగతుల సంక్షేమ (ఓపి) శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం. 05లో ఉత్తర్వులు జారీ చేసింది.

**శ్రీమతి కొండా సురేఖః-** అసెంబ్లీ సమావేశంలో రెండవసారి మాట్లాడ్డానికి అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు. మన ముఖ్యమంత్రి గారు అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేయాలని, నిరుపేద కుటుంబాలకు ఆర్థిక స్వావలంబన ఉండాలనీ, వాళ్లు గౌరవంగా బ్రతికే విధంగా నిర్ణయాలు తీసుకోవాలనే లక్ష్యంతో ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. ముఖ్యమంత్రి గారు తెలంగాణ కోసం పోరాటం చేస్తున్నప్పుడు రాష్ట్రమంతటా తిరుగుతూ అన్ని జిల్లాల్లోని అన్ని కులాల కుటుంబాల వారిని ప్రత్యక్షంగా చూసి వారి బాధలను అవగాహన చేసుకున్నారు. కాబట్టి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత అన్ని కులాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించే దిశగా ఈ ప్రభుత్వాన్ని ముందుకు తీసుకువెళుతున్నారు. దాంట్లో భాగంగా ముఖ్యంగా ఎస్.సి., ఎస్.టి., మైనారిటీలు, వైనుకబడిన తరగతులు, ఆర్థికంగా వెనుకబడిన వారికి న్యాయం చేయాలనే ఒక సంకల్పంతో ముందుకు వెళుతున్నారు.

ఈ కాలంలో అమ్మాయి పుడితే అమ్ముకోవడమో లేదా వదిలేయడమో లాంటి పనులు చేస్తున్న వారికి ధైర్యాన్ని, స్థైర్యాన్ని కల్పించి ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది, అమ్మాయిలను అభాసుపాలు చేయవద్దనే ఆలోచనతో ఇంత మంచి కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగింది. కల్యాణ లక్ష్మి కార్యక్రమంలో మేము కూడా భాగస్వాములు కావడం అదృష్టంగా భావిస్తున్నాము. మంత్రి గారు ఇచ్చిన సమాధానాలే కాకుండా ఇంకా కొన్ని సమస్యలు మా దృష్టికి వచ్చాయి. వాటిని మంత్రి గారి దృష్టికి తీసుకు వెళుతూ సమాధానం చెప్పాలని మీ ద్వారా కోరుతున్నాను అధ్యక్షా.

(తెలుగు దేశం పార్టీ సభ్యుడు శ్రీ ఎ.రేవంత్ రెడ్డి నుంచి అంతరాయం)

ముస్లింలలో కూడా ఓ.సీ.లు ఉంటారు. మీర్జా, పఠాన్, సయ్యద్, మరియు బేక్ అనే తెగలు వారిలో ఉంటారు. వారు కుల ధృవీకరణ పత్రం కోసం ఆన్‌లైన్‌లో అప్లై చేసేటప్పుడు కొంత ఇబ్బంది కలుగుతోంది. ఓ.సీ. ముస్లింల సర్టిఫికేట్లు ఆన్‌లైన్‌లో సబ్‌మిట్ చేసుకునే విధంగా సాఫ్ట్‌వేర్‌ను తీసుకు రావాలని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. మరొక విషయం ఏమిటంటే జిల్లాల బైఫర్‌కేషన్ అయిన తరువాత కొన్ని సమస్యలు తలెత్తాయి. ఆ సమస్యలను పరిష్కరించారా, జిల్లాల వారీగా ఇబ్బంది కలగకుండా అప్లికేషన్లు ఆన్‌లైన్ అవుతున్నాయా వివరించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ సాఫ్ట్‌వేర్‌ను డెవలప్ చేసింది సి.జి.జి. ఆ సాఫ్ట్‌వేర్ కొంచెం స్లోగా ఉందని మా దృష్టికి రావడం జరిగింది. ప్రభుత్వానికి సంబంధించి ఎన్.ఐ.సి. సాఫ్ట్‌వేర్ సైట్ అయితే ఫాస్ట్‌గా ఉంటుందని, బాగుంటుందని కొన్ని అభిప్రాయాలున్నాయి. దాన్ని మార్చే ఉద్దేశం ఏమన్నా ఉందా అని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను. మరొక చిన్న అనుమానం ఏమిటంటే ఇంట్లో ఎంత మంది ఆడ పిల్లలున్నా ఈ పథకం వర్తిస్తుందా లేక ఒకరికే వర్తిస్తుందా అనే అనుమానాలు చాలా మందిలో ఉన్నాయి, కాబట్టి ఈ విషయం గురించి కూడా ఆలోచించాలని గౌరవ మంత్రి గారిని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ పథకం మిస్ యూజ్ అయిందని మీ దృష్టికి ఏమన్నా వచ్చిందా?

(తెలుగు దేశం పార్టీ సభ్యులు రైతుల సమస్యల మీద ఇచ్చిన వాయిదా ప్రతిపాదనలను ఆమోదించాలని కోరుతూ సభలో నినాదాలు చేయసాగారు.)

**మిస్టర్ స్పీకర్ః-** క్వశ్చన్ అవర్ ఇది, దయచేసి అందరూ కూర్చోండి.

**శ్రీమతి కొండా సురేఖః–** అమ్మాయిలైతే డూప్లికేట్ అయ్యే అవకాశం లేదు కాని, అబ్బాయిలంటే రెండు మూడు పెళ్లిళ్లు చేసుకొని మోసం చేసే అవకాశం ఉంటుంది. అలాంటివేమైనా మీ దృష్టికి వచ్చాయా, వస్తే ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో తెలియజేయాల్సిందిగా మీ ద్వారా కోరుతున్నాను. ఈ పథకం "ఓన్లీ బిలాంగ్స్ టు తెలంగాణ" అని మనకు నోటీస్‌లో ఉంది. ఇతర ప్రదేశాల నుంచి వచ్చి ఇక్కడ సెటిల్ అయిన వారికి కూడా ఈ పథకాన్ని వర్తింప చేస్తారా అలా వర్తింప చేస్తే దానికి ఏమైనా గైడ్‌లైన్స్ పెట్టారా తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను. నెల ముందు అప్లై చేసుకోవాలని జి.ఓ.లో ఉంది. అనుకోకుండా వారంలో పెళ్లిళ్లు సెటిలై ముహూర్తాలు పెట్టుకునే సందర్భాలు కూడా ఉంటాయి, అలాంటి వారు ఏ విధంగా ప్రొసీడ్ కావాలో మంత్రి గారిని కోరుతూ ఈ పథకం కేవలం ఎస్.సి, ఎస్.టి. మైనారిటీలకే కాకుండా ఓ.సీ.లకు, బి.సి.లకు, ఇ.బి.సి.లకు కూడా వర్తింప చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ, నేను అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వాల్సిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

(తెలుగు దేశం పార్టీ సభ్యులు రైతులకు అస్యూరెన్స్ ఇవ్వాలంటూ నినాదాలు చేయసాగారు.)

**మిస్టర్ స్పీకర్ః–** రైతుల విషయంలో అందరికీ పట్టింపు ఉంది. రేవంత్ రెడ్డి గారు ఇది క్వశ్చన్ అవర్. అస్యూరెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బుల్డోజ్ చేయాలనే ప్రయత్నం చేయకండి, దయచేసి మీరు కూర్చోండి.

**శ్రీమతి బోడిగ శోభః–** కల్యాణ లక్ష్మి పథకం మీద మాట్లాడ్డానికి అవకాశం ఇచ్చినందుకు అందరికీ ధన్యవాదాలు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్.సి., ఎస్.టి. కుటుంబాలను అదేవిధంగా మైనారిటీ వర్గాలను దృష్టిలో పెట్టుకొని పేద కుటుంబాలను ఆదుకోవాలని గౌరవ ముఖ్యమంత్రి గారు మొదటి సంవత్సరంలోనే పెద్ద మనసుతో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను తీసుకు వచ్చినందుకు ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఎస్.సి., ఎస్.టి., ఒ.సి., బి.సి., మైనారిటీలకు ఈ పథకం వర్తింప చేయాలనే ఉద్దేశంతో ప్రతి పేద కుటుంబానికి ఒక తండ్రి లాగా, ఒక తోబుట్టువు లాగా ఈ ప్రయత్నం చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో పెళ్లి కాని ఆడపిల్లలకు రూ.51 వేలు ఇస్తామని భరోసా ఇస్తున్నందుకు ఒక మహిళా ఎం.ఎల్.ఎ. గా నేను వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మన తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల వారీగా కల్యాణ లక్ష్మి పథకం క్రింద ఎంత మంది లబ్ధి పొందారో ఆ సంఖ్యను తెలియజేయాలని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. పెళ్లి చేసుకోబోయే అమ్మాయిలు చదువుకున్న వారైతే స్టడీ సర్టిఫికేట్ పెడుతున్నారు. చదువుకోని అమ్మాయిల విషయానికి వస్తే కుల ధృవీకరణ పత్రాల విషయంలో చాలా ఇబ్బందులు పడుతున్నారు. ముస్లింలు గాని ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీలు, ఎవరికైనా సరే కుల ధృవీకరణ పత్రం ఇవ్వడంలో ఎమ్.ఆర్.ఒ.లు, జిల్లా కలెక్టర్లు చాలా ఇబ్బంది పెట్టడంతో వారికి ఆ సర్టిఫికేట్‌లు రాక కల్యాణ లక్ష్మి పథకాన్ని ఉపయోగించుకోలేక పోతున్నారు. దాని మీద మంత్రి వర్యులు వివరణ ఇవ్వాలని కోరుతున్నాను.

**10.10 ఉ.** అదే విధంగా కల్యాణ లక్ష్మి పథకం కింద రూ. 51,000 ప్రభుత్వ పక్షాన లబ్ధిదారుల కుటుంబాలకు గౌరవ ముఖ్యమంత్రి గారు ఇస్తున్నారు కాబట్టి ఆ డబ్బును వివాహం రోజునే ఇస్తే బాగుంటుంది. ప్రభుత్వ పక్షాన ప్రతి ఎం.ఎల్.ఏ. ఆ వివాహానికి హాజరైనప్పుడు, ఈ డబ్బును ఆ తల్లిదండ్రులకు ఇస్తే బాగుంటుందని నా అభిప్రాయం. వివాహం అయిన నెల, రెండు నెలల తరువాత ఆ డబ్బు వస్తుందని తల్లిదండ్రులు బాధపడుతున్నారు. ఆ విధంగా ఇచ్చే పద్ధతి గురించి మంత్రివర్యులు ఏమైనా ఆలోచిస్తున్నారా? వివాహానికి హాజరై కుటుంబసభ్యులతో కలసి భోజనం చేసి ఈ డబ్బును వారి చేతిలో పెడితే ఈ ప్రభుత్వాన్ని ఇంకా దీవిస్తారు. ముఖ్యమంత్రి గారికి ఇంకా అండదండగా ప్రజలు ఉంటారని ఆ దిశగా ఏమైనా ఆలోచిస్తున్నారా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

**శ్రీమతి ఏ. రేఖ : –** అధ్యక్షా, కల్యాణ లక్ష్మి పథకం క్రింద రూ.51,000 డబ్బును ఆడపిల్లలున్న తల్లిదండ్రులకు ఇస్తున్నాము. వారు ఆ డబ్బును యాభై లక్షల రూపాయలతో సమానంగా చూస్తున్నారు. మొన్న నేను చెక్ డిస్ట్రిబ్యూట్ చేసినప్పుడు చూశాను. బీసి కుటుంబానికి ఫస్ట్ టైం చెక్ ఇవ్వడం చాలా సంతోషంగా అనిపించింది అధ్యక్షా. ఆ అమ్మ నాతో ఏమన్నదంటే, నిజంగా నాకు, అన్నా, చెల్లెలు ఉన్నా ఈ విధంగా సహాయం చెయ్యరు, ముఖ్యమంత్రి గారు మాకు ఈ విధంగా డబ్బు ఇచ్చి మమ్మల్ని ఆదుకుంటున్నారని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారికి మా ప్రాంత ప్రజల తరపున, మహిళల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ పథకానికి సంబంధించి మా నియోజకవర్గంలో చాలా వరకు మిస్‌యూజ్ అయ్యింది. నేను అధికారులకు కూడా చెప్పాను. అటువంటి కేసులేమైనా మీ దృష్టికి వచ్చాయా, వస్తే మీరు ఏ విధమైన చర్య తీసుకున్నారు? శోభ అక్క చెప్పినట్లు కల్యాణ లక్ష్మి పథకానికి సంబంధించి ఎవరు అప్లై చేసుకున్నా, పెళ్లి రోజునే చెక్స్ ఇస్తే బాగుంటుందని నా అభిప్రాయం.

**శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ : –** అధ్యక్షా, జిల్లాలు ఏర్పడిన తరువాత టెక్నికల్ ఫాల్ట్ వల్లో లేక మరొక కారణం వల్లో ఈ పథకానికి సంబంధించి కొంత జాప్యం జరుగుతోంది. సంవత్సరం నుండి దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని కొత్త జిల్లాలకు ట్రాన్స్‌ఫర్ అయితే సమస్యలు క్లియర్ అవుతాయి. ఈ పథకానికి సంబంధించి, ప్రభుత్వం, శాసనసభ్యులకు వెసులుబాటు కల్పించింది. ఆ ప్రకారం వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే సంతకాలు పెట్టి పంపిస్తున్నాము. కాని చెక్స్ రావడం లేదు. మేడ్చల్ నియోజకవర్గానికి సంబంధించి 120 మంది ఎస్సీలకు, 9 మంది ఎస్టీలకు మొత్తం 139 మందికి ఈ పథకం ద్వారా లబ్ధి చేకూర్చారు. మేము చాలా వివాహాలకు హాజరయ్యాము. ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనారిటీలకు సంబంధించి కొన్ని వందల సంఖ్యలో అప్లికేషన్స్ పెండింగ్‌లో ఉన్నాయి. వెళ్లిన ప్రతి చోటా ఈ పథకం గురించి చెబుతున్నాము. మసీదుల దగ్గర షాదీ ముబారక్ పథకానికి సంబంధించి నోటీసు బోర్డులలో పెట్టించాము. చర్చిల వద్ద కూడా ఈ పథకం గురించి నోటీసు బోర్డులలో పెట్టించాము. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు పెట్టుకోమన్నారు. అందులో కొన్ని సాంకేతిక పరమైన అంశాలు, పేద కుటుంబాలకు తెలియకపోవడం వల్ల ఇబ్బంది కలుగుతోంది. ఈ పథకం చాలా బ్రహ్మాండమైనది. అందువల్ల ఖచ్చితంగా పెళ్లి రోజే చెక్ ఇచ్చే విధంగా చూస్తే మంచిదని నా విన్నపం.

**డా.కె. లక్ష్మణ్ (ముషీరాబాద్): –** అధ్యక్షా, కళ్యాణ లక్ష్మి పథకం గురించి ముఖ్యమంత్రి గారు ప్రకటించిన తరువాత దీనిని బీసీలకు, ఈబీసీలకు వర్తింప చేస్తే బాగుంటుందని చెప్పినప్పుడు, ఆలస్యం అయినప్పటికీ 1, ఏప్రిల్, 2016 నుండి ఆయా వర్గాల వారికి వర్తింప చేస్తామని ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాము. వాస్తవంగా, ఈ ప్రశ్న ఎస్సీ, ఎస్టీల వారికి పరిమితం అయినప్పటికీ, బీసి, ఈబీసీ వర్గాలకు సంబంధించి ఎంత మంది లబ్ధి పొందుతున్నారనే వివరాలు ఇస్తే బాగుంటుంది. ఒక కంప్లెయింట్ ఏమిటంటే, ఏప్రిల్ నుండి డిసెంబర్ వరకూ, కళ్యాణ లక్ష్మి పథకానికి సంబంధించి, బీసి, ఈబీసి వర్గాలకు చెందిన అప్లికేషన్స్ చాలా పెండింగ్‌లో ఉన్నాయి. ఎం.ఎల్.ఏ.లు వాటిని తీసుకొని, సంతకాలు పెట్టి, ఎం.ఆర్.ఓ.లకు, తహశీల్దార్లకు సిఫారసు చేయడం జరిగింది. వందల సంఖ్యలో అప్లికేషన్స్ పెండింగ్‌లో ఉన్నాయి. సర్వర్ పనిచేయడం లేదని, అప్లికేషన్స్ అప్‌లోడ్ కావడం లేదని చెబుతున్నారు. మీరు సిఫార్సు చేసిన దరఖాస్తులు మా దగ్గర ఉన్నాయని, టెక్నికల్ డిఫెక్ట్ వల్ల ఇబ్బంది వస్తోందని, డిఫెక్ట్ రెక్టిఫై అయిన తరువాత అప్లికేషన్స్ అప్‌లోడ్ చేస్తామని చెబుతున్నారు. ఇది ఎంతవరకూ వాస్తవం? డిఫెక్ట్‌ను రెక్టిఫై చేయడానికి ఎంత సమయం అవసరం? పెళ్లిళ్లు అయిన తరువాత, ఆ పేద తల్లిదండ్రులు ఆర్థిక భారంతో ఇబ్బందులు పడుతున్నారు. వారికి ఈ రూ. 51,000 ఇవ్వడం ఎంతో ఉపశమనంగా ఉంటుంది. ఈ విషయంలో వెంటనే తగు చర్యలు తీసుకొని పెండింగ్‌లో ఉన్న అప్లికేషన్స్‌ను క్లియర్ చేయడానికి ప్రభుత్వం ముందుకు రావాలి. అర్హులైన వారికి కూడా కాస్ట్ సర్టిఫికేట్స్, ఇన్‌కమ్ సర్టిఫికేట్స్ అని తహశీల్దార్ ఆఫీసులలో ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఆ విధానాన్ని సరళీకృతం చేయడానికి చర్యలు తీసుకుంటున్నారా? పెండింగ్ అప్లికేషన్స్‌ను ఎప్పటిలోపు క్లియర్ చేస్తారు?

**డా.జి.చిన్నారెడ్డి (వనపర్తి):–** అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో కొత్త జిల్లాలు, పాత జిల్లాలు మొత్తం కలుపుకుంటే 31 జిల్లాలున్నాయి. ఎంత మంది లబ్ధిదారులకి కళ్యాణ లక్ష్మి పథకం క్రింద సహాయాన్ని అందించడం జరిగిందో, గణాంకాలు ఇవ్వడం జరిగింది. ఒకసారి చూడండి. ప్రభుత్వంలో, పెద్దలు ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి జిల్లాలలో చాలా తక్కువగా లబ్ధి చేకూర్చారు. స్పీకర్‌గా ఉన్న మీ జిల్లాలో కేవలం నలుగురికి మాత్రం అంటే ఎస్సీ కుటుంబంలో ఒకరికి, ఎస్టీ కుటుంబంలో ముగ్గురికి మాత్రమే లబ్ధి చేకూర్చారు. అదే విధంగా నాగర్‌కర్నూల్ జిల్లాలో ఒకరికి కూడా ఇవ్వలేదు. నిర్మల్‌లో కేవలం ఇద్దరికి మాత్రమే లబ్ధి చేకూర్చారు. కేటీఆర్ గారి జిల్లాలో 12 మందికి మాత్రమే ఇచ్చారు. మీరు ఏమైనా సొంతంగా ఇస్తున్నారా? పెళ్లిళ్లు చేసుకోవడం లేదా అక్కడ అనేది గమనించాలి. గౌరవ శాసనసభ్యులు లక్ష్మణ్ గారు చెప్పినట్లు 21.04.2016 నాడు జీ.ఓ.ఎం.ఎస్. నెం. 5 ద్వారా, రాష్ట్రంలో ఉన్నటువంటి వెనుకబడిన తరగతులు, ఆర్థికంగా వెనుకబడిన తరగతుల వారు కూడా కళ్యాణ లక్ష్మి పథకం క్రింద దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. ఇప్పటికే ఎనిమిది మాసాలు అయ్యింది, వెనుకబడిన తరగతులు, ఆర్థికంగా వెనుకబడిన తరగతుల వారిలో ఎంత మందికి కళ్యాణ లక్ష్మి పథకం కింద సహాయం అందించారో తెలపాలి.

**శ్రీ జి. జగదీశ్ రెడ్డి : –** అధ్యక్షా, ప్రశ్నకు సంబంధించి సురేఖ గారు, శోభ గారు, లక్ష్మణ్ గారు, ప్రభాకర్ గారు, చిన్నారెడ్డి గారు మాట్లాడారు. కళ్యాణ లక్ష్మి పథకానికి సంబంధించి వివిధ సమస్యలను మా దృష్టికి తీసుకురావడం జరిగింది. ఎవరో డిమాండ్ చేస్తే ఈ పథకాన్ని ప్రవేశ పెట్టలేదు. ఎన్నికల హామీని దృష్టిలో పెట్టుకొని, ఓట్ల కోసం ఈ పథకాన్ని ప్రవేశపెట్టలేదు. మహిళలకు

సంబంధించి రాష్ట్రంలో ఏమి జరుగుతుంది, పసికందుల శవాలు రోడ్ల మీద ఎందుకు కనబడుతున్నాయి అని ముఖ్యమంత్రి గారు తీవ్రంగా ఆలోచించారు. అసలు ఈ పథకానికి మూలం ఎక్కడ అని తెలుసుకోవాలి. గౌరవ ముఖ్యమంత్రి గారు దినపత్రికలు చదువుతున్నప్పుడు ఒక రోజు ఒక సందర్భంలో హైదరాబాద్ జిల్లా ఎడిషన్‌లోని 8 వ పేజీలో ఒక వార్త చూశారు. ఒక చెత్త కుండీ దగ్గర పసికందు శవాన్ని పందులు పీక్కు తిన్నాయని ఒక వార్త చూశారు. సీయం గారు ఎందుకు ఈ విధంగా జరుగుతోందని మంత్రులతో చర్చ పెట్టారు.

**10.20 ఉ.** గిరిజన తండాలలో ఆడశిశువుల విక్రయాలు ఎందుకు జరుగుతున్నాయి? ఆడపిల్లలను తొమ్మిది నెలలు మోసి కని, ప్రాణంతోని ఉన్న శిశువులను వదిలేసి పోతున్నారు. అసలు ఆడపిల్ల అని ముందు తెలిస్తే గర్భంలోనే తీసేస్తున్నారు. ఈ దారుణం ఎందుకు జరుగుతున్నదని ఒక రోజంతా ముఖ్యమంత్రిగారు చర్చ చేశారు. దాంట్లో చివరికి తేలిన అంశం ఆడపిల్ల పుడితే వివాహం చేసే సందర్భంలో ఇబ్బంది అవుతుంది. ఆ వివాహం చేయలేకపోవడాన్ని అవమానంగా భావిస్తున్నందుకే పురుట్లోనే వదిలించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆ చర్చ యొక్క సారాంశంగా తేలినందున ఒక్క నిమిషం కూడా ఆలస్యం చేయకుండా మనసున్న ముఖ్యమంత్రి కాబట్టి ఆ అమ్మాయి వివాహాన్ని ప్రభుత్వం తరఫున చేస్తే ఆడపిలలను ఆ రకంగా చంపరు కాబట్టి వారి వివాహ బాధ్యతను ప్రభుత్వమే తీసుకుంటే తప్పేంటని ప్రశ్న వేశారు.

అసలు ఒక సాధారణ కుటుంబం ఆడపిల్ల వివాహం చేయాలంటే ఎంత ఖర్చవుతుందని అధికారులను లెక్కలు అడిగారు. అక్కడ ఉన్న అధికారులు ఒక్కొక్కరు ఒక్కొక అమౌంట్ చెప్పి చివరికి రూ.25వేలు సరిపోతాయని చెప్పారు. ఈ సందర్భంలో చివరికి ముఖ్యమంత్రిగారే అధికారులు చెబుతున్న రూ.25వేలు సరిపోవు. కనీసం రూ.50వేలు ఉంటే వారు గౌరవంగా వివాహం చేసుకోవడానికి అవకాశముంటుందని భావించి రూ.51వేలుగా నిర్ణయించి ఈ పథకానికి ఏం పేరు పెట్టాలని చర్చ చేసినప్పుడు రకరకాల పేర్లు చెప్పగా అప్పటి పంచాయతీరాజ్ శాఖ మంత్రి, ఇప్పటి ఐ.టి శాఖ మంత్రి కేటీఆర్ గారు ఈ "కళ్యాణ లక్ష్మి" పేరును ప్రపోజ్ చేయగా ఆ పేరు చాలా బాగున్నదని అందరూ మద్దతిచ్చారు. ఆ రకంగా "కళ్యాణ లక్ష్మి" కార్యక్రమం పురుడుపోసుకున్నది.

మొదటగా ఈ రాష్ట్రంలో ఎన్ని వివాహాలు జరుగుతాయి, ఎంత ఖర్చవుతుందనే అంచనాలకు రాలేని పరిస్థితులలో మొట్టమొదటిగా సమాజంలో అట్టడుగున ఉండి ఆర్థికంగా బలహీనంగా ఉన్న దళితులు, గిరిజనులు, మైనారిటీ వర్గాలకు ఈ పథకాన్ని అమలు చేద్దాం. ఒక సంవత్సరం గడిచిన తరువాత మిగతా వర్గాలకు కూడా విస్తరిద్దామని ఆరోజే చెప్పారు. దాని ప్రకారం ఒక సంవత్సరం లెక్క చూసిన తరువాత మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కూడా సహకరించే విధంగా ఉన్నందున వెనుకబడిన తరగతులు, ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు కూడా ఏ కులమని చూడకుండా ప్రభుత్వం నుంచి సహాయం అందితే వారి ఆడపిల్లల వివాహం చేసుకోగల్గుతామనుకునే ప్రతి ఒక్క తల్లిదండ్రులకు ఈ పథకాన్ని అందించాలనే ఒక గొప్ప ఉద్దేశంతోనే ముఖ్యమంత్రిగారు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీంట్లో డబ్బులు ఉన్నాయా, లేవా, డబ్బులు ఇంతమేరకే ఇస్తామనే నిబంధనలేమీ లేవు. ఈ రాష్ట్రంలో అన్ని అర్హతలుండి అప్లికేషన్ పెట్టుకున్న ప్రతి యువతికి ఈ పథకాన్ని అమలుచేసే విధంగా చేశాము.

ఈ పథకంలో జరుగుతున్న అవకతవకల గురించి తెలిసి ముఖ్యమంత్రిగారు ఒకరోజు చాలా బాధ పడ్డారు. చాలా గొప్ప సదుద్దేశంతో కూడిన ఈ కార్యక్రమంలో కూడా దొంగలు జొరబడ్డారు, దీంట్లో కూడా తప్పుడు సర్టిఫికేట్లు పెట్టి మిస్‌యూజ్ చేస్తున్నారనే సమాచారం వచ్చిన వెంటనే దానిని విచారణకు ఆదేశించి దాదాపుగా 56 మందిపైన కేసులు పెట్టడంతోబాటు ఈ దొంగ సర్టిఫికేట్లను తయారుచేసిన ముఠాలను పట్టుకొని వారిమీద తగు చర్యలు తీసుకోవడం జరిగింది. ఆ క్రమంలో ఈ పథకాన్ని ఏ శాఖ ద్వారా అమలుచేస్తే బాగుంటుందనే నిర్ణయం తీసుకోవడంలో కొంత ఆలస్యమైన మాట వాస్తవమే. ఆ తరువాత RDO స్థాయి అధికారికి "కళ్యాణ లక్ష్మి" పథకానికి సంబంధించిన అధికారాలిస్తే బాగుంటుందని నిర్ణయించడం జరిగింది. గతంలో జిల్లాస్థాయి అధికారులకు అధికారాలుండేవి. దానిని కొంచెం వికేంద్రీకరించి RDO స్థాయి అధికారికి బాధ్యతలు అప్పగించడం జరిగింది. ఈ పథకం ఇంకా పారదర్శకంగా ఉండాలనే ఉద్దేశంతో గౌరవ శాసనసభ్యులు ఫైనల్‌గా ఆ దరఖాస్తు మీద సంతకం పెట్టి ఫైనల్‌చేసే అధికారమిస్తే ఎక్కడ కూడా ఇన్ని పొరపాట్లు జరిగే అవకాశముండదు కాబట్టి ఇంత మంచి కార్యక్రమం ఎక్కడా చిన్న పొరపాటు జరగొద్దనే ఉద్దేశంతో ప్రతిపక్షమా, ప్రభుత్వ పక్షమా అని చూడకుండా గౌరవ శాసనసభ్యులకే ఆ అధికారం కూడా ఇస్తూ వారు పరిశీలన చేస్తే బాగుంటుందని భావించి నిర్ణయం తీసుకోవడం జరిగింది.

ఆ తరువాత ఇప్పుడు సదరు పథకం చాలా చక్కగా అమలవుతున్నది. ఇదివరకు కొంత ఆలస్యమైన మాట వాస్తమే. సోదరి సురేఖ గారు, అజ్మీరా రేఖ గారు, బోడిగ శోభ గారు

మాట్లాడుతూ "కళ్యాణ లక్ష్మి" పథకం ద్వారా ఇచ్చే రూ.51వేలు వివాహం రోజునే వారికి అందజేస్తే బాగుంటుందని చెప్పారు. అసలు ఈ పథకం ముఖ్యోద్దేశం, ముఖ్యమంత్రిగారు ఆదేశించిన ప్రకారం వివాహం జరిగే ముందురోజే "కళ్యాణలక్ష్మి" పథకం ద్వారా ఇచ్చే డబ్బులు ఇస్తే బాగుంటుంది. ఎందుకంటే ఆ డబ్బులు పెండ్లి ఖర్చుకు ఉపయోగపడతాయని చెప్పారు. అందువల్లనే వివాహానికి నెల రోజుల ముందు దరఖాస్తు చేసుకుంటే బాగుంటుందనే నిబంధన పెట్టాం. ప్రాసెస్ పూర్తి చేయడానికి నెలరోజులైనా పడుతుందనే ఉద్దేశంతో చెప్పాము. కొన్ని సందర్భాలలో వారం రోజుల్లో కూడా వివాహం కుదిరి వివాహం కూడా చేసుకునే అవకాశమున్నదని వారు చెప్పారు. వీలైనంత తొందరగా డబ్బులు చెల్లించాలని ఆదేశించాం. వివాహం రోజుకే డబ్బులు అందజేయాలని ఇప్పటికే ఆదేశాలిచ్చాం. ఇప్పటివరకు పెండింగులో ఉన్న దరఖాస్తులకు సంబంధించి దాదాపుగా నెల రోజుల్లోనే అన్ని క్లియర్ చేయుమని ఆదేశించాం. మధ్యలో కొత్త జిల్లాలకు సంబంధించి కూడా కొంత ఆలస్యమైంది.

సభ్యులు చిన్నారెడ్డి గారు అడిగిన సమస్యకు సంబంధించి కొత్త జిల్లాలు ఏర్పడిన తరువాత ఇప్పుడు ఇవ్వడం జరిగింది. మిగతావన్ని పరిశీలనలో ఉన్నాయి. ఈ పథకానికి సంఖ్యాపరమైన నిబంధనేమీ లేదు. బడ్జెట్ కేటాయింపులు కూడా గత సంవత్సరం ఖర్చును బట్టి దానికంటే ఇంకా రూ.100 కోట్లు అదనంగా కేటాయించారు. ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీ, ఇ.బి.సి వర్గాలలోని వివాహం చేసుకునే ప్రతి ఒక్క యువతికి "కళ్యాణలక్ష్మి" పథకం ద్వారా డబ్బులు అందజేస్తాం. దీంట్లో ఎలాంటి పరిమితులు లేవు. సభ్యులు ఈ పథకాన్ని CGG ద్వారా చేస్తే ఇబ్బంది అవుతున్నదని చెప్పారు. అట్లాంటి ఇబ్బందులేమీ లేవు. అన్ని సమస్యలను పరిష్కారం చేసుకొని వీలైనంత తొందరగా రాబోయే కాలంలో వివాహం రోజునాటికే డబ్బులు అందే విధంగా వారు కూడా అప్లికేషన్‌లు ముందు పెట్టుకుంటే వీలైనంత త్వరగా చేస్తామని గౌరవ సభ్యులకు మీద్వారా తెలియజేస్తున్నాను.

**శ్రీమతి కొండా సురేఖ:–** అధ్యక్షా, నేను అడిగిన మూడు ప్రశ్నలకు సమాధానం రాలేదు. (1) ఆన్‌లైన్ చేసేటప్పుడు ఓ.సి ముస్లింలు మీర్జా, పఠాన్, సయ్యద్, బేగ్ వంటి వారికి మైనారిటీ సర్టిఫికేట్ ప్రొడ్యూస్ చేయమన్నప్పుడు కొంత ఇబ్బంది అవుతున్నది. వారు ఓ.సిలో ఉంటారు కాబట్టి సదరు సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేయాల్సిన అవసరమున్నది. (2) ఒక ఇంట్లో ఎంతమంది ఆడపిల్లలుంటే అంత మందికి "కళ్యాణ లక్ష్మి" పథకం వర్తిస్తుందా? (3) ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి సెటిలైన వారికి "కళ్యాణలక్ష్మి" పథకం అమలుచేస్తారా? వీటి గురించి ఉన్న గైడ్‌లైన్స్ ఏమిటి?

**శ్రీ జి. కిషన్ రెడ్డి (అంబర్‌పేట):–** అధ్యక్షా, మంత్రిగారు జవాబు చెప్పినంత సాఫీగా "కళ్యాణలక్ష్మి" పథకం అమలు జరగడం లేదు. అప్లికేషన్‌లు పెట్టుకున్న తరువాత కూడా కొంతమంది డబ్బులు రావని భావించి వదిలేసిన సందర్భాలున్నాయి. మూడు, నాలుగు నెలల నుంచి అప్లికేషన్‌లు పెండింగు ఉన్నాయి. కంప్యూటర్‌లో మాత్రం ఎమ్మెల్యే గారి సంతకం కోసం పెండింగు ఉన్నట్లుగా చూపిస్తున్నారు. ఇది చాలా అన్యాయం. ఎందుకంటే దరఖాస్తుదారులందరూ కంప్యూటర్‌లో ప్రింటు తీసుకొని నా దగ్గరికొచ్చి మీరు సంతకం పెటడం లేదట కదా అని అడుగుతున్నారు. EBCకి సంబంధించి ఇప్పటివరకు ఎంతమందికి "కళ్యాణలక్ష్మి" పథకాన్ని వర్తింపజేశారనేది చెప్పాలని కోరుతున్నాను. వాస్తవంగా ఈ స్కీముకు ఒక టైం బౌండ్ ప్రోగ్రాం పెట్టండి. అధికారులకు జవాబుదారీతనం పెట్టకపోతే ఈ స్కీం సక్సెస్ కాదు. "కళ్యాణలక్ష్మి" పథకం ద్వారా అందజేసే డబ్బులు వివాహంకంటే ముందు వారికి ఇస్తే ఉపయోగకరంగా ఉంటుంది. కేటీఆర్ గారి శాఖలో టి.ఎస్.ఐపాస్ కింద ఏ విధంగా వచ్చిన అప్లికేషన్‌ను 15 రోజుల్లో క్లియర్ చేయకపోతే ఆటోమేటిక్‌గా సదరు అధికారులకు పనిష్మెంట్ ఇస్తారు. అదే విధానాన్ని "కళ్యాణలక్ష్మి" పథకంలో కూడా అవలంబిస్తే బాగుంటుంది. కాబట్టి ఖచ్చితంగా దరఖాస్తు చేసుకున్న 15 రోజుల్లో వారికి డబ్బులు అందే విధంగా చర్యలు చేపడితే నిజంగా లబ్ధిదారులకు న్యాయం జరుగుతుంది లేదంటే న్యాయం జరగదనేది దృష్టిలో పెట్టుకోవాలని మీద్వారా కోరుతున్నాను.

**శ్రీ సండ్ర వెంకట వీరయ్య (సత్తుపల్లి):–** అధ్యక్షా, "కళ్యాణలక్ష్మి" పథకానికి సంబంధించి ఎమ్మార్వోలు ఎంత ఇబ్బంది పెడుతున్నారంటే కొంతమంది ఆర్య సమాజంలో సుమారు రూ.30వేలు కట్టి పెళ్లిళ్లు చేసుకున్నప్పటికీ ఆర్య సమాజ్‌లో పెళ్లిళ్లు చేసుకునే వారికి డబ్బులు ఖర్చు కావు కాబట్టి "కళ్యాణలక్ష్మి" పథకం వర్తింపు కాదని అంటున్నారు. "కళ్యాణలక్ష్మి" పథకం అమ్మాయిలను ప్రోత్సహిస్తున్న ఈ స్కీంలో వారి క్రైటీరియాకు ఇబ్బంది పెడుతున్నారు. కాబట్టి ఈ విషయం గురించి మంత్రిగారు ఆలోచించాలని కోరుతున్నాను. మా దగ్గర వచ్చిన దరఖాస్తు లన్నింటిలో మేం సంతకాలు పెట్టడం జరిగింది. మా ఖమ్మం జిల్లాలో ఇప్పటివరకు నాకు తెలిసి "కళ్యాణలక్ష్మి" పథకం అమలు చేసిన దాఖలాలు లేవు. ఇప్పటివరకు 17వేల దరఖాస్తులు చేసుకుంటే

అందులో కేవలం 4వేల దరఖాస్తులే క్లియర్ చేసినట్లుగా మాకు సమాచారమున్నది. ఇది వాస్తవమా కాదా అనేది చెప్పాలని కోరుతూ ఆర్య సమాజ్‌లో వివాహం చేసుకున్న వారికి కూడా "కళ్యాణలక్ష్మి" పథకం అమలు చేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

10.30 ఉ. **శ్రీ జి. జగదీశ్‌రెడ్డి:–** అధ్యక్షా, గౌరవ సభ్యురాలు కొండా సురేఖ గారు అడిగిన విషయంలో గ్రామీణ ప్రాంతాల్లో ఆదాయ పరిమితి 1.5 లక్షలు, పట్టణ ప్రాంతంలో రెండు లక్షల ఆదాయ పరిమితికి లోబడి ఉన్న బిసి, ఈబిసిలకు మరియు ఎస్సీ, ఎస్టీల విషయంలో అందరికి కళ్యాణ లక్ష్మి పథకం వర్తిస్తుంది. మైనారిటీల్లో కొందరు ఓసిలో ఉన్నప్పటికి నిర్ణయించిన ఆదాయ పరిమితికి లోబడి ఉన్న వారందరికి ఈ పథకం వర్తిస్తుంది. నిబంధనలకు లోబడి ఉన్న ప్రతిఒక్కరికి కళ్యాణలక్ష్మి పథకం వర్తిస్తుంది. మైనారిటీల్లో ఓసిలుగా ఉన్నప్పటికి పథకంలోని నిబంధనలకు లోబడిన వారందరూ అర్హులే. గతంలోనేమో ఈబిసి లకు కళ్యాణలక్ష్మి పథకం వర్తించనప్పుడు ఆ సమస్య ఉండేది. కానీ, ప్రస్తుతం అలాంటి సమస్య లేదు. గౌరవ సభ్యులు కిషన్‌రెడ్డి గారడిగిన విషయాన్ని నేను గతంలోనే స్పష్టంగా తెలియజేశాను. ఈ పథకంలో కొంత దుబార జరగడం వల్ల, కొంత మంది దొంగలు చొరబడటం వల్ల, విచారణకు ఆదేశించిన సమయంలో కొంత మేరకు ఆలస్యం జరిగిన విషయం వాస్తవమే.

గౌరవ శాసనసభ్యులు వీరయ్య అడిగిన విషయంలో, పెండ్లి ఎక్కడ చేసుకున్నారనే విషయంలో అభ్యంతరం లేదు, పెళ్లి చేసుకున్నట్లుగా ఆధారం కావాలి. ఆధారం లేనప్పుడు ఎట్టి పరిస్థితుల్లో డబ్బులు ఇవ్వడానికి లేదు. మీ మీ నియోజకవర్గాల్లో జరిగే పెళ్లిల్లో గౌరవ శాసనసభ్యులుగా మీకందరికి అవకాశం ఉంది. ఈ విషయంలో ఎమ్మార్వో వెరిఫై చేస్తారు, ఆర్.డి.ఓ.కు అధికారం ఇచ్చాము. ప్రభుత్వం నుంచి లబ్ధిదారునికి నేరుగా పెద్ద మొత్తంలో రూ.51,000 అందిస్తున్నందున, ఎక్కడ ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం కాకూడదనే జాగ్రత్త చర్యలు తీసుకున్నాము. ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్ననాటిని నెల రోజుల్లో కంప్లీట్ చేయాలని అధికారులందరికి ఆదేశాలిచ్చాము. గౌరవ సభ్యులు ప్రశ్న వేసినప్పుడు ఎస్సీ, ఎస్టీ వారి గురించి మాత్రమే అడిగినందున ఆ సమాచారాన్ని మాత్రమే ఇవ్వగలిగాను. ఒక వేళ అందరి గురించి అడిగినట్లైతే మొత్తం సమాచారాన్ని బిసి శాఖ నుంచి తెప్పించేవాడిని. ప్రస్తుతం బిసి శాఖ అధికారులు అందుబాటులో లేరు. మీరు ఆ వివరాలు కావాలంటే మరొకసారి ఆ సమాచారాన్ని ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాను. గతంలో కొద్దిగా ఆలస్యమైందనడంలో ఏమాత్రం సందేహం లేదు. నిన్న, మొన్న మా జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో ఈపథకం ద్వారా సహాయం అందించడం జరిగింది. రేపు కోదాడ, హుజూర్‌నగర్, మిర్యాలగూడలో లబ్ధిదారులకు సహాయం అందించే కార్యక్రమాన్ని పెట్టుకున్నాము. ఈ విషయమై మీ జిల్లా కలెక్టర్లతో ఒకసారి మాట్లాడండి. ఆర్.డి.ఒలతో ఈ విషయమై చర్చించండి.

**శ్రీ జి. కిషన్ రెడ్డి :–** మంత్రి గారు ప్రశ్నను ఒకసారి మరల చదవండి. ప్రశ్నలో బిసి వారికి సంబంధించి కూడా ఉన్నది.

**శ్రీ జి. జగదీశ్ రెడ్డి :–** అధ్యక్షా, కళ్యాణ లక్ష్మి పథకం కింద ఇప్పటివరకు లబ్ధిపొందిన ఎస్సీ, ఎస్టీ కుటుంబాల సంఖ్య ఎంత ;

ఆ) సంబంధిత జిల్లాల వివరాలేమిటి;

ఆ) వెనకబడిన తరగతులకు, ఆర్థికంగా వెనకబడిన తరగతులకు కూడా కళ్యాణలక్ష్మి పథకం విస్తరించే ప్రతిపాదన ఉన్న మాట వాస్తవమేనా, అయితే ఆ వివరాలేమిటి?

ఇప్పుడు విస్తరించిన మాట వాస్తవమేనని చాలా స్పష్టంగా చెప్పాను. సంఖ్య వివరాలిక్కడ అడగలేదు. ఆ ప్రశ్నకు సమాధానం చెప్పాను. మీరు మరొకసారి ప్రశ్న వేస్తే సమాచారం అందిస్తాను. మనం మంచి ఉద్దేశంతో ఈ పథకాన్ని పెట్టుకున్నాము. ఇక్కడ ఎటువంటి ఆంక్షలు లేవు. సంఖ్యకు సంబంధించిన పరిమితులు లేవు. అన్‌లిమిటెడ్‌గా ఇస్తున్నాము. సురేఖ గారడిగిన విషయంలో, 18 సంవత్సరాలు నిండి ఉన్న యువతులెవరు ఇప్పుడు పెళ్లి చేసుకున్నా అందరికి ఈ పథకం వర్తిస్తుంది. ఇంట్లో ఒకరున్నా, ఇద్దరున్నా వారు పెళ్లి చేసుకుంటే వారందరికి వర్తిస్తుంది. ఈ విషయంలో ఎటువంటి అనుమానం అవసరం లేదు. తెలంగాణకు సంబంధించిన వారికే ఈ పథకం వర్తిస్తుంది. ఏ రాష్ట్రంలో చేపట్టిన సంక్షేమ పథకాలైన ఆ రాష్ట్రంలోని పౌరులకు మాత్రమే వర్తిస్తాయి, ఇతరులకు వర్తించవు.

## బాల్కొండ నియోజకవర్గంలో పసుపు దినుసు పార్కు

*ప్రశ్న నెం.59(2173) శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి (బాల్కొండ) :– గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) నిజామాబాద్ జిల్లా, బాల్కొండ నియోజకవర్గం, వేల్పూరు మండలం, పడిగల్ గ్రామంలో టర్మరిక్ స్పైస్ పార్కు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, సదరు పార్కు కోసం మంజూరైన నిధుల మొత్తం, అందుకోసం సేకరించిన భూమి విస్తీర్ణం ఎంత;

ఇ) పార్కులో వాటి యూనిట్ల ఏర్పాటు కోసం ఆసక్తి చూపుతున్న కంపెనీలు ఏవైనా ఉన్నాయా; అయితే, ఆ వివరాలేమిటి;

ఈ) సదరు పార్కు పనులను ఎప్పటిలోగా ప్రారంభించడమౌతుంది?

**వ్యవసాయ శాఖ మంత్రి ( శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి):**

అ) అవునండీ.

ఆ) ప్రభుత్వం రూ.15.00 కోట్లను మంజూరు చేసి 2016-17 బడ్జెట్‌లో కేటాయించింది. నిజామాబాదు జిల్లా, వేల్పూర్ మండలం, పడిగల్ గ్రామం వద్ద 40.23 ఎకరాల భూమిని సేకరించింది.

ఇ) హైదరాబాదులోని తెలంగాణ రాష్ట్రపారిశ్రామిక మౌలిక సదుపాయాల కార్పొరేషను లిమిటెడ్ ద్వారా స్పైస్ పార్కు మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రారంభ ప్రక్రియలో వుంది. ప్రక్రియ పురోగతి చెందిన తరువాత వాటి యూనిట్లను ఏర్పాటు చేయాలని కంపెనీలను సన్నద్ధపరచడమయింది.

ఈ) హైదరాబాదులోని తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల కార్పొరేషను లిమిటెడ్ ద్వారా మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం బృహత్తర ప్రణాళికను రూపొందించడమౌతున్నది. ఖరారు అయిన వెంటనే పనులను ప్రారంభించడమౌతుంది.

**శ్రీ వి. ప్రశాంత్ రెడ్డి:–** అధ్యక్షా, నిజామాబాదు జిల్లాలోని బాల్కొండ నియోజకవర్గం, వేల్పూరు మండలం, పడిగల్ గ్రామంలో టర్మరిక్ స్పైస్ పార్కు ఏర్పాటు కోసం నలభై ఎకరాల భూమిని, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కోసం రూ.15.00 కోట్లను 2016-17వ సంవత్సరం బడ్జెట్‌లో కేటాయించినందుకు మంత్రి గారికి ధన్యవాదములు.

అప్పటి యూ.పి.ఎ. ప్రభుత్వం 12వ ప్లాన్ ముగిసేలోపు ప్రతి రాష్ట్రంలో ఒక స్పైస్ పార్కుని ఏర్పాటు చేయాలని ఒక పాలసీ నిర్ణయాన్ని తీసుకొని 8 రాష్ట్రాలో స్పైస్ పార్కులను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. కానీ, ఇప్పటి ప్రభుత్వం వారి పాలసీ నిర్ణయాన్ని మార్చుకోవడం ద్వారా తెలంగాణలో స్పైస్ పార్కుని ఏర్పాటు చేయడానికి ముందుకు రాలేదు. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయానా రైతైనందున రాష్ట్రంలోని సుమారు 50 వేల మంది రైతుల శ్రేయస్సుని కోరి కేంద్రం ముందుకు రానప్పటికీ రాష్ట్ర ప్రభుత్వమే దానికయ్యే మొత్తం ఖర్చు రూ. 30 కోట్లను భరిస్తుందని ప్రకటించినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి, వ్యవసాయ శాఖ మంత్రి గారికి, పార్లమెంటు సభ్యురాలు కవిత గారికి, సహచర ఆర్మూర్ నియోజక వర్గ సభ్యులు జీవన్ రెడ్డి గారికి, బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి గారికి హృదయ పూర్వక ధన్యవాదములు. గౌరవ ముఖ్యమంత్రి గారు రూ.30 కోట్లను ప్రకటించి 2015-16 వ సంవత్సరంలో రూ.15 కోట్లను మాత్రమే కేటాయించారు. మిగతా రూ.15 కోట్లను వచ్చే బడ్జెట్‌లో కేటాయిస్తారా? మొత్తం పనులు ఎప్పటిలోగా పూర్తౌతాయి? ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో భాగంగా రైతులకు ఉపయోగపడే విధంగా ప్రతిపాదిత స్పైస్ పార్కులో కోల్డ్ స్టోరేజీ, గోడౌన్ మొదలైన వసతులను చేపడుతున్నారా? ప్రతిపాదిత స్థలం పసుపు అధికంగా పండించే కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలకు సెంటర్‌లో ఉన్నందున అక్కడ ఒక పసుపు మార్కెట్ యార్డుని ఏర్పాటు చేస్తున్నారా? పసుపును ఎక్స్‌పోర్ట్ చేయడానికి ఇ-ట్రేడింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసే ప్రతిపాదన మీ ప్లాన్‌లో ఉన్నదా? ఒక వేళ లేకపోయినప్పటికి వాటన్నింటిని ఏర్పాటు చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

పసుపు పార్కును ఏర్పాటు చేయడం ఒక ఎత్తైతే, ఆ స్పైస్ పార్కులో పసుపు ఆధారిత పరిశ్రమలు రావడం మరొక ఎత్తు. పసుపు ఆధారిత పరిశ్రమలు వస్తే రైతు పండించిన పంటకు మంచి ధర రావడంతోబాటు స్థానిక యువతకు, మహిళలకు ఉపాధి అవకాశాలు మెరుగౌతాయి. ఇప్పుడు ప్రతిపాదించిన స్థలం జాతీయ రహదారి 44, 63లకు క్లోజ్‌లీ కనెక్టెడ్‌గా ఉన్నది. పెద్దపల్లి –నిజామాబాద్ రైల్వే లైనుకు ఈ స్థలం ఆనుకొని ఉన్నది. లొకేషన్ అడ్వాంటేజీలను తీసుకొని ఎవరైన ప్రైవేట్ ఎంట్రప్రెన్యూర్స్ ప్రభుత్వంతో సంప్రదించారా?

**10.40 ఉ.** ఒకవేళ సంప్రదించకపోతే లొకేషన్ అడ్వాంటేజ్ తీసుకుని ప్రభుత్వం ఆ దిశగా ఏమైనా చర్యలు చేపడుతున్నదా అనే విషయం తెలుసుకోగోరుతున్నాను. గౌరవ ఎమ్.పి. గారు పతంజలి గ్రూప్ ఛైర్మన్ బాబా రామ్‌దేవ్ బాబాను కలిసి తాను ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో ఆ సంస్థచే అగ్రిబేస్డ్ ఇండస్ట్రీస్ నెలకొల్పాలని రిక్వెస్ట్ చేయడం జరిగింది. అందుకు స్పందించిన ఆయన పతంజలి గ్రూప్ సిఇఒ శ్రీ బాలకృష్ణగారిని నిజామాబాదుకు పంపించడం జరిగింది. ఆ సందర్భంలో గౌరవ ఎమ్.పి. గారు

పతంజలి గ్రూప్ సిఇఓ శ్రీ బాలకృష్ణ మరియు కొంత మంది పారిశ్రామిక వేత్తలను ఈ ప్రతిపాదిత స్పైస్ పార్కుకి తీసుకువచ్చి ఆ చుట్టు ప్రక్కల పంటలను పరిశీలింపజేసి ఇక్కడ ఇండస్ట్రీస్ పెట్టమని వారిని రిక్వెస్ట్ చేయడం జరిగింది. వారు కూడా సానుకూలంగా స్పందించారు. ఇటువంటి గ్రూప్స్‌ని అట్రాక్ట్ చేయడానికి పసుపు ఆధారిత పరిశ్రమలు, ఫుడ్ పార్క్‌ను ఇక్కడ ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం ఏమేమి చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికీ చర్యలు తీసుకోవడం మొదలు పెట్టకపోతే ఆ దిశగా ప్రయత్నాలు చేసి పంటకు మంచి రేటు వచ్చే విధంగా మరియు స్థానికులకు ఉద్యోగాలు వచ్చే విధంగా ప్రభుత్వాన్ని, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ గారిని, మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి గారిని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి :–** అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు ప్రశాంత్ రెడ్డి గారు చెప్పిన విషయం వాస్తవము. 12వ ప్లాన్‌లో ప్రతి రాష్ట్రంలో ఒక స్పైస్ పార్క్ ఏర్పాటు చేయాలనేది స్పైస్ బోర్డ్ మిషన్ యొక్క లక్ష్యం. దానిని ఆధారంగా తీసుకుని కొచ్చిన్ స్పైస్ బోర్డ్ ఛైర్మన్ గారికి లెటర్ రాస్తే, మీరు స్థలం ఏర్పాటు చేస్తే డి.పి.ఆర్. తయారు చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపుతామని చెప్పారు. ఆ విధంగా 40 ఎకరాల స్థలాన్ని సేకరించి వారికి సమాచారం ఇచ్చాము. ఆ భూమిని వారి పేర స్టాంప్ పేపర్ మీద రిజిస్టర్ కూడా చేశాము. తరువాత కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన సమాచారం ఆధారంగా మేము పెట్టలేము రాష్ట్ర ప్రభుత్వమే దీనిని భరించుకోవాలని వారు చెప్తే నేను, ప్రశాంత్ రెడ్డి గారు గౌరవ ముఖ్యమంత్రి గారి వద్దకు వెళ్లి సమస్యను చెప్తే వారు వెంటనే స్పందించి వారు ఇవ్వకపోయినా పరవాలేదు, మన రాష్ట్ర బడ్జెట్‌ను పెట్టుకుందామని మొత్తం రూ.30.81 కోట్లు కేటాయించారు. అందులో 2016–17 సంవత్సరానికి రూ.15కోట్లు కేటాయించి కాంపౌండ్ వాల్ మొదలగు కార్యక్రమాలకు టెండర్లు కూడా పిలిచాము. తొందరలో పని ప్రారభించబడుతుంది. వచ్చే బడ్జెట్‌లో మిగతా మొత్తాన్ని కేటాయించమని ప్రశాంత్ రెడ్డి గారు అడిగారు. పసుపు పండించే ప్రాంతాలైన అదిలాబాదు, నిజామాబాదు, వరంగల్, కరీంనగర్, పార్ట్ ఆఫ్ మెదక్ అన్ని జిల్లాలకు నేషనల్ హైవే ప్రక్కన, బ్రాడ్‌గేజ్ ప్రక్కనే పసుపు స్పైస్ పార్క్ వస్తుంది. కాబట్టి, వచ్చే బడ్జెట్‌లో సమానంగానే బడ్జెట్ కేటాయించి స్పైస్ పార్కుకు కావాల్సిన మౌలిక సదుపాయాలను కూడా పూర్తి చేస్తాము. మొత్తం రూ.30.81కోట్లు అందులో రూ.19.29కోట్లు ల్యాండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కొరకు కేటాయించాము. అందులో సైట్ నెట్‌వర్క్, స్ట్రామ్ వాటర్ డ్రైనేజి, వాటర్ సప్లై, సివరేజ్ సిస్టమ్, సాలీడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, పవర్ సప్లై, స్ట్రీట్ లైటింగ్, ల్యాండ్‌స్కేపింగ్, టెలికాం అండ్ ఐటి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వీటన్నింటికీ రూ.19కోట్లు అవుతుంది. బిల్డింగ్స్ కోసం రూ. 270 లక్షలు, డ్రైయింగ్ సెట్స్‌కు రూ.180 లక్షలు, అడ్మినిస్ట్రేషన్ కాంప్లెక్స్ రూ.62లక్షలు, ట్రెయినింగ్ సెంటరు రూ. 63 లక్షలు, ఫైర్ స్టేషన్‌కు రూ.42లక్షలు, వేబ్రిడ్జ్ రూ.30లక్షలు రైతాంగానికి అవసరమైన ఇటువంటి మౌలిక సదుపాయాలు స్పైస్ పార్కులో ఏర్పాటు చేస్తున్నాము.

గౌరవ సభ్యులు ప్రశాంత్ రెడ్డి గారు కోల్డ్ స్టోరేజి గురించి అడిగారు. అవసరాన్ని బట్టి, పసుపు, ఇతర పంటలు తెచ్చిన వారికి ఇబ్బంది లేకుండా మనకు అక్కడ స్థలం కూడా ఉంది కాబట్టి, స్పైస్ పార్క్ ప్రక్కనే కోల్డ్ స్టోరేజి కూడా ఏర్పాటు చేస్తాము. మార్కెట్ యార్డ్ చేస్తారా అని అడిగారు. మార్కెట్ యార్డ్ అత్యవసరమైనది. చాలా మంచి సూచన. పసుపు పండించే రైతులు పండించిన పంటను నిజామాబాదు, కరీంనగర్, వరంగల్ నుండి తీసుకుని వచ్చి పడిగాపులు కాస్తున్నారు. నేషనల్ హైవే మీద ఉన్న యార్డ్‌కు తీసుకువచ్చి మధ్య దళారి ప్రమేయం లేకుండా, కమీషన్ బెడద లేకుండా తప్పనిసరిగా ఏర్పాటు చేస్తాము. ప్రభుత్వం ఏమైనా ప్రాసెస్ యూనిట్ కోసం ప్రయత్నం చేస్తుందా అని అడిగారు. మౌలిక సదుపాయాలు అయిన వెంటనే స్పైస్ ద్వారా వాల్యు ఆడెడ్ ప్రాడెక్ట్స్ టర్మరిక్ పేస్ట్, టర్మిరిక్ ఆయిల్, టర్మరిక్ పౌడర్ వంటి వాటికి వాల్యు ఆడెడ్ ప్రొడక్ట్స్ వచ్చే విధంగా ప్రైవేటు వాళ్లను ప్రోత్సహిస్తాము. అదే విధంగా కల్తీ పసుపు, కల్తీ కారము, కల్తీ మసాలాల విషయంలో ప్రైవేటు వాళ్లు మోసం చేస్తున్నారు. అవసరమైతే ప్రభుత్వం ప్రాసెస్ యూనిట్‌ను ఏర్పాటు చేసి స్వచ్ఛమైన పసుపు, కారం, మసాలాలు తయారు చేయడానికి ప్రభుత్వమే ముందుకు వస్తుంది. తప్పనిసరిగా ప్రాసెస్ యూనిట్లను ఏర్పాటు చేస్తాము.

పతంజలి విషయంలో నేను మాట్లాడాను, ఎమ్.పి. కవిత కూడా మాట్లాడారు. రామ్ దేవ్ బాబాను కలిసి రిక్వెస్ట్ చేసి వారి సి.ఇ.ఓ.ని తీసుకుని అక్కడికి వెళ్లాము. అక్కడ ప్రాసెస్ యూనిట్ ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. పరిశ్రమల శాఖ, వాణిజ్య శాఖ, ఐటి శాఖ కలుపుకుని ముఖ్యమంత్రి గారి ఆదేశంతో స్పైస్ పార్కులు, ఫుడ్ పార్కులు సత్తుపల్లి, నందిపేట, జడ్చర్ల మూడు ఉన్నాయి. రైతాంగానికి లాభసాటి ధర వచ్చే విధంగా మధ్య దళారుల బెడద లేకుండా వ్యవసాయ ఆధారిత పరిశ్రమల ద్వారా రైతులకు గిట్టుబాటు ధర, లాభసాటి ధర వచ్చే విధంగా ఏ ప్రాంతంలో ఏ రకమైన పంట పండుతుందో సీడ్ ప్రాసెస్ యూనిట్‌తోబాటు, వాల్యు

ఆడెడ్ ప్రాసెస్ కూడా చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తుంది. ఇప్పటికే అధికారులకు ఆదేశాలు ఇచ్చాము. ఆ విధంగా ప్రాజెక్ట్ రిపోర్టులు తయారు చేస్తాము. తప్పనిసరిగా రైతాంగం పండించిన పంటకు వ్యవసాయాధారిత పరిశ్రమలను ప్రోత్సహిస్తాము. ప్రశాంత్ రెడ్డి గారు చెప్పినట్లు స్పైస్ పార్కుకు ఈ సంవత్సరం కూడా బడ్జెట్ కేటాయించి త్వరలోనే పూర్తి చేస్తాము.

## తెలంగాణ స్టడీ సర్కిల్ ద్వారా సివిల్స్‌కు కోచింగ్

*ప్రశ్న నెం. 122 (1813) శ్రీ ర్యాగ కృష్ణయ్య (ఎల్.బి.నగర్) :- గౌరవనీయులైన ఇంధన, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ ) ప్రభుత్వం తెలంగాణ స్టడీ సర్కిల్ ద్వారా సివిల్ సర్వీసు పరీక్షలకు కోచింగ్ ఇస్తున్న విషయం వాస్తవమేనా;

ఆ ) అయితే, ఎంత మంది విద్యార్థులకు కోచింగ్ ఇవ్వడమయింది;

ఇ) కోచింగు కాలపరిమితిని ఒక సంవత్సరం నుండి రెండు సంవత్సరాలకు పెంచాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్న విషయం వాస్తవమేనా?

**సాంకేతిక, ఇంధన, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ జి. జగదీష్‌రెడ్డి):** అ) అవునండీ.

ఆ) సివిల్స్ ప్రిలిమ్స్-కం-మెయిన్స్ ప్రతీ బ్యాచ్‌కు 200 మంది అభ్యర్థులు. ప్రత్యేకించి సివిల్స్ మెయిన్స్‌కు (ప్రిలిమ్స్‌లో ఉత్తీర్ణులైన అభ్యర్థులు) ప్రతి బ్యాచ్‌కు 30 మంది అభ్యర్థులు.

ఇ) ప్రస్తుతం, అట్టి ప్రతిపాదన ఏదీ లేదు.

**శ్రీ ఆర్. కృష్ణయ్య :-** అధ్యక్షా, దాదాపు 1980 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు స్టడీ సర్కిల్‌ను దళితుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని అప్పటి ముఖ్యమంత్రి, గౌరవనీయులు కీర్తి శేషులు చెన్నా రెడ్డి గారిని కోరితే ఆయన మంజూరు చేశారు. ఆ తరువాత అప్పటి నుండి ఆ సంస్థ ద్వారా ఐ.ఏ.ఎస్, ఐ.పి.ఎస్. వంటి ఉన్నత చదువులు చదువుతున్నారు. ఇప్పటికి 47 మంది ఐ.ఏ.ఎస్.కి, 43 మంది ఐ.పి.ఎస్., 317 మంది సెంట్రల్ సర్వీసెస్, 100 మంది రాష్ట్రస్థాయి గ్రూప్ వన్ సర్వీసెస్‌లో ప్రతిష్టాత్మకంగా ఉన్నత ప్రమాణాలతో ఆ సంస్థ నడుస్తోంది.

**10.50 ఉ.** కాని ఇటీవల కాలంలో సెంట్రల్ సర్వీస్‌లో ప్రత్యేకంగా ఐ.ఏ.ఎస్., ఐ.పి.ఎస్.ల్లో విద్యార్థులు సెలెక్ట్ కావడం లేదు. కనుక ఈ సంస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. కనుక ప్రభుత్వం కొన్ని చర్యలను తీసుకోవాలి. ప్రధానంగా సివిల్ సర్వీస్ కోచింగ్ ఒక సంవత్సరం సరిపోదు, దీనిని రెండు సంవత్సరాలకు పెంచవలసిన అవసరం ఉంది. ఎందుకంటే, ప్రైవేట్ శిక్షణ తీసుకుంటున్న వారు రెండు నుంచి నాలుగు సంవత్సరాలు ప్రిపేర్ అయితే తప్ప వీటికి సెలెక్ట్ కావడం లేదు. మనవద్ద అకామిడేషన్, ఎమినిటీస్, బడ్జెట్ కేటాయింపులు ఉన్నందున, ఈ సంస్థలో కూడా ఫస్ట్ ఇయర్ బ్యాచ్, సెకండ్ ఇయర్ బ్యాచ్‌లను సైమల్‌టేనియస్‌గా చేపట్టే విధంగా చూడాలని కోరుతున్నాను. అదే విధంగా దళితుల్లో విద్యాప్రమాణాలు పెంచాలని, 1982లోనే రెసిడెన్షియల్ పాఠశాలల స్కీమ్‌ను ప్రారంభించుకున్నామని తెలియజేస్తున్నాను. చదువుపై ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధను, ఉద్యోగం వచ్చే విషయంలో కూడా చూపించవలసిన అవసరాన్ని గుర్తించాలి. కనుక స్టడీ సర్కిళ్లను బలోపేతము చేయడానికి మూడు, నాలుగు చర్యలు పెద్ద ఎత్తున ప్రభుత్వం తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. ప్రస్తుతం ఇస్తున్న కోచింగ్‌ను రెండు సంవత్సరాలకు పెంచడంతోపాటు, పేరు గాంచిన సంస్థల్లో పని చేస్తున్నటువంటి ప్రొఫెసర్స్‌ని ఫ్యాకల్టీగా పెట్టి కోచింగ్‌ను ఇవ్వాలని కోరుతున్నాను. అదే విధంగా పీరియడ్‌కు రూ.1500 ఇస్తున్నందున, ఈ మొత్తం తక్కువగా ఉన్నందున ఫ్యాకల్టీ వారు ఎవరూ క్లాసులను బోధించడానికి రావడం లేదు. కనుక రెమ్యూనరేషన్‌ను కూడా పెంచాలని ప్రభుత్వానికి మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

గత ప్రభుత్వంలో ఇచ్చిన విధంగానే విద్యార్థులకు స్టైఫండ్ రూ.1500లు మాత్రమే ఉంది, స్కూల్ హాస్టళ్ల విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెంచలేదు. నాలుగు, ఐదు సంవత్సరాల క్రితం పెంచిన మెస్ ఛార్జీలు, ఇప్పటికీ అవే ఉన్నాయి. పెరిగిన ధరలకు అనుగుణంగా డైట్ ఛార్జీలు, మెస్ ఛార్జీలను పెంచవలసిన అవసరం ఉందని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. స్టడీ సర్కిళ్లను హైదరాబాద్‌తోపాటు మరో ఐదు జిల్లాల్లో మంజూరు చేసినట్టు ప్రభుత్వం ప్రకటించింది. కాని నా విజ్ఞప్తి ప్రభుత్వానికి ఏమంటే, కనీసం పాత జిల్లా కేంద్రాల్లో పదవ తరగతి వరకు అన్ని స్టడీ సర్కిళ్లను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. సివిల్ సర్వీస్‌తోపాటు, గ్రూప్-1,2,3,4, మరియు డిఎస్‌సి, టెట్, బ్యాంకింగ్, రైల్వేస్,

పోలీస్ ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం వేలమంది నిరుద్యోగులందరూ, వేల రూపాయలు అప్పులు చేసి కోచింగ్ సెంటర్లలో కోచింగ్ తీసుకుంటున్నారు. కనుక స్టడీ సర్కిళ్ల ద్వారా దళిత విద్యార్థులు, నిరుద్యోగులందరికీ కూడా పోటీ పరీక్షలన్నింటికీ కోచింగ్ ఇచ్చే విధంగా చూడాలని కోరుతున్నాను. వీరికి ఆర్థిక స్థోమత తక్కువగా ఉంటుంది, వీరు గ్రామాల నుంచి ఇక్కడకు వచ్చి, కిరాయికి రూములు తీసుకుని కోచింగ్‌లు తీసుకునే విషయంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కోచింగ్‌ల నిమిత్తమై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని వేల కోట్లు రూపాయలు కేటాయిస్తున్నది. కనుక జిల్లా కేంద్రాల్లో అన్ని పోటీ పరీక్షలకి కోచింగ్ అందించే విధంగా విస్తరించవలసిన అవసరం ఉందని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ విషయంలో ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లైతే మరిన్ని ఉద్యోగావకాశాలు పొందడానికి అవకాశం ఉందని తెలియజేస్తున్నాను. డిప్యుటేషన్‌పై, లేదా పార్ట్‌టైమ్ విధానంలో డైరెక్టర్లను నియమిస్తున్నారు. కనుక వీటిపై పూర్తి స్థాయి దృష్టి కేంద్రీకరణ జరగడం లేదు. కనుక ఈ కేంద్రాల్లో ఐ.ఏ.ఎస్. స్థాయి ఆఫీసర్‌ని డైరెక్టర్‌గా నియమిస్తే అన్ని విషయాలపై సూపర్‌విజన్ చేసి, మంచి ఫలితాలు ఇవ్వడానికి అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నాను. కనుక స్టడీ సర్కిల్స్‌ను బలోపేతము చేయడమే కాకుండా వీటి ప్రమాణాలను పెంచి, ఉద్యోగావకాశాలు కలిగించే బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఇవే కాకుండా కాలేజీ హాస్టళ్ల విద్యార్థులకు మోటివేషన్ క్లాసులు, ఓరియెంటేషన్ క్లాసులు చెప్పినట్లైతే విద్యార్థులకు ఎడ్యుకేషన్ అట్మాస్ఫియర్‌ని ఈ స్టడీ సర్కిళ్ల ద్వారా ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. శాసనసభ్యులను, దళిత సంఘాలను, వాలెంటరీ ఆర్గనైజేషన్లతో ఉన్నత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసి వీటిని బలోపేతము చేయడానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

**శ్రీ ఎస్.ఏ.సంపత్‌కుమార్ (అలంపూర్):–** అధ్యక్షా, ప్రపంచంలో అత్యున్నతమైన వ్యక్తిత్వం, క్వాలిటీ భారతీయ ఐ.ఏ.ఎస్. అధికారుల్లోనే కనిపిస్తుందని తెలియజేస్తున్నాను. అత్యున్నత మేధావులు భారత ఐ.ఏ.ఎస్.లు, ఐ.పి.ఎస్.లు. అటువంటి ఐ.ఏ.ఎస్.లను, ఐ.పి.ఎస్.లను తయారు చేసేటటువంటి కర్మాగారం ఈ ఇన్‌స్టిట్యూషన్ అని తెలియజేస్తున్నాను. ఈ సెంటర్‌లో మా మిత్రులు కోచింగ్ తీసుకుంటున్నారు. వారిని అడిగి కొన్ని సమస్యలను తెలుసుకుంటూ ఉంటాను. కృష్ణయ్య గారు తెలిపిన అన్ని సమస్యల కోసం, వారు కొన్ని రోజులు దీక్ష కూడా చేసినప్పుడు సంబంధిత మంత్రి గారిని, సంబంధిత అధికారి ఎన్.వి రెడ్డిగారిని ఈ విషయాలపై సంప్రదించడం జరిగింది. మన వద్ద ఉన్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను కాని, అధ్యాపకులు కాని, పుస్తకాలు కొనేందుకు అందించే అమౌంట్ కాని, మెడికల్ ఎక్విప్‌మెంట్‌కు సంబంధించిన విషయాలు కాని, చాలా డిటైల్డ్‌గా రెండు పేజీల రిప్రెజెంటేషన్‌ను మంత్రి గారి సలహా మేరకే ఎన్.వి.రెడ్డిగారికి ఇవ్వడం జరిగింది. ఎన్.వి రెడ్డి గారి వద్ద నుండి ప్రాసెస్‌పై ప్రభుత్వం వద్ద ఉందనుకుంటాను. ప్రభుత్వం విద్యపై దృష్టి పెట్టినందుకు సంతోషంగా ఉందని తెలియజేస్తున్నాను. అత్యున్నతమైన వ్యవస్థను, అధికారులను తయారు చేస్తున్నటువంటి వీరిపై ఇంకా ఎక్కువ దృష్టి పెట్టాలని కోరుతున్నాను. అక్కడ చాలా పెద్ద బిల్డింగు, ఆడిటోరియం, స్టడీ రూమ్‌లు ఉన్నాయి, కాని కావలసినంత టీచింగ్ స్టాఫ్ లేదు. వీటితోపాటు గెస్ట్ లెక్చర్స్ క్లాసులు ఇవ్వవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఐ.ఏ.ఎస్., ఐ.పి.ఎస్.కి కోచింగ్ తీసుకుంటున్న వారు, ఈ సర్వీసుల్లో కాకపోయినా, కనీసం గ్రూప్–1,2 ఆఫీసర్లు అయ్యే అవకాశాలు ఉంటాయి. ఎస్.సి, ఎస్.టి, బీద బడుగు బలహీన వర్గాల వారు ఎక్కువ డబ్బును వెచ్చించి చదవలేరు. కనుక వీళ్లైనంత ఎక్కువగా ఈ విషయాలపై దృష్టి పెట్టవలసిన అవసరం ఉంది. గతంలో దీక్ష చేసిన రోజు మంత్రి గారు, సంబంధిత అధికారులు రెండు సంవత్సరాల్లో ఉన్న వాటిని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కనుక రెండు సంవత్సరాల్లో వీటిని పూర్తి చేయడం, అదే విధంగా ప్రిలిమ్స్‌లో పాసైన వారికి మెయిన్స్ సిలబస్‌లో కోచింగ్ పూర్తి అవడం లేదు. కనుక టీచింగ్ స్టాఫ్ వారు సంవత్సరానికి కరిక్యులమ్ ప్లాన్ చేసుకున్నారో, సగము మాత్రమే సిలబస్ అవుతోంది, పూర్తి కావడం లేదు. విద్య విషయంలో లక్షల మంది విద్యార్థులపై డబ్బును వెచ్చిస్తున్నాము. కనుక కేవలం రెండు వందల మందితో ఏమి అవదు. కనుక క్వాలిటీ ఎడ్యుకేషన్, క్వాలిటీ ప్రొఫెషన్ కోసం పనిచేస్తున్నాము. తెలంగాణ విద్యార్థులు సివిల్స్‌లో ర్యాంక్ సాధిస్తే, మన రాష్ట్రానికి, ప్రజలకే గర్వ కారణం. కీర్తి ప్రతిష్టలు పెంచేటటువంటి సంస్థ కనుక దయచేసి ప్రత్యేకమైన శ్రద్ధను పెట్టి ఉన్న సమస్యల్ని మంత్రి గారు పరిష్కరించవలసిందిగా కోరుతున్నాను.

**శ్రీ వి.శ్రీనివాస గౌడ్ (మహబూబ్‌నగర్):–** అధ్యక్షా, తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత స్కూల్‌నుంచి మొదలుకొని జూనియర్, డిగ్రి కాలేజీల్లో , ఫీజుల మాఫీ, పుస్తకాల పంపిణీ, మధ్యాహ్న భోజన పథకాన్ని ఇంటర్మీడియట్ వారికి కూడా అనేక రకాల వసతులను ఏర్పాటు చేసి, విద్యపై శ్రద్ధ పెట్టడం జరిగింది. చదువు ఎంత ముఖ్యమో, చదువుకున్న తరువాత పరీక్షలకు ప్రిపేర్ కావడం అంతే ముఖ్యము. తెలంగాణలో చాలామందికి ఏ ఏ

పరీక్షలున్నాయో, సెంట్రల్ లెవెల్‌లో ఏ ఎగ్జామ్స్ ఉన్నాయి, రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డుల్లో, బ్యాంకుల్లో, ఆల్ ఇండియా లెవెల్‌లో ఎగ్జామ్‌లకు ఏ రకంగా ప్రిపేర్ అవ్వాలని తెలియని పరిస్థితులు ఈ రాష్ట్రంలో ఉన్నాయని తెలియజేస్తున్నాను.

**11.00 ఉ.** గతంలో ఏ ప్రభుత్వం శ్రద్ధ వహించలేదు. ఇప్పుడిప్పుడే విద్యావ్యవస్థపైన ఎన్నో మార్పులు చేయబోతున్నారు కనుక ఈ రోజు 31 జిల్లాల్లో ఇలాంటి స్టడీ సర్కిళ్లు ఐ.ఏ.ఎస్. నుంచి మొదలుకొని కానిస్టేబుల్ వరకు ప్రతి రిక్రూట్‌మెంట్ కొరకు శిక్షణ ఇస్తే ఎక్కువ మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంటుంది. అన్ని జిల్లాల్లో ఈ స్టడీ సర్కిళ్లను ఏర్పాటు చేయడానికి ఏమైనా ఆలోచనలు చేశారా? స్టడీ సర్కిళ్లకు వచ్చిన విద్యార్థులకు ట్రైనింగ్ పూర్తయ్యే వరకు భోజన వసతి, ఉండటానికి వసతిని కల్పిస్తే బాగుంటుంది. ఐ.ఏ.ఎస్., ఐ.ఎఫ్.ఎస్. సర్వీసులు, అనేక బ్యాంకు ఉద్యోగాల కోసం ట్రైనింగ్ పొందే వారికి ఈ సౌకర్యాలను కల్పించాలి. ఇటీవలనే ప్రభుత్వం మైనారిటీ స్టడీ సర్కిల్‌ను, బిసి స్టడీ సర్కిల్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి జిల్లా కేంద్రంలో ఒక ప్రత్యేక అధికారిని నియమించి అన్ని కులాల వారికి స్టడీ సర్కిల్ ద్వారా ట్రైనింగ్ ఇప్పించాలి. ఈ విధంగా చేస్తే తెలంగాణలోని విద్యార్థులు అన్ని రంగాలల్లో ముందుకు రావడానికి అవకాశం ఉంటుంది. ఈ విధంగా అన్ని జిల్లాలల్లో స్టడీ సర్కిళ్లను ఏర్పాటు చేయాలి. హైదరాబాద్‌లో ముఖ్యంగా 5 స్టడీ సర్కిళ్లను ఏర్పాటు చేయాలి. రెండు మూడు వర్గాల వాళ్లు ప్రైవేటుగా సుమారు 30సెంటర్లు పెట్టి పేద విద్యార్థుల నుంచి అనేక రకాలుగా దోపిడీలు చేస్తున్నారు. ఈ దోపిడీని అరికట్టి ప్రభుత్వపరంగా స్టడీ సర్కిళ్లను ఏర్పాటు చేయాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

**శ్రీ జి.జగదీశ్ రెడ్డి:-** అధ్యక్షా, గౌరవసభ్యులు కృష్ణయ్య గారు, సంపత్‌గారు, శ్రీనివాస్‌గౌడ్‌గారు మంచి సూచనలు చేశారు. హైదరాబాద్ స్టడీ సర్కిల్ మాత్రమే కాకుండా జిల్లాల్లో కూడా ఇప్పటికే తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రారంభించాము. నల్గొండ, వరంగల్, కరీంనగర్, మహబూబ్ నగర్, నిజామాబాద్ జిల్లాల్లో స్టడీ సర్కిళ్లను ఇప్పటికే ప్రారంభించాము. ఈ సంవత్సరం అదిలాబాద్, ఖమ్మం, రంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో ప్రారంభించబోతున్నాము. మొత్తం దేశ వ్యాప్తంగా ఏ రాష్ట్రంలో అయినా 10 నెలలు మాత్రమే శిక్షణ ఇవ్వడం జరుగుతున్నది. కేంద్రప్రభుత్వం ఇచ్చే చోట కూడా ఇదే పద్ధతి ఉన్నది. ఏ రాష్ట్రం ఎక్కడా రెసిడెన్షియల్‌ను ఏర్పాటు చేసి ఇవ్వలేదు. కొంత స్కాలర్‌షిప్‌లను మాత్రమే ఇస్తున్నది. మన రాష్ట్రంలోనే స్టడీ సర్కిల్ కోసం ఒక మంచి భవనాన్ని కట్టుకున్నాము. రెసిడెన్షియల్ వసతిని కూడా ఇచ్చాము. అక్కడ ఉన్న చిన్నచిన్న సమస్యలను గౌరవసభ్యులు నా వరకు తీసుకు వచ్చారు. వాటన్నింటిని కూడా మనం పరిష్కారం చేసి ఈ సంవత్సరం ప్రత్యేకంగా కోచింగ్ విషయంలో ప్రతి వారం విద్యార్థులకు పరీక్షలు పెట్టే విషయంలో, వంటి అన్ని విషయాలల్లో జాగ్రత్తలు తీసుకుంటున్నాము. 2016లో పది మంది విద్యార్థులు మెయిన్స్‌కు సెలక్ట్ అయ్యారు. వాళ్లు కూడా ఇప్పుడు రిజల్ట్ కొరకు వెయిట్ చేస్తున్నారు. మెయిన్స్‌లో ఎంత మంది సెలక్ట్ అయినా వాళ్లందరికి ఉచితంగా భోజనం, వసతిని ఏర్పాటు చేస్తాము. విద్యాప్రమాణాలు పెంచడంలో మన ముఖ్యమంత్రిగారు ఎంత ఖర్చు అయినా వెనుకాడకుండా అన్ని వసతులను కల్పిస్తున్నారు. ఈ స్టడీ సర్కిళ్ల ద్వారా సివిల్స్‌కు మాత్రమే కాకుండా జిల్లాల నుంచి తీసుకున్న దాదాపు1047 మంది గ్రూప్1, గ్రూప్2 ఇతర బ్యాంకింగ్ సర్వీసెస్‌కానీ, రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు పరీక్షలకు, ఎస్ఐ పరీక్షల కోసం శిక్షణ తీసుకుంటున్నారు. స్టడీ సర్కిళ్లల్లో ఫ్యాకల్టీకి సంబంధించి బయట నుంచే తీసుకుంటాము, డైరెక్ట్‌గా రిక్రూట్ చేసుకోవడానికి లేదు. అవసరమైయితే ఖర్చు ఎక్కువగా పెట్టి మంచి ఫ్యాకల్టీని తీసుకుందాము. గౌరవ సభ్యులు చేసిన సూచనలన్నీ పరిగణనలోకి తీసుకొంటాము. గౌరవ సభ్యులు ఆర్.కృష్ణయ్య గారు పాత 10జిల్లాల్లో కూడా ఈ స్టడీ సర్కిళ్లను ఏర్పాటు చేయమని అడిగారు. ఇప్పుడు 9 జిల్లాల్లో ఏర్పాటు చేశాము. ఇంకొక జిల్లాల్లో త్వరలోనే చేస్తామని చెబుతున్నాము. వీలైంత మేరకు జిల్లాస్థాయిలో స్టడీ సర్కిల్‌ను పెట్టాలని గౌరవ ముఖ్యమంత్రిగారు ఇప్పటికే మాకు ఆదేశాలు ఇచ్చారు. దేశ వ్యాప్తంగా జరిగే బ్యాంకింగ్ రిక్రూట్‌మెంట్, రైల్వే రిక్రూట్‌మెంట్ మరియు ఇతర రిక్రూట్‌మెంట్‌పైన తెలంగాణ విద్యార్థులు ఎంత ఎక్కువ అయితే అంత ఎక్కువగా ఉద్యోగాలు సంపాధించుకునే పద్ధతుల్లో వారిని ప్రోత్సహించాలి. వారికి అవకాశాలు కల్పించాలి. గౌరవ స్పీకర్‌గారు తమరు కూడా ఒక సూచన చేశారు. గతంలో తెలంగాణలో ఉన్నత విద్యను అభ్యసించి ఐఏఎస్ అయిన అధికారులు ఉంటే వారిని పిలిపించి వారం వారం ఇప్పుడున్న పిల్లలకు సూచనలు ఇచ్చే ఏర్పాటు చేయమని అడిగారు. తప్పకుండా ఈ సూచనను అమలు చేస్తాము. గౌరవ సభ్యులు అడిగిన అన్నింటిని ఈ ప్రభుత్వం చేయడానికి సిద్ధంగా ఉందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

## మైనింగ్ విశ్వవిద్యాలయాన్ని

*ప్రశ్న నెం. 96 (2043) సర్వశ్రీ తాటి వెంకటేశ్వర్లు (అశ్వారావుపేట), పాయం వెంకటేశ్వర్లు (పినపాక), బానోత్ మదన్‌లాల్ (వైరా), డా.జి.చిన్నారెడ్డి – గౌరవనీయులైన ఉపముఖ్యమంత్రి (విద్యా) గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) రాష్ట్రంలో మైనింగ్ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ఉందా;

ఆ) అయితే, సదరు ప్రయోజనం కోసం తగిన స్థలాన్ని గుర్తించడమయిందా;

ఇ) సదరు ప్రతిపాదనను ఎప్పటిలోగా అమలు చేయడమవుతుంది?

**ఉపముఖ్యమంత్రి గారు (శ్రీ కడియం శ్రీహరి)** : అ) అవునండీ,

ఆ) భద్రాద్రి జిల్లా, కొత్తగూడెం వద్ద ప్రతిపాదించడమయింది.

ఇ) సదరు ప్రతిపాదన ప్రభుత్వం పరిశీలనలో ఉంది.

**శ్రీ తాటి వెంకటేశ్వర్లు:–** అధ్యక్షా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పూర్తిగా గిరిజన ప్రాంతం. ఆ గిరిజన ప్రాంతంలో గతంలోనే మైనింగ్ కాలేజీ ఏర్పాటు చేయబడింది. తెలంగాణ వచ్చిన తర్వాత ఆ మైనింగ్ కాలేజీ విద్యార్థులు చాలా ఉత్సాహంగా ఉన్నారు. హైదరాబాద్ తర్వాత భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిశ్రమలకు మారు పేరుగా ఉన్నది. రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటి పారిశ్రామిక జిల్లాగా కొత్తగూడెం జిల్లా ఉండబోతున్నది. అనేక ముడిపదార్థాలు అభ్రాహం, కాపర్, రాగి, కోల్, మైన్స్ , బైరటీస్, క్వార్ట్స్, ఇటువంటి నిక్షేపాలు మా జిల్లాలో ప్రధానంగా ఉన్నాయి. ఇలాంటి జిల్లాల్లో తప్పనిసరిగా గౌరవ మంత్రివర్యులు పరిశీలన చేయాలి. దయచేసి మైనింగ్ కాలేజీ పరిసరాల్లోనే కాలేజీకి సంబంధించిన భూమి చాలా ఉన్నది. అక్కడ అన్ని వసతులు ఉన్నాయి. ఆ భూమిని మైనింగ్ యూనివర్శిటీకి ఇచ్చినట్లయితే ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి తెలంగాణ విద్యార్థులకు న్యాయం చేయటానికి అవకాశం ఉంది కాబట్టి తప్పని సరిగా పరిశీలనలో ఉంది అని చెప్పకుండా వెంటనే దీని మీద చర్యలు తీసుకోవాలని మీ ద్వారా గౌరవ మంత్రి గారికి ముఖ్యమంత్రిగారికి విన్నవించుకుంటున్నాను.

**శ్రీ పాయం వెంకటేశ్వర్లు:–** అధ్యక్షా, మైనింగ్ యూనివర్శిటీకి సంబంధించి గౌరవ ముఖ్యమంత్రిగారు గతంలో మా ప్రాంతంలో మైనింగ్ యూనివర్శిటీని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. దరిమిలా అందుకోసం ఈ రోజు ప్రతిపాదనలు ఏర్పాటు చేశారు. ఈ విషయంలో రాష్ట్రముఖ్యమంత్రిగారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. 1977–1978లో జలగం వెంకట్రావుగారు కొత్తగూడెంలో మైనింగ్ స్కూల్ ఆఫ్ యూనివర్శిటీ కాలేజీని ఏర్పాటు చేశారు. ఆ కాలేజీలో సుమారు 400 ఎకరాలు స్థలం ఉన్నది. కావలసిన బిల్డింగ్‌లు ఉన్నాయి. కాబట్టి ఆ ప్రదేశంలోనే యూనివర్శిటీని ఏర్పాటు చేయవలసినదిగా కోరుతున్నాను. గౌరవ మంత్రిగారు దీన్ని ప్రతిపాదించాము. పరిశీలనలో ఉందని చెబుతున్నారు. ఆ పరిశీలన సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని కోరుతున్నాను.

**11.10 ఉ.** **శ్రీ బానోత్ మదన్‌లాల్:–** ధన్యవాదాలు అధ్యక్ష, ముందుగా ఖమ్మం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మైనింగ్ కాలేజ్‌ను కొత్తగా మంజూరు చేసినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి విద్యాశాఖ మంత్రి గారికి ప్రత్యేక ధన్యవాదాలు. సౌత్ ఇండియాలోనే అపారమైన ఖనిజ సంపద కల్గిన ప్రాంతం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉంది. అటువంటి ఖనిజ సంపద కల్గిన ప్రాంతంలో ఉన్న ప్రజలకు టెక్నికల్ స్కిల్స్ లేకపోవడంతో మోత బరువు మోయడానికి మాత్రమే ఆ తెలంగాణ ప్రాంత ప్రజలు ఉపయోగపడుతున్నారు. దానికి కావాల్సిన శాస్త్ర, సాంకేతిక రంగానికి సంబంధించిన అనుభవమున్న వారు యావత్ భారత దేశంలో ఆయా ప్రాంతాల నుంచి ఇక్కడకు వచ్చి పని చేస్తున్నారు. కొత్తగూడెంలోనే మైనింగ్ కాలేజ్‌ను ఏర్పాటు చేయడం వల్ల ఆయా ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులు పరిపూర్ణంగా టెక్నికల్ విద్యను అభ్యసించి అక్కడే టెక్నికల్ ఉద్యోగాలు పొందడానికి అవకాశం కల్పించిన గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ, మైనింగ్ కాలేజ్‌ను ఏర్పాటు చేసే ఏరియాలోనే మైనింగ్ విశ్వ విద్యాలయాన్ని కూడా ఏర్పాటు చేసి వారందరికీ న్యాయం చేయాల్సిందిగా మంత్రి వర్యులను కోరుతున్నాను.

**డా జి.చిన్నా రెడ్డి:–** 1969వ సంవత్సరం తెలంగాణ ఉద్యమం తరువాత మనం తెలంగాణ నైతే సాధించుకోలేక పోయాము కానీ ఆ రోజు కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఆంధ్ర మధ్య సయోధ్య కుదర్చడానికి 8 పాయింట్ ఫార్ములా ఇవ్వడం జరిగింది. దాంట్లో ప్రధానంగా స్థానికంగా ఉన్న

వారి అర్హత నిర్ణయించడానికి ముల్కీ రూల్స్ 14 సంవత్సరాలు వర్తిస్తాయని చెప్పిన సందర్భంలో ఆంధ్ర ప్రాంతానికి నష్టం కలుగుతుందని భావించి 1972లో ఆనాడు కేంద్రంలో ఉన్న ప్రభుత్వం మనకు 6 పాయింట్ ఫార్ములా ఇవ్వడం జరిగింది. దాంట్లో 5 సంవత్సరాలు స్థానికంగా ఉన్న వారికి స్థానికంగా ఉద్యోగావకాశాలు విద్యావకాశాలు కల్పిస్తామనే మాట చెప్పడం జరిగింది. ఆ 6 పాయింట్ ఫార్ములాలో భాగంగానే ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న వెంగళరావు గారు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో 3 యూనివర్సిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. తెలంగాణ ప్రాంతంలో కాకతీయ యూనివర్సిటీ, రాయలసీమ ప్రాంతంలో శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ, ఆంధ్ర ప్రాంతంలో నాగార్జున యూనివర్సిటీ ఆనాడు వారు ఏర్పాటు చేయడం జరిగింది.

కొత్తగూడెం ఖమ్మం జిల్లాలో ఉన్న మైనింగ్ కాలేజ్ గతంలో ఉస్మానియా యూనివర్సిటీకి అనుబంధంగా ఉండేది. ఉస్మానియా యూనిర్సిటీ పరిధిలో ఉన్న మైనింగ్ కాలేజీను అక్కడ నుంచి తప్పించి క్రొత్తగా ఏర్పడ్డ కాకతీయ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావడం జరిగింది. కాకతీయ యూనివర్సిటీకి మార్చిన తరువాత మైనింగ్ కాలేజ్ తన ప్రాముఖ్యతను కోల్పోయిందని తమరి ద్వారా గౌరవ మంత్రి గారికి తెలియజేస్తున్నాను. ప్రభుత్వం తల పెడుతున్న మైనింగ్ యూనివర్సిటీ చాలా చక్కటి కార్యక్రమం. తెలంగాణ ప్రాంతంలో ఉన్న ఖనిజ సంపదను బయటకు తీసుకు రావడానికి ఈ యూనివర్సిటీ తప్పకుండా కావాలి. సభలో, దానికి సంబంధించిన ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉందనే సమాధానం సరిపోదు. గౌరవ ముఖ్యమంత్రి గారు రెండు ఫిషరీస్ కాలేజీల్లో ఒకటి ఉత్తర తెలంగాణలో, మరొకటి దక్షిణ తెలంగాణలో వచ్చే విద్యా సంవత్సరంలో మొదలు పెడతామని ఏ విధంగా మాట ఇచ్చారో అదే విధంగా వచ్చే విద్యా సంవత్సరం వరకు ఈ మైనింగ్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తామనే ఖచ్చితమైన సమాధానం వారు చెప్పాల్సిందిగా నేను కోరుతున్నాను. మనకు 400 ఎకరాల స్థలం ఉంది, బిల్డింగ్స్ ఉన్నాయి, తక్షణమే యూనివర్సిటీని మొదలు పెట్టవచ్చనే మాట చెప్పారు. వెంగళరావు గారు మొదలు పెట్టిన ఈ మైనింగ్ కళాశాలను అదే ప్రాంతంలో యూనివర్సిటీగా ఎస్టాబ్లిష్ చేయబోతున్నారు కాబట్టి ఆ వెంగళరావు గారి నామధేయాన్ని ఈ యూనివర్సిటీకి పెట్టాలని కూడా తమరి ద్వారా గౌరవ మంత్రి వర్యులకు, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. కేవలం యూనివర్సిటీని ఈ ఒక్క కళాశాల కోసమే కాకుండా తెలంగాణ ప్రాంతంలో మిగతా చోట్ల మైనింగ్‌కు ఎక్కడైతే అవకాశం ఉంటుందో అక్కడ కూడా దానికి అనుబంధంగా కొత్త కళాశాలలను ఏర్పాటు చేస్తే బాగుటుంది.

**శ్రీ జలగం వెంకట్ రావు (కొత్తగూడెం):-** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మొట్టమొదటి ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర సమితి ఏదైతే మేనిఫెస్టో తయారు చేసుకుందో ఆ మ్యానిఫెస్టోకు ఛైర్మన్‌గా ఉన్న కడియం శ్రీహరి గారు, ఆనాటి ఉద్యమ నాయకుడు, ముఖ్యమంత్రి కె.సి.ఆర్. గారు కొత్తగూడెంలో ఉన్న మైనింగ్ కళాశాలను మైనింగ్ విశ్వవిద్యాలయంగా చేస్తామని ఆ మ్యానిఫెస్టోలో వ్రాసుకోవడం జరిగింది. దానితోపాటు కే.జీ. టు పీ.జీ. విద్య అందించాలనే ఆలోచనలకు అనుగుణంగానే కళాశాలల్లో ఇబ్బందులున్నాయని ఒక ప్రతిపాదనను ప్రభుత్వం ముందు పెడితే కడియం శ్రీహరి గారు దాన్ని ముందుకు తీసుకువెళ్లడానికి ఒక కమిటీని వేయడం జరిగింది. మైనింగ్ కాలేజ్ పరిధి కాకతీయ యూనివర్సిటీలో ఉండడం వల్ల ఫోకస్ లేకపోవడంతో అక్కడ విద్యార్థులకు సరైన సదుపాయాలు లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దాన్ని మంత్రి గారి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. ప్రస్తుతం 908 మంది విద్యార్థులు యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్లో భాగంగా కాకతీయ యూనివర్సిటీలో ఉంటున్నారు. మా ప్రాంతంలో ఐ.టి.ఐ.ని స్థాపించడం జరిగింది. 1968, 70ల్లో పాలిటెక్నిక్ కాలేజీను కూడా స్థాపించారు. ఈ రెండింటిని మర్జ్ చేసి ఈ క్యాంపస్‌లో పెట్టాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. చాలా డిస్కషన్ తరువాత ఒక రెసిడెన్షియల్ కాలేజ్ కావాలని కోరుతున్నాము. మైనింగ్ ఒక్కటే సరిపోదు కాబట్టి సైన్స్ అండ్ టెక్నాలజీకి సంబంధించి కూడా కాలేజ్ పెట్టాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రి గారు కూడా సభలో ఉన్నారు కాబట్టి వారిని కూడా కోరుతున్నాను. ముఖ్యంగా ఇండస్ట్రీ ఇంకా యూనివర్సిటీ పార్ట్‌నర్‌షిప్ కావాలని అనేక డిసిప్లిన్స్ ఏవైతే ఉన్నాయో, ఎంప్లాయ్‌మెంట్, అప్లయెన్సెస్, హ్యుమానిటీస్ పెరగాలి. సింగరేణిలో పని చేస్తున్న వారు సెకండ్ డిగ్రీ చేయాలని చాలా మంది ఆలోచిస్తున్నందున వారికి కూడా ఒక అవకాశం ఇప్పించాలని కోరుతున్నాను. స్కిల్ డెవలప్‌మెంట్‌కు అయినా, లైఫ్ లాంగ్ ఎర్నింగ్‌కైనా డిఫరెంట్ టైప్ ఆఫ్ డిసిప్లిన్ స్కూల్స్ కావాలని ముఖ్యమంత్రి గారు సంబంధిత మంత్రి గారు ఆలోచిస్తారని కోరుతున్నాను.

**శ్రీ కడియం శ్రీహరి: –** 1978లో కొత్తగూడెంలో స్కూల్ ఆఫ్ మైనింగ్స్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రస్తుతం అక్కడ పని చేస్తున్న కొత్తగూడెం స్కూల్ ఆఫ్ మైన్స్‌ను మైనింగ్

యూనివర్సిటీగా అప్‌గ్రేడ్ చేయాలని గౌరవ శాసన సభ్యులంతా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన పిమ్మట తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఫర్ హైయర్ ఎడ్యుకేషన్ ద్వారా ఒక కమిటీని ఏర్పాటు చేసి సాధ్యాసాధ్యాలను సాంకేతిక విషయాలను అధ్యయనం చేస్తున్నాము. ఆ కమిటీ ఈ మధ్యనే ఒక రిపోర్ట్‌ను కూడా ఇచ్చింది. ఆ రిపోర్ట్ ప్రకారం ఒక సింగిల్ డిసిప్లిన్‌తో యూనివర్సిటీని ఏర్పాటు చేయడం సాధ్యం కాదని వారు చెప్పారు. ఆ విషయాలన్నీ పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వం త్వరలో ఒక నిర్ణయం తీసుకుంటుంది. ప్రభుత్వ పరిశీలనలో ఈ ప్రతిపాదన ఉన్నదని మాత్రమే చెప్పడం జరిగింది తప్ప, యూనివర్సిటీని ఎస్టాబ్లిష్ చేయాలనే ఇదమిద్ధమైన నిర్ణయం తీసుకోలేదు. సింగిల్ డిసిప్లిన్ కాకుండా వేరే డిసిప్లిన్లను కూడా కలిపి చేయాలా ఎలా చేయాలనే ఆలోచన మాత్రమే ప్రభుత్వం దగ్గర ఉందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

**Mr. SPEAKER:&** The remaining questions are postponed. Now, Statement by the Hon'ble Chief Minister.

## ముఖ్యమంత్రిగారి వివరణ
## ఉదయ్ పథకంలో తెలంగాణ – కేంద్రంతో ఒప్పందం

**శ్రీ కె.చంద్ర శేఖర్ రావు (ముఖ్యమంత్రి):–** తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి విద్యుత్ రంగంలో తీవ్ర సంక్షోభం ఉన్న సంగతి మనందరికీ తెలుసు. ఆ సంక్షోభాన్ని అధిగమించడానికి విద్యుత్ రంగంలో పని చేస్తున్న అన్ని సంస్థలు ఉద్యోగులు, ప్రభుత్వం కూడా చక్కటి చొరవ తీసుకున్న కారణంగా ఈ రోజు ఆ సంక్షోభం సమసి పోయింది. విద్యుత్ రంగంలో రాష్ట్రం భవిష్యత్తులో ఎట్టి పరిస్థితుల్లో ఎటువంటి సమస్యలను ఎదుర్కోకూడదని ఒక చరిత్రాత్మకమైన అడుగును రాష్ట్రప్రభుత్వం వేస్తోంది. ఇప్పుడు మన అధికారులంతా ఢిల్లీలో ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఉదయ్ అనే స్కీమ్‌లో మన డిస్కమ్స్ వాటికున్నటువంటి సుమారు రూ.12 వేల కోట్ల రుణ భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే తీసుకుంటూ భవిష్యత్తులో ఆ సంస్థలు మరింత పటిష్టంగా పని చేసే దిశగా ఈ రోజు ఢిల్లీలో ఒప్పందం జరుగుతోంది. శాసనసభ కొలువుదీరిన సమయంలో ఏ పాలసీ చేసినా సభకు చెప్పాల్సిన బాధ్యత ఉంది కాబట్టి దానికి సంబంధించిన స్టేట్‌మెంట్ ఇది.

**11.20 ఉ.**

విద్యుత్ రంగంలో నేడు తెలంగాణ రాష్ట్రం చాలా ముందడుగు వేసింది. ఉమ్మడి రాష్ట్రంలో అనుసరించిన వివక్ష విధానాల ఫలితంగా ఏర్పడిన సమస్యలను విజయవంతగా అధిగమించింది.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటి విద్యుత్ రంగంలో తీవ్ర సంక్షోభం నెలకొని ఉంది. గంటల కొద్దీ విద్యుత్ కోతలతో జనం నానా అగచాట్లు అనుభవిస్తున్నారు. పవర్ హాలిడేలతో పారిశ్రామిక ప్రగతి కుంటుపడింది. వ్యవసాయానికి చాలినంత విద్యుత్ అందించకపోవడం వల్ల రైతాంగం ఎన్నో కష్ట, నష్టాలకు గురవుతున్నారు. మేము అధికారంలోకి వచ్చిన తొలి అడుగులోనే విద్యుత్ కొరత ఒక పెను సవాల్‌గా మా ప్రభుత్వానికి ఎదురైంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి మనం ఎదుర్కొంటున్న విద్యుత్ కొరత 2,700 మెగావాట్లు.

మరోవైపు రాష్ట్రంలోని రెండు డిస్కమ్‌లు 11,897 కోట్ల రూపాయల అప్పుల ఊబిలో కూరుకునిపోయి ఉన్నాయి. ఈసంక్షోభానికి మూలాలు సమైక్య రాష్ట్రంలో అనుసరించిన విద్యుత్ విధానంలో ఉన్నాయి. రాష్ట్రంలో ఏర్పడే విద్యుత్ డిమాండ్‌కు సంబంధించిన సరైన అంచనా, ప్రణాళిక లేకుండా ఆనాటి విద్యుత్ విధానం కొనసాగింది. దీంతో ప్రజలు రోడ్డెక్కి నిరసనలకు దిగవలసిన పరిస్థితి ఏర్పడింది. పెంచిన కరెంటు ఛార్జీలు తగ్గించాలని, మెరుగైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ రోడ్డెక్కిన రైతాంగం మీద సమైక్య పాలకులు కాల్పులు జరిపితే, ఇద్దరు రైతులు ప్రాణాలు కోల్పోయిన బషీర్‌బాగ్ దుర్ఘటన సమైక్య రాష్ట్ర చరిత్రలో ఒక మాయనిమచ్చ. ఈ దమనకాండకు వ్యతిరేకంగా తెలంగాణ ఉద్యమం పెల్లుబికింది. ప్రజా ఉద్యమం విజయం సాధించి తెలంగాణ ఏర్పడింది. మేము అధికారంలోకి రాగానే విద్యుత్ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాం.

విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని భారీగా పెంచేందుకు స్వల్పకాలిక, మధ్యకాలిక, దీర్ఘకాలిక వ్యూహాలను రూపొందించాం. ముందుగా సంస్థాగత సామర్థ్యం పెంచడంపై ప్రధానంగా దృష్టిని కేంద్రీకరించాం. సరఫరాలో, పంపిణీలో కలుగుతున్న నష్టాలను 16.83 శాతం నుంచి 15.98 శాతానికి తగ్గించాం. జెన్ కో ద్వారా అయ్యే విద్యుత్ ఉత్పత్తిని గణనీయంగా పెంచాం. స్వల్పకాలిక విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు చేసుకున్నాం. నత్తనడకన సాగుతున్న విద్యుత్ ప్లాంట్లను వేగంగా పూర్తి చేసే దిశగా అడుగులు వేశాం. ఈ చర్యల ఫలితంగా భూపాలపల్లి కె.టి.పి.సి. ద్వారా 600 మెగావాట్లు, జైపూర్ సింగరేణి పవర్

ప్లాంటు ద్వారా 1200 మెగావాట్లు, థర్మల్ పవర్ టెక్ ద్వారా 840 మెగావాట్లు, సెంట్రల్ జనరేటింగ్ స్టేషన్స్ (సీజీఎస్) ద్వారా 550 మెగావాట్లు, జూరాల హైడ్రో పవర్ ప్రాజెక్టు ద్వారా 240 మెగావాట్లు, పులిచింతల ప్రాజెక్టు ద్వారా 30 మెగావాట్లు, సోలార్ పవర్ 1080 మెగావాట్లు, విండ్ పవర్ 99 మెగావాట్లు మొత్తం 5039 మెగావాట్లు ఈ రెండున్నరేళ్ళ తక్కువ కాలంలో అందుబాటులోకి తేగలిగాం 2014 జూన్ 2 నాటికి రాష్ట్రంలో 5,863 మెగావాట్ల విద్యుత్ సామర్థ్యం ఉంటే, ఈ రెండున్నరేళ్లలోనే అదనంగా 5,039 మెగావాట్లు అందుబాటులోకి తేగలిగాం. ఈ రోజు

(హర్షధ్వానాలు)

తెలంగాణ రాష్ట్రంలో 10,902 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ఉంది. అయితే, ఇక్కడో విషయం చెప్పాలి. 10,902 మెగావాట్ల విద్యుత్ లో జల విద్యుత్ (హైడల్ పవర్), సౌరశక్తి (సోలార్ పవర్), పవన విద్యుత్ (విండ్ పవర్) ద్వారా వచ్చేది 3,531 మెగావాట్లు కానీ ఈ మూడు మార్గాల ద్వారా వచ్చే విద్యుత్ అంతా ఆధారపడదగింది కాదు. అంటే 10,902 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ఉన్నప్పటికీ, స్థిరంగా అందుబాటులో ఉండేది 7,371 మెగావాట్లు. ఈరోజుకు మనకున్న విద్యుత్ డిమాండ్ గరిష్టంగా 8,284 మెగావాట్లు. అంటే

మన రాష్ట్రంలో ఇంకా డిమాండ్‌కు, ఉత్పత్తికి మధ్య వెయ్యి మెగావాట్లకు పైన వ్యత్యాసం ఉంది. అయినా, మా ప్రభుత్వం రాష్ట్రంలో విద్యుత్ కోతలు విధించకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాడిన ఆరో నెల నుంచే అంటే. 2014 నవంబర్ 20 నాటి నుంచే కోతల్లేని విద్యుత్ ప్రజలకు అందిస్తున్నాం. గృహావసరాలకు, పరిశ్రమలకు, వాణిజ్య అవసరాలకు 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నాం. వ్యవసాయానికి 9 గంటల త్రీఫేజ్ కరెంటు అందిస్తున్నాం. విద్యుత్ రంగాన్ని చక్కదిద్ది నేడు రాష్ట్రంలో నిరంతరాయంగా విద్యుత్ అందిస్తున్నందుకు పారిశ్రామిక వర్గాలతో పాటు, విద్యుత్ వినియోగదారులందరూ ఎంతో సంతోషాన్ని, సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. మన రాష్ట్రంలో నేడు జనరేటర్ల అవసరం చాలా వరకు తగ్గిపోయింది. ఈరోజు రాష్ట్రంలో ఇన్వర్టర్లు పోయి, ఇన్వెస్టర్లు వచ్చే కాలం వచ్చింది.

(హర్షధ్వానాలు)

విద్యుత్ శాఖ పనితీరును ప్రశంసిస్తూ ఆర్.ఇ.సి. పి.ఎఫ్.సి వంటి ఆర్థిక సంస్థలు రుణాలపై వడ్డీరేటును 12 శాతం నుంచి 9.95 శాతానికి తగ్గించాయి. దీనివల్ల విద్యుత్ సంస్థలకు రెండు వేల కోట్ల రూపాయలు ఆదా అవుతున్నాయి.

రాబోయే రోజుల్లో విద్యుత్ రంగంలో స్వయం సమృద్ధిని సాధించి, తెలంగాణను మిగులు విద్యుత్ కలిగిన రాష్ట్రంగా అభివృద్ధి చేసేందుకు విద్యుత్ ఉత్పత్తిని గణనీయంగా పెంచబోతున్నాం. నూతనంగా స్థాపించబోతున్న భద్రాద్రి, యాదాద్రి, కొత్తగూడెం పవర్ ప్లాంట్ల ద్వారా 5,880 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సాధించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం రామగుండంలో 4 వేల మెగావాట్ల సామర్థ్యంతో విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను ఎన్.టి.పి.సి. నెలకొల్పుతున్నది. ఈ మధ్యనే 1600 మెగావాట్ల సామర్థ్యం కలిగిన మొదటి దశ నిర్మాణానికి ప్రధాన మంత్రి నరేంద్రమోడీ గారు శంకుస్థాపన చేశారు. రాబోయే మూడేళ్లలో సి.జి.ఎస్. ద్వారా మనకు 595 మెగావాట్ల విద్యుత్ సమకూరుతుంది. సింగరేణి మరో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని జైపూర్లో నెలకొల్పుతున్నది. చత్తీస్‌గఢ్ నుంచి మూడు నాలుగు నెలల్లో వెయ్యి మెగావాట్ల విద్యుత్ రాబోతున్నది. వీటితోపాటు 2017-18 నాటికి 3920 మెగావాట్ల సోలార్ విద్యుత్ కూడా అందుబాటులోకి వస్తుంది. పులిచింతల ద్వారా మరో 90 మెగావాట్ల జలవిద్యుత్ వస్తుంది. ఇవన్నీ కలిసి 2019 నాటికి మనరాష్ట్రంలో 27,187 మెగావాట్ల విద్యుత్ సామర్థ్యం నెలకొని ఉంటుంది. అప్పుడు రాష్ట్రం విద్యుత్ రంగంలో స్వయం సమృద్ధిని పొందుతుంది. రాష్ట్ర అవసరాలకు పోను, అదనంగా విద్యుత్ ఉత్పత్తిని చేయగలుగుతుంది.

విద్యుత్ రంగంలో మరింత ప్రగతి సాధించడం కోసం, డిస్కమ్‌లను బలోపేతం చేయడం కోసం ఈరోజు ప్రభుత్వం మరొక ముందడుగు వేస్తున్నది. ఉదయ్ పథకంలో చేరేందుకు నేడు ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంఓయూ కుదుర్చుకుంటున్నదని సంతోషంగా సభకు తెలియచేస్తున్నాను. గత పాలకుల లోపభూయిష్టవిధానాల ఫలితంగా రెండు డిస్కమ్‌లు 11,897 కోట్ల రూపాయల అప్పుల ఊబిలో కూరుకుపోయాయి, టి.ఎస్.ఎస్.పి.డి..సి.ఎల్.కు 7,392 కోట్ల రూపాయల అప్పుంటే, టి.ఎస్.ఎన్.పి.డి..సి.ఎల్.కు 4,505 కోట్ల రూపాయల అప్పున్నది. ఉదయ్ పథకంలో చేరడం ద్వారా ఈ అప్పుల్లో 75 శాతం,

అంటే 8923 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుంది. మిగిలిన 2974 కోట్ల రూపాయలకు ప్రభుత్వ గ్యారంటీతో బాండ్స్ ఇచ్చే వెసులుబాటు డిస్కమ్‌లకు లభిస్తుంది. దీంతో డిస్కమ్‌లకు రుణభారం నుంచి విముక్తి కలుగుతుంది. అప్పులను రాష్ట్ర ప్రభుత్వమే తీర్చడం వల్ల డిస్కమ్‌లు ప్రతీ ఏటా 890 కోట్ల రూపాయల వడ్డీ చెల్లించాల్సిన అవసరం ఉండదు. డిస్కమ్‌లు తిరిగి కొత్తగా అప్పు పొందేందుకు అవకాశం కలుగుతుంది. ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ రూపంలో డిస్కమ్‌లకు 4,584 కోట్ల రూపాయలను అందిస్తున్నది ఈ నిర్ణయాల వల్ల వినియోగదారులకు ఎంతో మేలు కలుగుతుంది.

ఈ రోజు విద్యుత్ రంగంలో రాష్ట్రం ఇంతటి ప్రగతి సాధించడం వెనుక విద్యుత్ శాఖలోని వివిధ సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగుల కృషి ఎంతో ఉంది. వీరిలో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తూ విద్యుత్ సంస్థలకు సేవలందిస్తున్న ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం సానుభూతితో అర్థం చేసుకుంది. దాదాపు 20 వేల మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరించాలని నిర్ణయం తీసుకుంది. 1175 మంది కాంట్రాక్టు జె.ఎల్. ఎం.లను ఇప్పటికే రెగ్యులరైజ్ చేశాము. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల శ్రామను గౌరవించి, సర్వీసులను క్రమబద్దీకరించేందుకు ప్రభుత్వ నిర్ణయం తీసుకోవడంతో వీరికి ఉద్యోగ భద్రతతో పాటు మెరుగైన జీతభత్యాలు లభిస్తాయి.

భవిష్యత్తులోనూ రాష్ట్రంలోని నిరంతరాయంగా, నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు, రాష్ట్రాన్ని మిగులు విద్యుత్ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు అంకితభావంతో కృషిచేస్తామని, తెలంగాణ ప్రజల జీవితంలో నిత్యం విద్యుత్ కాంతులు నింపుతామని సభకు సవినయంగా తెలియచేస్తున్నాను.

## సభాకార్యక్రమము

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి

**మిస్టర్ స్పీకర్ : –**

1. పెద్దనోట్ల రద్దు మూలంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి శ్రీ కె. జానారెడ్డి గారు మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

2. పోలీసు శాఖలో పోలీసులు మరియు హోంగార్డుల సమస్యల పరిష్కారం గురించి శ్రీ జి. కిషన్ రెడ్డి ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

3. ఆత్మహత్యలు చేసుకున్న రైతుల కుటుంబాలకు పరిహారం గురించి శ్రీ సండ్ర వెంకట వీరయ్య గారు మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

4. కందిపప్పుకు కనీస మద్దతు ధర అమలు గురించి శ్రీసున్నం రాజయ్య గారు ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది

Now, Tea break for fifteen minutes.

(The House then adjourned at 11.29 AM for Tea)

**11.50 ఉ.**

(House Reassembled at 11.57 A.M., Hon'ble Dy.Speaker in the Chair)

## లఘుచర్చ

## " ఫీజు రీయింబర్సుమెంటు పథకం మరియు విద్యార్థులకు ఉపకార వేతనాల" గురించి

**MADAM DY.SPEAKER:-** Now, let us take short discussion. Minister for Energy & S.C Development.

**శ్రీ జి. జగదీశ్ రెడ్డి:–** అధ్యక్షా, ఫీజు రీయింబర్స్‌మెంటు పథకంపైన లఘు చర్చకు అనుమతించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ, సమైక్య రాష్ట్రంలో ప్రారంభంచబడిన ఫీజు రీయింబర్స్‌మెంటు పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో కూడా యధాతథంగా కొనసాగించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించి అమలు జరుపుతున్నది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడేనాటికి ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం కింద విద్యాసంస్థలకు చెల్లించాల్సిన మొత్తం రూ.880.97 కోట్లు. ఫీజు రీయింబర్స్‌మెంటు పొందుతున్న విద్యార్థుల సంఖ్య 6,843, ఇందులో 1293 శాతం ప్రభుత్వ విద్యాసంస్థలు, 5,550 ప్రైవేట్ విద్యాసంస్థలు అంటే మొత్తం విద్యాసంస్థల్లో 18.90 శాతం ప్రభుత్వ విద్యాసంస్థలుంటే 81.10 శాతం ప్రైవేట్ విద్యా సంస్థలున్నాయి. ప్రభుత్వం ప్రతియేటా చెల్లించే ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల్లో 90.18 శాతం ప్రైవేట్ విద్యాసంస్థలకు, ప్రభుత్వ విద్యాసంస్థలకు 9.82 శాతం వెళుతున్నాయి. ఎప్పటికప్పుడు ఫీజు రీయింబర్స్‌మెంటుకి

సంబంధించిన నిధులు విడుదల అవుతూ చెల్లింపులు జరుగుతున్నవి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటినుంచి ఇప్పటివరకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం క్రింద చెల్లించిన నిధులు రూ.4687.72 కోట్లు.

ఇటీవల కాలంలో కేంద్రప్రభుత్వం పెద్దనోట్ల రద్దు నిర్ణయం తీసుకున్న విషయం మనందరికీ తెలుసు. ఈ పెద్ద నోట్ల రద్దు ప్రభావం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఏ మేరకు ఉంటుందో జనవరి నెలలో అవగతమయ్యే అవకాశం ఉంది. ఏది ఏమైనప్పటికీ పేద విద్యార్థుల సంక్షేమం కోసం అమలు జరుగుతున్న ఈ పథకాన్ని ప్రభుత్వం పకడ్బందీగా అమలు జరుపుతుందని సంతోషంగా తెలియజేస్తున్నాను.

12.00 మ. **శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి (నల్గొండ):-** అధ్యక్షా, 2008వ సంవత్సరంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం, రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రతి పేదవాడు చదువుకోవాలని, పేదరికం వల్ల విద్యార్థులు ఉన్నత చదువులు చదవలేకపోతున్నారనే ఉద్దేశంతో ఫీజు రియింబర్స్‌మెంట్ పథకాన్ని తీసుకురావడం జరిగింది. అప్పటి నుంచి 2014 వ సంవత్సరం వరకు ఈ పథకం విజయవంతంగా నడపడం జరిగింది. ఏ తెలంగాణ రాష్ట్రం కోసమైతే విద్యార్థులు ప్రాణాలర్పించారో, ఏ తెలంగాణ రాష్ట్రం కోసం మన విద్యార్థులు పోలీసుల దెబ్బలు తిన్నారో, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత, దురదృష్టవశాత్తు అలాంటి విద్యార్థులు అయోమయంలో పడిపోయి, విద్యను ఆపేసే పరిస్థితి వచ్చింది. 80 శాతం ప్రైవేట్ కాలేజీలు ఉన్నాయని మంత్రి గారు స్టేట్‌మెంట్‌లో చెప్పారు. విద్యను అందించడం ప్రభుత్వాల ప్రథమ కర్తవ్యం. ఆ తరువాత వైద్యంపై దృష్టిపెట్టాలి.

ప్రతి ఒక్కరికీ చదువుకొనే హక్కు ఉంది. ఆ విధంగా అందరిని చదివించాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. ఆ విధంగా ప్రభుత్వం సరిపోను ప్రభుత్వ కళాశాలలు పెట్టలేని పరిస్థితుల్లో విద్యార్థుల కోసం ప్రైవేట్ కళాశాలలు వచ్చాయి. మన రాష్ట్రంలోనే కాకుండా దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ 80 శాతం ప్రైవేట్ కళాశాలల్లోనే విద్యార్థులు చదువు కుంటున్నారని చెప్పడం జరిగింది. ఈ పథకాన్ని కొనసాగిస్తామనీ, కానీ, డిమానిటైజేషన్ వల్ల జనవరి తరువాత పరిస్థితి ఎలా ఉంటుందో తెలియదని మంత్రి గారు చెప్పడం జరిగింది. నోట్ల రద్దు తరువాత తెలంగాణ రాష్ట్ర ఆదాయంపై ఏ ప్రభావం లేదని ముఖ్యమంత్రి గారు ఆ విధంగా స్టేట్‌మెంట్ ఇవ్వడం ద్వారా ఈ పథకంపై వారికి ఉన్న శ్రద్ధ అర్థమౌతోంది. ఈ రోజు తెలంగాణలో కాలేజీలు స్థాపించిన నిరుద్యోగులు, తెలంగాణ రాష్ట్రం కోసం చేసిన ఉద్యమ పోరాటంలో ఆరోజు మనతోబాటుగా ఉన్నారు.

ఎంతో మంది నిరుద్యోగులు అప్పులు తెచ్చుకొని, బ్యాంకుల నుంచి లోన్లను తీసుకొని కాలేజీలను స్థాపించి 200 నుంచి 300 మంది నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించడం జరిగింది. ఈరోజు దాదాపు 103 కాలేజీలు మూత పడటం, మరో 670 కాలేజీల్లో విద్యార్థులు సరిగా లేకపోవడం వల్ల సగం మంది స్టాఫ్‌ను తొలిగించడం జరిగింది. ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను చెల్లించకపోవడం వల్ల విద్యార్థులెవరూ చదువుకోవడానికి ముందుకు రానందున ఆ కాలేజీలు కూడా నామ మాత్రంగా నడుస్తున్నాయి. దాదాపు లక్ష మంది నిరుద్యోగులుగా మారారు. ఈ రెండున్నర సంవత్సరాల కాలంలో 14 లక్షల మంది విద్యార్థులు చదువుకు దూరమవడమే కాకుండా, లక్ష మంది ఉద్యోగులు నిరుద్యోగులుగా మారారు. 2014 ఫిబ్రవరి వరకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.1,100 కోట్లు ఉన్నాయి. ఈ సంవత్సరంతో కలుపుకొని రూ.4,400 కోట్ల బకాయిలను మనం చెల్లించాల్సి ఉంది. మార్చి18వ తేది నాడు ఈ నెల తరువాత వెంటనే మొత్తం చెల్లించి జీరో బ్యాలెన్స్‌ను తీసుకువస్తామని ఇదే సభలో గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు. అదే విధంగా ఫీజు రీయింబర్స్‌మెంట్ రివ్యూ విషయంలో కూడా ముఖ్యమంత్రి గారు స్పష్టంగా చెప్పారు. రాష్ట్రంలోని వివిధ విద్యా సంస్థల్లో ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ గారు నిర్ణయించారు. రాష్ట్రంలోని వివిధ విద్యాసంస్థలకు బకాయి పడిన రూ. 3061 కోట్ల రూపాయలను వెంటనే విడుదల చేయాలని ఎప్రిల్ 8న ముఖ్యమంత్రి కెసిఆర్ గారు ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి రామ కృష్ణా రావు గారిని క్యాంప్ ఆఫీస్ ప్రెస్ మీట్‌లో ఆదేశించడం జరిగింది. ముఖ్యమంత్రి గారు ఆదేశించిన తరువాత కూడా రామ కృష్ణా రావు గారు ముఖ్యమంత్రి మాటను లెక్కచేయడం లేదా? విద్యార్థులను అయోమయానికి గురిచేయాలని ముఖ్యమంత్రి గారు ఈ స్టేట్‌మెంట్ ఇచ్చారా అనే విషయం అర్థం కావడం లేదు.

కాలేజీ యాజమాన్యాలు, విద్యార్థులు ఉద్యమాలు ప్రారంభించిన తరువాత పాత బకాయిలకు సంబంధించి అక్టోబర్‌లో రెండు వందల కోట్లకు పైగా, డిసెంబర్‌లో మూడు వందల కోట్ల రూపాయలను మీరు విడుదల చేశారు. 2016-17కు ఈ సంవత్సరం ఒక్క పైసా కూడా రిలీజ్ చేయలేదు. 2014-15,

2015-16, 2016-17వ సంవత్సరంలో డిగ్రి పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఒరిజనల్ సర్టిఫికేట్స్, కంప్లీషన్ సర్టిఫికేట్‌లు ఇవ్వకపోవడం వల్ల వారు ప్రైవేట్ ఉద్యోగాలకు అర్హులు కాలేకపోతున్నారు. అదే విధంగా ప్రభుత్వపరంగా వచ్చే ఉద్యోగాలకు కూడా వారు అప్లై చేసుకోలేకపోతున్నారు. ఇది చాలా సీరియస్ విషయం. ఏదో ఒకవార్త పత్రికల్లో ప్రతి రోజు ఈ విషయం వస్తోంది. రాజకీయ పార్టీలు, అన్నివర్గాల వారు వీటిపై ఆందోళన చేస్తున్నారు.

ముఖ్యమంత్రి గారు విద్యార్థులపై ఈ విధంగా ఎందుకు కక్ష కట్టారనే విషయం నాకు అర్థం కావడం లేదు. చదువుకుంటే తెలంగాణ బాగు పడుతుందనా? చదువుకోవద్దనా? ముఖ్యమంత్రి గారు ఈ విషయమై సీరియస్‌గా ఆలోచించాలని మనవి. మేము మిమ్మల్ని విమర్శించడం లేదు, మిషన్ భగీరథకు, ఇతర ప్రాజెక్టులకు కూడా వ్యతిరేకం కాదు. తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యవస్థను భ్రష్టు పట్టించి, పేదవాళ్ల చదువుకోకుండా చేసింది ఈ తెలంగాణ ప్రభుత్వం. మిషన్ భగీరథకు వేగంగా ఇచ్చామని చెబుతున్నారు. మంచి నీళ్ల ప్రాజెక్టులు కావాలి. ఈ రోజు మేము 70 నుంచి 80 శాతం గ్రామాలకు సాగర్ వాటర్‌ని ఇస్తున్నాము. కానీ, కాంట్రాక్టర్ల మీద ఉన్న ప్రేమ విద్యార్థుల మీద మీకు ఎందుకు ఉండటం లేదు.

ప్రైవేట్ కాలేజీల్లో ఏదో జరుగుతోందని ముఖ్యమంత్రి గారు మాట్లాడం ఈ మధ్య వార్త పత్రికల్లో చూశాను. ప్రభుత్వం, యంత్రాంగం మీ చేతుల్లో ఉంది. తప్పు చేసిన వారిని శిక్షించండి. కానీ, నిజంగా చదువుకునే విద్యార్థులకు మీరెందుకు పనిష్మెంట్ ఇస్తున్నారు. మీరు ప్రభుత్వంలోకి వచ్చిన కొత్తలో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకంలో ఫాస్ట్ అనే పథకాన్ని తీసుకొచ్చారు. అప్పుడు తెలంగాణ, ఆంధ్రాల విషయాన్ని అందరూ విమర్శించే సరికి దానిని ఉపసంహరించుకున్నారు. ఈ విషయాన్ని కోర్టు కూడా వ్యతిరేకించడం జరిగింది. ఆ తరువాత ఈ పథకంపై మీరు 60 శాతం మార్కులుండాలని అనేక కండీషన్‌లు పెట్టడం జరిగింది. చదువుకున్న వాడికి 50 శాతం కానీ 60 శాతం మార్కులు వచ్చినా వారు ఫర్దర్ ఎడ్యుకేషన్ కోసం, ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగాల కోసం మినిమమ్ క్వాలిఫికేషన్ అడుగుతారు. అలాంటి.

(బెల్)

బెల్ కొడితే ఇప్పుడే కూర్చొంటాను.

**మేడమ్ డిప్యూటీ స్పీకర్: –** వెంకట్‌రెడ్డి గారు మీ ఇష్టం, పది నిమిషాలైంది. గౌరవ సభ్యులు రామ్ మోహన్ రెడ్డి గారు మాట్లాడండి. బెల్ కొడితే కూర్చుంటానని అనడం సమంజసం కాదు.

**శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి: –** అధ్యక్షా, ఐదు నిమిషాలే మాట్లాడాలంటే అవసరం లేదండి. మీ ఇష్టమున్నట్లుగా హౌస్ పెట్టుకొని.........

(మైక్ కట్ చేయడం జరిగింది)

(అంతరాయం)

**మేడమ్ డిప్యూటీ స్పీకర్: –** వెంకట్ రెడ్డి గారు ఛైర్‌ని ప్రశ్నించకూడదు. గౌరవ సభ్యులు రామ్ మోహన్ రెడ్డి గారు మాట్లాడండి.

**12.10 మ.** **శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి: –** అధ్యక్షా, వాస్తవాలు చెబుతున్నాము.

**మేడమ్ డిప్యూటి స్పీకర్: –** బెల్ కొడితే కూర్చుంటామనడం ఛైర్‌ని బెదిరించినట్లౌతుంది. ఈ విధంగా మాట్లాడటం సమంజసం కాదు. ఛెయిర్‌ని ప్రశ్నించకూడదు. గౌరవ సభ్యులు రామ్మోమోహన్ రెడ్డి గారు మాట్లాడండి.

(ఈ దశలో గౌరవ సభ్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి గారు కాగితాలను చింపి ఉపసభాపతి మీదకు విసరడం జరిగింది)

(ట్రెజరీ బెంచీల నుంచి తీవ్ర అభ్యంతరం)

**శ్రీ టి. హరీశ్ రావు (శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి ):–** అధ్యక్షా, సభలో ఈ రోజు ఉపసభాపతిగారు ఛెయిర్‌లో కూర్చున్నారు. మీ పార్టీ నుంచి మీరు ఇద్దరవే మాట్లాడుతామన్నారు. స్పీకర్ గారు మీకు మాట్లాడటానికి అవకాశం ఇచ్చారు. మీకిచ్చిన సమయంలో మీ పార్టీ నుంచి ఇద్దరే మాట్లాడుతారు. గౌరవ సభ్యులు మహిళ ఉపసభాపతి గారిపైకి ఆ విధంగా పేపర్లు చింపి విసిరేయడాన్ని ప్రభుత్వం తీవ్రంగా ఖండిస్తుంది. భేషరతుగా వెంకట్‌రెడ్డి గారు క్షమాపణ చెప్పాలి. లేకపోతే అతనిపై చర్య తీసుకోవాల్సి ఉంటుందని నేను మేడమ్ డిప్యూటి స్పీకర్ గారిని రిక్వెస్ట్ చేస్తున్నాను. సభ సంప్రదాయాలకు ఇది విరుద్ధం. మీకిచ్చిన సమయంలో మీరెంత సేపైనా మాట్లాడండి.

(అంతరాయం)

బెల్‌ను ఖచ్చితంగా కొడుతారు. మీ పార్టీకిచ్చిన సమయంలో మీరొక్కరే మాట్లాడుతారనే విషయాన్ని మీరు డిసైడ్ చేసుకోండి, మిగతా సభ్యుడి సమయాన్ని కూడా మీరే తీసుకొని మాట్లాడే విషయంలో మాకెలాంటి అభ్యంతరం లేదు. అది మీ అంతర్గత వ్యవహారం. ఉపసభాపతి గారిపై మీరావిధంగా పేపర్లు విసరడం

తప్పు, మహిళల పట్ల మీకు గౌరవం ఉంటే వెంటనే మీరు భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాము.

(గౌరవ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గారి నుంచి అంతరాయం)

**మేడమ్ డిప్యూటీ స్పీకర్:–** ప్లీజ్, ప్లీజ్ వెంకట్ రెడ్డి గారు, ఒక నిమిషం. మీకు మైక్ ఇవ్వడం లేదు. బెల్లెందుకు కొడుతున్నారంటే, మీకు మాట్లాడే సమయం కేటాయించినప్పుడు తప్పకుండా we have a right, బెల్ కొట్టడమనేది మీరు ముగించాలని చెప్పడం కోసమే, మీకు 10 నిమిషాల సమయం కేటాయించారు, మీకు కేటాయించిన సమయం అయిపోయింది. మిగతా సభ్యులు మాట్లాడాల్సి ఉంది. గౌరవ సభ్యులు రామ్ మోహన్ రెడ్డి గారు మాట్లాడండి.

(గౌరవ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గారి నుంచి అంతరాయం)

వెంకట్ రెడ్డి గారు ఛైర్‌ని ప్రశ్నించ కూడదు. మీకు 10 నిమిషాల పాటు మాట్లాడే అవకాశం ఇచ్చాము. అందులో స్పీకర్ ఛైర్ డెఫినెట్‌గా బెల్ కొట్టి ముగించమని చెప్పడానికి అదో అవకాశం, బెల్ ఎందుకు కొడతారని మీరు ఛైర్‌ని ప్రశ్నిస్తారా? బెల్ కొట్టద్దని మీరు చెబుతారా? మీరు కొట్టమన్నప్పుడు బెల్ కొట్టాలా? మీకిచ్చిన 10 నిమిషాల సమయం అయిపోయిన తరువాత డెఫినెట్‌గా బెల్ కొట్టడమనేది ఉంటుంది. మరొక సభ్యులు మాట్లాడుతారు, గౌరవ సభ్యులు రామ్ మోహన్ రెడ్డి గారు మాట్లాడండి.

(గౌరవ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గారి నుంచి అంతరాయం)

**మేడమ్ డిప్యూటీ స్పీకర్: –** వెంకట్ రెడ్డి గారు మీకు 10 నిమిషాల సమయం ఇచ్చాము. మాట్లాడటానికి ఇంకొక సభ్యుడు ఉన్నారు. 10 నిమిషాల సమయంలో ముగించండని చెప్పడానికి బెల్ కొడుతారు. బెల్ కొట్టొద్దని మీరు ఎందుకు మాట్లాడుతున్నారు?

**శ్రీ టి. హరీశ్ రావు:–** అధ్యక్షా, సభ్యులు రామ్ మోహన్ రెడ్డి గారు మాట్లాడకపోతే వేరే పార్టీకి అవకాశం ఇవ్వండి. సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు వెంటనే క్షమాపణ చెప్పాలి. కాంగ్రెస్ పార్టీ బిహేవియర్‌ని, ఉపసభాపతి గారి పట్ల వారెలా ప్రవర్తించారనే విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారు. గౌరవ ఉపసభాపతి పట్ల సీనియర్ సభ్యులు వ్యవహరించే తీరిది కాదు. వారు వెంటనే క్షమాపణ చెప్పాలి. వారు క్షమాపణ చెప్పకపోతే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జీవన్‌రెడ్డి గారు లేదా ప్రతిపక్ష నాయకులు జానారెడ్డి గారు చెబుతారో చెప్పాలి. వారు క్షమాపణ చెప్పకపోతే, ఆ విషయాన్ని మీరు వారి విజ్ఞతకే వదిలేస్తే, వేరే పార్టీకి మాట్లాడే అవకాశం ఇవ్వండి.

(అంతరాయం)

రామ్‌మోహన్ రెడ్డి గారిని మాట్లాడమని మూడు సార్లు అవకాశం ఇచ్చారు. అయినా కూడా మీరు స్పందించకపోతే ఎలా, మీ పార్టీ తరఫున ఇద్దరు సభ్యులు మాట్లాడుతామని లెటర్ ఇచ్చారు. మేడమ్ గారు ఆపార్టీకి కేటాయించిన సమయంలో ఉన్న ఇద్దరికి సమయం ఇస్తారు. వెంకట్‌రెడ్డి గారు మీ పార్టీ తరఫున మీరొక్కరే మాట్లాడుకునే విషయాన్ని మీ పార్టీలో డిసైడ్ చేసుకోండి.

(గౌరవ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గారి నుంచి అంతరాయం)

**మేడమ్ డిప్యూటీ స్పీకర్: –** గౌరవ సభ్యులు రామ్ మోహన్ రెడ్డి గారు మాట్లాడండి. వెంకట్ రెడ్డి గారు మీ పార్టీకిచ్చిన 20 నిమిషాల సమయంలో మీకు 10 నిమిషాలు, రామ్ మోహన్ రెడ్డి గారికి 10 నిమిషాలు సమయం కేటాయించడం జరిగింది. గౌరవ సభ్యులు రామ్ మోహన్ రెడ్డి గారు మాట్లాడండి.

**శ్రీ టి. జీవన్ రెడ్డి (జగిత్యాల): –** వెంకట్ రెడ్డి గారికి మాట్లాడే అవకాశం ఇవ్వండి.

**మేడమ్ డిప్యూటీ స్పీకర్: –** పెద్దలు జీవన్ రెడ్డి గారూ, వారికి 10 నిమిషాల సమయం ఇచ్చాను. దాంట్లో కంక్లూడ్ చేయమని బెల్ కొట్టాను. బెల్ ఎందుకు కొడుతున్నారని ఛైయిర్‌ని ప్రశ్నించిన తరువాత, I won't give you. రామ్ మోహన్ రెడ్డి గారు మాట్లాడండి. మీకు మైక్ ఇచ్చాను. మీరు మాట్లాడండి.

(అంతరాయం)

**శ్రీ కె. జానారెడ్డి (నాగార్జునసాగర్): –** అధ్యక్షా, సమయం అప్పుడప్పుడు ఎక్కువైనా, తక్కువైనా టోటల్‌గా అడ్జస్ట్ చేయండి. ఇది ఇంపార్టెంట్ సబ్జెక్ట్. మా మిగతా సభ్యుడి సమయాన్ని కొద్దిగా తగ్గించి, సభ్యులు వెంకట్ రెడ్డి గారికి మరో 5 నిమిషాలు అధికంగా సమయం ఇచ్చి కంక్లూడ్ చేయనీయండి

**మేడమ్ డిప్యూటీ స్పీకర్: –** పెద్దలు జానారెడ్డి గారు, ముగించమని చెప్పడం కోసమే బెల్ కొట్టాను. మీరు బెల్ కొట్టొద్దు, మీరు బెల్ కొడితే నేను మాట్లాడనని ఆ సభ్యులు అంటున్నారు. డెఫినెట్‌గా బెల్ కొట్టడమనేది ముగించమని చెప్పడానికి ఒక కాషన్,

బెల్ ఎందుకు కొడతారని మాట్లాడటం ఛైర్‌ని ప్రశ్నించడమే అవుతుంది. గౌరవ సభ్యులు రామ్ మోహన్‌రెడ్డి గారు మాట్లాడండి. జానారెడ్డి మీరు దయచేసి కూర్చోండి.

(అంతరాయం)

**శ్రీ కె. జానారెడ్డి:-** అధ్యక్షా, గౌరవ ఛైయిర్ బెల్‌కొట్టడంలో అభ్యంతరం లేదు, అది మామూలుగా కాషన్ చేసినట్లు, కానీ కూర్చోమన్నట్లు కాదు. కానీ, మీరు వెంటనే కూర్చోమంటున్నారేమో అని గౌరవ సభ్యుడు భావించారు. అందుకనే ఆ సభ్యుడిని కొద్దిగా గైడ్ చేయండి.

**మేడమ్ డిప్యూటీ స్పీకర్:-** జానారెడ్డి గారు, I won't give him. మీరు బెల్ కొడితే నేను కూర్చుంటానని, మాట్లాడనని గౌరవ సభ్యులు అన్నారు. నేను బెల్ కొడుతాను, వారు మాట్లాడారు. గౌరవ సభ్యులు రామ్ మోహన్ రెడ్డి గారు మాట్లాడండి.

(అంతరాయం)

I won't give him. బెల్ కొడితే మాట్లాడనని అన్నారు. బెల్ కొట్టడమనేది ఛైర్ హక్కు, గౌరవ సభ్యులు రామ్ మోహన్ రెడ్డి గారు మీరు మాట్లాడకపోతే వేరే పార్టీకి మాట్లాడే అవకాశం ఇవ్వాల్సి ఉంటుంది.

(గౌరవ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గారి నుంచి అంతరాయం)

**శ్రీ కె. జానారెడ్డి:-** అధ్యక్షా, మాకు కేటాయించిన సమయంలోనే రెండో సభ్యుడి సమయాన్ని కొంత తగ్గించి వెంకట్‌రెడ్డి గార్కి పూర్తి చేయడానికి మరో 5నిమిషాల సమయం కేటాయించమని మా రిక్వెస్ట్.

**మేడమ్ డిప్యూటీ స్పీకర్: –** జానారెడ్డి గారు, మధ్యలో బెల్ కొట్టాల్సి వస్తుంది. బెల్ కొడితే మరలా కూర్చుంటానంటే, ఇది ఛైర్‌ని బ్లాక్‌మెయిల్ చేసినట్లుగా ఉంది. It is not correct. క్షమాపణను గౌరవ సభ్యుల విజ్ఞతకే వదిలేస్తున్నాను. వెంకట్ రెడ్డి గారు మీకు రెండు నిమిషాలు సమయం ఇస్తున్నాను. రెండు నిమిషాల్లో ముగించండి.

**శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి: –** అధ్యక్షా, మా పార్టీకి 40 నిమిషాల సమయం ఇచ్చారు. నాకు 20 నిమిషాలు, రామ్‌మోహన్ రెడ్డి గారికి మరో 20 నిమిషాలు. అధ్యక్షా, మీకు కేటాయించిన సమయం పూర్తి కావడానికి ఒక్క నిమిషం సమయం ఉన్నప్పుడు బెల్ కొట్టాలి.

**మేడమ్ డిప్యూటీ స్పీకర్: –** వెంకట్ రెడ్డి గారు మీరు ముగించాలనే బెల్ కొట్టాను.

**శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి: –** అధ్యక్షా, నేను మహిళ ఉపసభాపతి గారిని అగౌరవపరిచానని గౌరవ మంత్రి హరీష్‌రావు గారు అన్నారు. మేము ఉపసభాపతి గారిని అగౌరపరచలేదు, ఒక వేళ బాధపడినట్లైతే క్షమించాలని కోరుతున్నాను. మంత్రి గారికి, ముఖ్యమంత్రి గారికి మహిళలపట్ల గౌరవం ఉన్నందున మంత్రి వర్గ విస్తరణలో ఇద్దరు మహిళలను మంత్రులుగా తీసుకోండి. మా మంత్రి వర్గంలో ఐదుగురు మహిళలు మంత్రులుగా ఉన్నారు. హోం మంత్రి కూడా మహిళే ఉన్నారు.

**మేడమ్ డిప్యూటీ స్పీకర్: –** వెంకట్ రెడ్డి గారు, సబ్జెక్ట్ గురించి మాట్లాడండి.

**శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి: –** అధ్యక్షా, విద్యా, వైద్య రంగాలను అభివృద్ధి చేసిన తరువాత మిగతా రంగాలను అభివృద్ధి చేసుకోవాలి. ఈరంగాలను మీరేమి చేయాలనుకుంటున్నారు, ఈ రోజు తెలంగాణలో కాలేజీలన్నీ మూతపడి, చదువు కోసం ఉద్యమాలు చేస్తున్నారు. తెలంగాణ కోసం ఏవిధంగా ఉద్యమాలకు దిగారో ఆ విధంగానే మళ్లీ ఉద్యమాల్లోకి దిగారు. నలుగురైదుగురు వ్యక్తులు కలిసి, బ్యాంకు లోన్లు తీసుకొని, ఉన్న ఆస్తులను అమ్ముకొని కాలేజీలు పెట్టుకున్న వారు ప్రస్తుతం కాలేజీలు మూసేసుకొని అప్పులపాలై రోడ్డు మీద ఉన్నారు.

కాలేజీల ద్వార ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభించే రెండు లక్షల మంది నిరుద్యోగులుగా మారారు. ముఖ్యమంత్రి పేపర్లలో ఇచ్చిన ప్రకటనను ఇప్పుడే చదివాను. ఉపకారం కోసం తప్పని నిరీక్షణ, ఉపకార దరఖాస్తులకు లక్షమంది దూరం, ఎమ్మార్వో మరియు ఇతర రకాల సర్టిఫికేట్స్ అనే కండీషన్స్ మొదలైన వాటి వల్ల లక్షమంది విద్యార్థులు కనీసం దరఖాస్తు చేసుకోవడానికి కూడా దూరం అయ్యారు. ఈ పరిస్థితుల్లో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కొనసాగిస్తారా లేదా అని ప్రభుత్వాన్ని నేరుగా కోరుతున్నాము. విద్యా సంవత్సరం ముగిసిన పేద విద్యార్థులకు ఎప్పటిలోగా సర్టిఫికేట్స్‌ని ఇస్తారు. డిప్లమా చదివిన విద్యార్థులు ఇంజనీరింగ్ రెండో సంవత్సరం చదువుతున్న 5,000 నుంచి 6,000 మంది విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు అర్హులు కాదని ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. వారిని కూడా వెంటనే కనిసిడర్ చేయాలని, బకాయిలను వెంటనే రిలీజ్ చేస్తూ, పేద విద్యార్థుల చదువుపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని మీ ద్వారా

ప్రభుత్వానికి విజ్ఞప్తి. ఈ రోజు ఇదే విధమైన వైఖరితో ప్రభుత్వం ముందుకు పోతే లక్షలాది మందితో హైదరాబాద్‌ను ముట్టడించి, నిరుద్యోగులైన వారితో ముట్టడించి...

(బెల్)

(అంతరాయం)

కైరోలో 50 లక్షల మంది ప్రభుత్వాన్ని గో బ్యాక్ ప్రెసిడెంట్ అని అధ్యక్షుడిని పదవి నుంచి దించడం జరిగింది. మాకున్న ఒత్తిడిని చెబుతున్నాను

( మైక్ కట్ చేయడం జరిగింది)

**మేడమ్ డిప్యూటి స్పీకర్: –** వెంకట్ రెడ్డి గారు మిమ్మల్ని కంక్లూడ్ చేయమని చెప్పాను. గౌరవ సభ్యులు రామ్ మోహన్ రెడ్డి గారు మాట్లాడండి. వెంకట్ రెడ్డి గారు మీరు సబ్జెక్ట్ గురించి మాట్లాడండి.

( అంతరాయం)

**శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి:–** అధ్యక్షా, విద్యార్థులు అనుకుంటే పెద్ద పెద్ద ప్రభుత్వాలే పడిపోయాయని ఈజిప్టు ప్రభుత్వం ఉదాహరణను చెప్పాను. లక్షలాది మంది వచ్చిన తరువాత మీ మిలటరీ, పోలీసులేమి చేయలేరు. తెలంగాణ కోసం అంతటి ఉద్యమం చేసిన వాళ్లు, వారి జీవితాల కోసం త్యాగం చేయడానికి వారు సిద్ధంగా ఉన్నారు. ముఖ్యమంత్రిగారికి, మంత్రి గారికి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను. వేరే ప్రియారిటీలను ప్రక్కకు పెట్టి వెంటనే ఆలోచన చేసి విద్యార్థుల జీవితాలను కాపాడాలని, చదువుపూర్తయి ఉద్యోగాలొచ్చే అవకాశం ఉన్నప్పటికి చేతిలో సర్టిఫికేట్స్ లేని పరిస్థితి, రోజు వందలాది మంది విద్యార్థులు ఇలాంటి సమస్యలతో మా దగ్గరకు వస్తున్నారు. ధన్యవాదములు.

12.20 మ. **శ్రీ టి. రామ్మోహన్ రెడ్డి (పరిగి):–** అధ్యక్షా, డాక్టర్ వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు, సోనియా గాంధీ గార్ల నేతృత్వంలో, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పేద ప్రజలను విద్యావంతులుగా తీర్చిదిద్ది ఇంజనీర్లు, డాక్టర్లుగా చేయాలన్న ఆకాంక్షతో ఫీజ్ రీ–ఇంబర్స్‌మెంట్ పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగింది. “Education is the most powerful weapon, we can use to change the world” అని నెల్సన్ మండేలా గారు చెప్పడం జరిగింది. ఒక గ్రామీణ ప్రాంతంలో ఉండే ఒక పేద విద్యార్థి ఆ కుటుంబం గాని, గ్రామ ప్రజలు గాని, బంధు మిత్రులు గాని ఈ విద్యార్థి ఏ విధంగా పైకి వస్తాడు, ఈ గ్రామానికి ఏ విధంగా ఉపయోగ పడతాడు అనే విషయమై ఒక కల కంటారు. ఆ ఆలోచనలో భాగంగానే గతంలో రాజ శేఖర రెడ్డి గారు ఈ ఫీజు రీ–ఇంబర్స్‌మెంట్ పథకాన్ని 2008 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రవేశ పెట్టడం జరిగింది. ఈ పథకాన్ని ప్రవేశ పెట్టడం ద్వారా పేద విద్యార్థులు మన రాష్ట్రంలో ఉద్యోగాలు సంపాదించడమే కాకుండా ఇతర రాష్ట్రాలకు మరియు ఇతర దేశాలకు వెళ్లి కూడా ఉద్యోగాలు చేస్తున్నారు. వారు ఉన్న ఊరిని కన్న తల్లిని మర్చిపోకుండా ఎన్.ఆర్.ఐ.లుగా హైదరాబాదు అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఫీ రీ–ఇంబర్స్‌మెంట్ కారణంగా విద్యార్థులు ఏ విధంగా విద్యను అభ్యసించి ఉద్యాగాల కోసం విదేశాలకు వెళ్లారో, వారి ద్వారా రాష్ట్ర అభివృద్ధికి దోహద పడుతుందని తెలియజేస్తున్నాను. 2004 సంవత్సరానికి సంబంధించిన రూ.138కోట్ల ఫీజు రీ–ఇంబర్స్‌మెంట్ రాష్ట్ర ప్రభుతం ఇంకా చేయలేదు. అదే విధంగా 2014–15 సంవత్సరానికి రూ.402కోట్లు, 2015–16 సంవత్సరానికి రూ.990 కోట్లు రావాల్సి ఉంది. 2016–17 సంవత్సరానికి ఇంకా అప్లికేషన్ ప్రాసెసింగ్ కొనసాగుతోంది. అప్రాక్సిమేట్‌గా రూ.2100కోట్లు ఫీ రీ–ఇంబర్స్‌మెంట్ రావాల్సి ఉంటుంది. కొత్త జిల్లాలు ఏర్పాటు చేయడం వలన చాలా ప్రాంతాల్లో ఇన్‌కమ్ సర్టిఫికేట్, బోనఫైడ్ సర్టిఫికేట్ దొరకడంలేదు. కాబట్టి, మరొక నెల రోజులకు పెంచాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

తెలంగాణ ముద్దుబిడ్డ పి.వి. నర్సింహారావు గారు ప్రధాని అయిన తరువాత మన దేశంలో సరళీకృత ఆర్థిక విధానాలను తీసుకురావడం జరిగింది. సరళీకృత ఆర్థిక విధానంలో భాగంగానే ఐ.టి. అనేది దేశ వ్యాప్తంగా అభివృద్ధిలోకి రావడం జరిగింది. అందులో భాగంగానే హైదరాబాదులో హైటెక్ సిటీలో చూస్తే ఐ.సి.ఐ.సి.ఐ.కి సంబంధించిన మొత్తం యాక్టివిటీస్ అక్కడి నుండే జరుగుతున్నాయి. మైక్రోసాఫ్ట్, ఐ.బి.ఎమ్., ఫార్చ్యూన్ కంపెనీలు వచ్చాయంటే కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే రావడం జరిగింది. ఫీజు రీ–ఇంబర్స్‌మెంట్ పథకం ద్వారానే ఈ కంపెనీలన్నీ రావడం జరిగింది. తెలంగాణ ప్రాంత పేద విద్యార్థులు ఉద్యోగాలు పొందడం జరిగింది. ముఖ్యంగా ఫీజు బకాయిల విడుదల విషయంలో ఆర్థిక శాఖ వారు చాలా ఇబ్బంది పెడుతున్నారు. మార్చి 29న ఇదే శాసన సభలో ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు ఫీజు బకాయిలు జీరో చేసామని చెప్పడం జరిగింది. కాని ఈరోజు వరకు ఆ విధంగా జరగలేదు. అందుకు ఫలితంగా విద్యా వ్యవస్థ చిన్నాభిన్నం అయిపోతుంది. విద్యార్థులు గ్రామాల నుండి ఇంజనీరింగ్ కాలేజీలకు వచ్చినప్పుడు వారి మాతృ భాష తెలుగు అయినప్పుడు

వారిని ఏ విధంగా అప్‌గ్రేడ్ చేయాలి, ఇంగ్లీషులో సాఫ్ట్‌స్కిల్స్ నేర్పించాలి అనే విషయాలపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉంది. ఇంజనీరింగ్ కళాశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు 3,4 నెలల నుండి జీతాలు లేనందున క్లాస్ వర్క్ పర్‌ఫెక్ట్‌గా తీసుకోలేని పరిస్థితి ఉంది. వారికి జీతాలు చెల్లించనందున కళాశాలలో మంచి బోధన చేయలేకపోతున్నారు. ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్ క్రింద ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలను చెల్లించకపోవడంతో ఒకవైపు పేద విద్యార్థులు, మరో వైపు ఆర్థిక భారంతో విద్యా సంస్థలు మూతలు పడే పరిస్థితి ఏర్పడుతుంది. రాష్ట్రంలోని వేలాది మంది విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో చదువుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1745 జూనియర్ కళాశాలల్లో కార్పొరేట్ కళాశాలలు, 85, 1660 ప్రభుత్వం జూనియర్ కళాశాలల్లో 4,50,000 మంది విద్యార్థులు చదువుతున్నారు. 2013-14సంవత్సరం నుండి పేరుకుపోయిన ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్ బకాయిలతో కలిపి రూ.4,410 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సి ఉంది. రూ.11వందల కోట్లు వెంటనే చెల్లిస్తామని ముఖ్యమంత్రి గారు అసెంబ్లీలో చెప్పడం జరిగింది. అంతే కాకుండా ముఖ్యమంత్రి గారి క్యాంప్ ఆఫీసులో యజమానులకు ఒక ప్రకటన కూడా చేయడం జరిగింది. ఫైనాన్స్ సెక్రెటరీ రామకృష్ణారావు గారికి ఆదేశాలు కూడా ఇవ్వడం జరిగింది. 2016 అక్టోబర్‌లో రూ.258కోట్లు, డిసెంబర్‌లో రూ.300 కోట్లు చెల్లించడం జరిగింది. ఇప్పటి వరకు చెల్లించిన చెల్లింపులు పోను 2017 జనవరి నాటికి అన్ని బకాయిలు కలిపి రాష్ట్రప్రభుత్వం ప్రైవేటు కళాశాలలకు చెల్లించిన మొత్తం రూ.4,400కోట్లు. 2016-17 విద్యా సంవత్సరం నుండి ఒకేసారి ఫీజులు చెల్లిస్తామని ముఖ్యమంత్రి గారు కళాశాల యాజమాన్యాలకు హామీ ఇవ్వడం కూడా జరిగింది. మే 24న కాలేజీ యజమానులతో జరిగిన చర్చల్లో 2016 జూన్ 30 వరకు మొత్తం బకాయిలు చెల్లిస్తామని ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. 2014-15, 2015-16 సంవత్సరాలకు సంబధించిన ఫీజు బకాయిలు మొత్తం రూ.362 కోట్లు ఏకకాలంలో చెల్లిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ రిలీజ్ ఆర్డరు కూడా ఇవ్వడం జరిగింది. ఈ బి.ఆర్.ఓ. ఇచ్చినట్టే ఇచ్చి రూ.3062 కోట్లు ఫీజు బకాయిలు చెల్లించాల్సి ఉంటే రూ.1702 కోట్లకే రిలీజ్ ఇచ్చి రూ.1092 కోట్ల చెల్లింపులు పూర్తి అయ్యాయి. మిగిలిన రూ.610 కోట్లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినా ఈ ఏడాది అక్టోబర్‌లో జరిగిన చర్చల్లో అక్టోబర్ 30వ తేదీన రూ.630 కోట్లు చెల్లిస్తామని ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చి రూ.258 కోట్లు మాత్రమే విడుదల చేయడం జరిగింది. రూ.300 కోట్లు కేటాయించి ఊరుకున్నారు.

ఇందులో 2012-13 మరియు 2013-14 నాటికి రూ.150 కోట్లు బకాయిలు ఉన్నాయి. తెలంగాణ ప్రాంతంలో చదువుతున్న ఆంధ్ర విద్యార్థులకు అక్కడి ప్రభుత్వం బకాయిలను చెల్లించడం జరిగింది. కాని, మన ప్రభుత్వం మాత్రం బకాయిలు చెల్లించలేదు. తెలంగాణ విభజన కారణంగా విద్యా సంస్థలు మూత పడుతున్నాయి. గడచిన రెండున్నర సంవత్సరాల్లో 103 సాంకేతిక కళాశాలలు మూత పడ్డాయి. రాష్ట్రం ఏర్పడిన నాటికి 2013-14 సంవత్సరంలో ఏ.ఐ.సి.సి. ఆమోదం లభించిన కళాశాలలు 774 ఉంటే 2016-17 నాటికి వీటి సంఖ్య 671కి చేరింది. కాలేజీల సంఖ్య రోజు రోజుకి తగ్గిపోతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోతే ఇంకా చాలా కళాశాలలు మూత పడే పరిస్థితి ఉంది.

**12.30 మ.** గతంలో ఐఐఐటి సంస్థను బాసరలో ఏర్పాటు చేయడం జరిగింది. బాసరలో చదువుకున్న విద్యార్థులు పెద్దపెద్ద సంస్థల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. 14లక్షల మంది విద్యార్థులు వాళ్లకు స్కాలర్‌షిప్‌లు వస్తాయో లేదో అనే ఆందోళనలో ఉన్నారు. దీని ద్వారా వారి కుటుంబ వ్యవస్థనే చిన్నాభిన్నం అయిపోతున్నది. గతంలో నేను ఒకసారి ఇదే సభలో మాట్లాడుతున్నప్పుడు కడియం శ్రీహరి గారి దృష్టికి ఒక విషయాన్ని తీసుకొని వెళ్లాను. వారు నన్ను ఆన్‌రికార్డ్ అప్రిషియేట్ చేయడం జరిగింది. సుమారు 40 నుంచి 50వేల మంది ఇతర రాష్ట్రాలకు సంబంధించిన విద్యార్థులు మన కళాశాలల్లో చదవడానికి వచ్చే అవకాశం ఉంది. సింగిల్ విండో-1 ద్వారా మనం ఎంసెట్‌లో క్యాటగిరి-1 క్రింద తెలంగాణ విద్యార్థులకు అడ్మిషన్లు ఇచ్చిన తర్వాతనే, ఇతర రాష్ట్ర విద్యార్థులకు అడ్మిషన్స్ ఇస్తే మన కళాశాలల్లో సీట్లు నిండుతాయి. ఈసారి ఎంసెట్‌ను పెడతారో లేదో అని కొన్ని పత్రికల్లో వచ్చింది. ఆ విషయంలో కూడా క్లారిఫికేషన్ ఇవ్వవలసినదిగా కోరుతున్నాను. ఎంసెట్ పెడితే తప్పకుండా ఇతర రాష్ట్రాల విద్యార్థులకు 371డి క్రింద అవకాశం ఇవ్వాలి. తెలంగాణ విద్యార్థులకు సీట్లు ఇచ్చిన తర్వాతనే ఇతర రాష్ట్రాల విద్యార్థులకు అవకాశం ఇవ్వాలి. గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులకు స్పెషల్ కోర్సులు ఏ విధంగా నిర్వహించాలనేది ప్రభుత్వం ఆలోచన చేయాలి. ఐ.టి.ఐ.ఆర్. సంస్థ కోసం హైదరాబాద్‌లో కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో లక్షా ఇరవైకోట్లతో ఏర్పాటు చేయడానికి నిధులు శాంక్షన్ చేయడం జరిగింది. నేను ప్రభుత్వాన్ని కోరేదేమనగా కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొని వచ్చి ఈ లక్షాఇరవై కోట్ల ప్రాజెక్టును వెంటనే ఏర్పాటు చేస్తే మన తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని కళాశాలల్లో విద్యార్థులందరికి ఉద్యోగాలు వచ్చే అవకాశం

ఉంటుంది. దీని పైన ఒక అఖిలపక్ష కమిటీని ఏర్పాటు చేసి కేంద్రప్రభుత్వం దగ్గరకు తీసుకొని వెళ్లి ఈ ఐ.టి.ఐ.ఆర్. ప్రాజెక్టు మన దగ్గర వచ్చే విధంగా చూడవలసినదిగా తెలియజేస్తున్నాను.

**డా.కె.లక్ష్మణ్:-** అధ్యక్షా, ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి దాదాపు 14లక్షల పైచిలుకు విద్యార్థులు ఆందోళనలో ఉన్నారు. మంత్రిగారు చెప్పినట్లు ఇది దాదాపు 6843 విద్యాసంస్థల యొక్క భవిష్యత్తుతో ముడి పడిన అంశం. దానికి అదనంగా ఈ విద్యాసంస్థల్లో పని చేసే 5లక్షల పైగా ఉన్నటువంటి అధ్యాపకులు, ఉద్యోగస్తులు, చివరకు నాల్గొవ తరగతి సిబ్బంది కూడా ఈ యొక్క ఫీజు రీయంబర్స్‌మెంట్ అంశంతో వీరి జీవితాలు ముడిపడినటువంటి అంశాన్ని మనము విస్మరించలేము. ప్రభుత్వం 2014-2015 సంవత్సరం మొదలుకొని ఈ సంవత్సరం వరకు ఫీజు బకాయిలను చెల్లించలేదు. వారసత్వంగా వచ్చిన అప్పులను తీర్చే బాధ్యత మన మీద ఉన్నదని ముఖ్యమంత్రిగారు పదేపదే చెప్పారు. ప్రభుత్వాలు మారినంతమాత్రాన పథకాలు మార్చవలసిన అవసరం లేదు. ఆ పథకాలను కొనసాగించవలసిన బాధ్యత కూడా ప్రభుత్వాల మీద ఉంటుంది. ఈ రోజు పరిస్థితి చూస్తూ ఉంటే మూడు అకాడమిక్ సంవత్సరాలల్లో ఎక్కడ కూడా ఈ బకాయిలు చెల్లించకపోవడం వలన విద్యార్థుల యొక్క భవిష్యత్తు అగమ్యగోచరంగా మారింది. విద్యార్థులు డిగ్రీలు పూర్తి చేసుకున్నా, ఇంజనీరింగ్ కోర్సులు పూర్తి చేసుకున్నా ఫీజు బకాయిలు ఉన్నాయనే నెపంతో యాజమాన్యం వారు వారికి ఓరిజినల్ సర్టిఫికేట్లు, టిసీలు ఇవ్వడం లేదు. దాని వల్ల విద్యార్థులు ఉన్నత చదువులకు నోచుకోలేకపోతున్నారు. ఉద్యోగ అవకాశాలు వచ్చినా కూడా సర్టిఫికేట్లు సకాలంలో వారికి సమర్పించకపోవడం వలన ఉద్యోగాలు పోతున్నాయి. మరో వైపు అధ్యాపకులకు జీతాలు ఇవ్వలేకపోతున్నారు. కళాశాల యాజమాన్యాలు ఈరకంగా సమాధానాలు చెబుతున్నారు. ప్రభుత్వం ద్వారా రావలసిన బకాయిలు మాకు రాలేదు కాబట్టి మేము వారికి జీతాలు ఇవ్వలేకపోతున్నాము. ఈ రకంగా ఆ అధ్యాపకులు కూడా ఆ కాలేజీలు వదిలివేసి ఇతర రాష్ట్రాలకు వేళ్లే దుస్థితి వస్తున్నది. ఒక వైపు అణగారినటువంటి పేద విద్యార్థులు ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీ, ఇ.బి.సి. విద్యార్థులు పూర్తిగా ప్రభుత్వం ఇచ్చేటటువంటి ఫీజు రీయింబర్స్‌మెంట్ వల్లనే వారి యొక్క జీవితాల్లో ఉన్నత చదువుల ద్వారా ఒక ఉద్యోగ భవిష్యత్తు ఉంటుందని ఆశించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఏ విద్యార్థులైతే రాష్ట్రసాధన కోసం వారు బలిదానం అయ్యారో, వారు ఉద్యమానికి ఊపిరి పోసారో వారి యొక్క ఆశలు సన్నగిల్లే విధంగా విద్యార్థుల భవిష్యత్తు ఈ రోజు ప్రశ్నాత్మకంగా మారింది. ఏ విద్యార్థులకైతే మేలు చేయాలని ప్రభుత్వానికి ఆలోచన ఉందో దాన్ని విస్మరించడం వలన ఆ విద్యార్థులు ఈ రోజు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 14లక్షల పైచిలుకు విద్యార్థులు అంటే ఎన్ని కుటుంబాలో మీరు ఒకసారి ఆలోచన చేసుకోండి దాదాపు 20లక్షలపై కుటుంబాలు ఒకవైపు విద్యార్థులు , అధ్యాపకులు, సిబ్బంది, యాజమాన్యాలు సైతం ఎంతో ఆందోళనలో ఉన్నారు. 3 సంవత్సరాల కాలంలో బకాయిలు సకాలంలో చెల్లించకపోవడం వలన వీళ్లంతా ప్రభుత్వంపై చాలా అసంతృప్తితో ఉన్నారు. పేదవాడు డిగ్రీ, పీజి, ఇంజనీరింగ్, మెడిసన్ వంటి ప్రొఫెషనల్ కోర్సు చదివితే ఆ కుటుంబం యొక్క గౌరవం పెరుగుతుంది. ఆ కుటుంబం యొక్క సామాజిక హోదా పెరుగుతుంది. ఆ రకంగా ఒక గ్రామంలో పది మంది చదువుకున్నట్లయితే ఆ గ్రామం యొక్క హోదా కూడా పెరుగుతుంది. ఏ వృత్తుల మీద ఆధారపడి ఈ రోజు పేద విద్యార్థులు ఉన్నారో, ఆ వృత్తులలోని వారి పిల్లలు చదివినట్లయితే వాళ్లు కూడా ఈ రోజు గౌరవాన్ని పొందుతారు. ప్రభుత్వం ఈరోజు లక్షా ముప్పైవేల కోట్లు బడ్జెట్ పెట్టి, అంతకు ముందు లక్ష కోట్లు బడ్జెట్ పెట్టి మూడువేల కోట్ల విద్యార్థుల ఫీజు బకాయిలను చెల్లించలేక పోతున్నామంటే ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధిని శంకించే పరిస్థితి వస్తున్నది. ఎందుకు ప్రభుత్వం ఈ విద్యార్థుల భవిష్యత్ వల్ల ఎందుకు చిన్న చూపు చూస్తున్నదని వాదనలు వస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రం వీకర్ సెక్షన్ స్టేట్ అని చాలా సందర్భాల్లో ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఈ తెలంగాణ రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల, మైనారిటీలకు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల కోసం ఒక లక్ష కోట్ల బడ్జెట్‌ను 5 సంవత్సరాల్లో ఖర్చు పెడతామని చెప్పారు. ఆ రకంగా ఎస్.సి.ల కోసం 50వేల కోట్లు 5 సంవత్సరాల్లో ఖర్చు పెడతామని చెప్పారు. అంటే సంవత్సరానికి 10వేల కోట్లు చొప్పున ఖర్చుపెడతామన్నారు. బి.సి.ల యొక్క సంక్షేమం కోసం 5సంవత్సరాల్లో రూ.25వేల కోట్లు ఖర్చుపెడతామని చెప్పారు. అంత భారీగా బడ్జెట్‌ను ఖర్చుపెడతానన్న ప్రభుత్వం ఈ రోజు ఈ బకాయిలను సుమారు.రూ.4 వేల కోట్లు ఎందుకు చెల్లించలేకపోతున్నదని అడుగుతున్నాను. ప్రభుత్వం ఆ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని స్పష్టమైన హామీ ఇవ్వవలసి ఉన్నది. 2014-2015 సంవత్సరంలో దాదాపు 100కోట్లు ఫీజు బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. 2015-2016 సంవత్సరంలో దాదాపు రూ.1700కోట్లు బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. 2016-2017

సంవత్సరంలో రెండున్నర వేల కోట్లు ప్రభుత్వం బకాయిలను చెల్లించవలసి ఉన్నది. ఇందులో దాదాపు రూ.3000 కోట్లు ఎమ్.టి.ఎఫ్. ద్వారా చెల్లించవలసి ఉన్నది. ఎస్.సి., ఎస్.టి. మైనారిటీలకు స్కాలర్‌షిప్‌లు నేరుగా కేంద్రం నుంచి వస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ వాటా కూడా కలిపి స్కాలర్‌షిప్‌లను ఇవ్వవలసినదిగా కోరుతున్నాను.

**12.40 మ.** విద్య అనేది ప్రభుత్వం యొక్క సామాజిక బాధ్యత. ఆ బాధ్యతను ప్రభుత్వం విస్మరిస్తోంది కాబట్టే ప్రైవేట్ విద్యా సంస్థలు ముందుకు వస్తున్నాయి. ప్రభుత్వం ఆ బాధ్యతను నెరవేర్చినట్లైతే ప్రైవేట్ విద్యా సంస్థలకు ఆ అవకాశం ఉండక పోయేది. ప్రభుత్వం బాధ్యతను విస్మరించి విద్యకు కావాల్సిన మేరకు బడ్జెట్‌లో కేటాయించక పోవడం వల్ల, కావాల్సిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేయకపోవడం వల్ల, ఈరోజు ప్రభుత్వ ఆధీనంలో ఉన్న విద్యా వ్యవస్థ నిర్వీర్యం కావడంతో ప్రైవేట్ విద్యా సంస్థలు ముందుకు వస్తున్నాయి. ప్రైవేట్ విద్యా సంస్థలు నాణ్యమైన విద్యను అందించడానికి దోహద పడుతున్నప్పటికీ అధ్యాపకులకు, సిబ్బందికి జీతాలు చెల్లించాలి. ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజుల విధానాన్ని క్రమబద్ధీకరించాల్సిన అవసరం ఉంది. మొన్న బడ్జెట్ సమావేశంలో ముఖ్యమంత్రి గారు ఈ సభా సమక్షంలో చాలా స్పష్టంగా హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి గారు ఇచ్చిన మాటను ఖచ్చితంగా నెరవేరుస్తారని లక్షలాది విద్యార్థులు, వారి కుటుంబాలు కూడా అనుకున్నాయి. అసెంబ్లీ రికార్డ్‌లో ముఖ్యమంత్రి గారి స్పీచ్‌లో స్పష్టంగా వివరించిన అంశాలు ఇవి, "ఈ బకాయీలనేవి మాకు వరంగా వచ్చినవి కావు, ఆంధ్ర ప్రదేశ్ నుంచి వారసత్వంగా వచ్చాయి. కాబట్టి ఈ సంవత్సరం వచ్చే సంవత్సరానికి, వచ్చే సంవత్సరం ఆపై వచ్చే సంవత్సరానికి అలా ముందుకు వెళుతున్నాము. ఈ మధ్య బడ్జెట్ రిలీజ్ చేసినప్పుడు నేను ఫైనాన్స్ సెక్రటరీ గారిని ప్రత్యేకంగా కోరడం జరిగింది. ఎక్కడో ఒక దగ్గర దీన్ని క్లీనప్ చేయకపోతే మనం ఇబ్బందుల పాలవుతాము. ఇది కరెక్ట్ కాదు ఈ ఫైనాన్స్ కన్‌ఫ్యూజన్ ఉండకూడదు. ప్రయత్నం మొదలైంది, ఏదో ఒక ప్రయత్నం చేసి ముందుగా నేను ఈ అసెంబ్లీకి కమిట్ చేసినట్లుగా ఏప్రిల్ నెలాఖరు వరకు ఖచ్చితంగా ఈ ఫీజ్ పేమెంట్ బకాయీలను జీరో బ్యాలెన్స్ చేసి, ఏదో ఒక విధంగా ప్రతి నెలా లేదా ప్రతి మూడు నెలలకొకసారి సొమ్ము వెళ్లే విధంగా వారికి ఇబ్బంది లేకుండా చూస్తానని నేను మనవి చేస్తున్నాను" అని అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి గారు ప్రకటించారు. ముఖ్యమంత్రి గారు మార్చిలో ప్రకటిస్తే ఏప్రిల్ నుంచి దాన్ని క్రమబద్ధీకరిస్తామని చెప్పినా అది కాలేదు. దానికి సమాధానంగా మంత్రి గారు నవంబరు 8 నోట్ల రద్దు ప్రకటన వల్ల జనవరి నుంచి క్రమబద్ధీకరిస్తామంటూ, ఎక్కడ కూడా ఈ పొంతన లేని సమాధానాల వల్ల ప్రజలు ఈ రోజు ఏ మాత్రం విశ్వసించలేక పోతున్నారు. విద్యార్థి లోకం పూర్తిగా అసంతృప్తిగా ఉంది.

2014-15 విద్యా సంవత్సరానికి 13 లక్షల 60 పై చిలుకు ఎస్.సి., ఎస్.టి. బి.సి. మైనారిటీ ఇ.బి.సి. విద్యార్థులు చదువుతున్నారు. 2015-16 విద్యా సంవత్సరంలో 14 లక్షల 15వేల మంది ఉన్నత విద్య కోసం చదువుతున్నారు. ఈ రోజు అర్హత ఉన్న విద్యార్థులకు కూడా ఈ-పాస్ వెబ్‌సైట్ ప్రాసెస్ ద్వారా అడ్మిషన్ ప్రాసెస్‌ను డిలే చేసి ఫీజ్ రీ ఇంబర్స్‌మెంట్ అనగానే ఏదో ఒక రకంగా వాయిదా వేయడం జరుగుతోంది. విద్యా సంవత్సరం మొదలైనప్పటి నుంచి అన్ని అర్హతలున్న వారికే అడ్మిషన్లు కల్పించిన తరువాత కూడా డిసెంబర్ అయినా కూడా మళ్లీ స్కాలర్‌షిప్‌ల కోసం, ఫీ రీఇంబర్స్‌మెంట్ కోసం దరఖాస్తులు పెట్టుకోమని చెప్పడం ఈ రకంగా విడతల వారీగా మనకేదో ఆర్థిక భారం పడుతుందనే నెపంతో వాయిదా వేయడం వల్ల విద్యార్థి లోకం విశ్వసించలేక పోతున్నారు. మన రాష్ట్రాన్ని ధనిక రాష్ట్రం అంటున్నాము, ప్రతి నెల రూ.8 వేల కోట్లు ఆదాయం వస్తున్నట్లుగా ఆర్థిక మంత్రి గారు లెక్కలు చూపిస్తున్నారు. తెలంగాణ పునర్నిర్మాణం జరగాలనుకున్నప్పుడు నాణ్యమైన విద్యను అందుబాటులోకి తీసుకు రావాలనుకున్నప్పుడు ఇది పెద్ద ఖర్చు కాదు. వచ్చే ఆదాయానికి అనుగుణంగా ప్రభుత్వం సంవత్సరానికి రూ.2వేలు లేదా 3వేల కోట్లను దీని మీద ఖర్చు చేస్తే బాగుంటుంది. ఫీజు బకాయీలను చెల్లించడానికి పేదరికం అడ్డు వస్తోంది. పేరుకు ధనిక రాష్ట్రమే అయినా విద్య విషయానికి వచ్చే సరికి పేదరికం అడ్డు వస్తోంది.

తెలంగాణలో ఇప్పటికే 34 శాతం నిరక్షరాశ్యులున్నారు. తెలంగాణ పునర్నిర్మాణంలో ఇంత పెద్ద సమూహాన్ని కనీస అక్షర జ్ఞానం లేని వారిని ప్రక్కన పెట్టుకొని ఏ రకంగా బంగారు తెలంగాణను నిర్మించుకుంటాము. మీరు బి.ఎడ్.కు కౌన్సిలింగ్ నిర్వహించడం లేదు. బి.ఎ. బి.ఎడ్.వల్ల సంవత్సరానికి 65 వేల మంది వస్తున్నారని ముఖ్యమంత్రి గారు చెబుతున్నారు. మనకు టీచర్లు అవసరమా అని అంటున్నారు. ఈ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఒక్కసారి కూడా డి.ఎస్.సి. నిర్వహించలేదు. ముఖ్యమంత్రి గారు మొదటి సంవత్సరంలోనే స్వయంగా ప్రకటించారు 10వేల టీచర్ పోస్ట్‌లు ఖాళీగా ఉన్నాయి, తప్పకుండా భర్తీ చేస్తామని అన్నారు. ఈ రోజు rationalization పేరు మీద విద్యార్థుల కన్నా టీచర్ల సంఖ్య మించి పోయిందని స్కూల్స్ మూత పడే పరిస్థితి వచ్చిందని

అంటున్నారు. ప్రభుత్వ పాఠశాలలు మూత పడితే ప్రజల్లో ఏ రకంగా విశ్వాసాన్ని కల్పిస్తాము. పేదవాడు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోవాలంటే వారికి విశ్వాసం కల్పించాలి, ఆత్మస్థైర్యాన్ని పెంచాలి, దానికి కావాల్సిన వసతులు పెంచాలి. 2016-17లో బి.ఎడ్. కౌన్సిలింగ్ లేదు. బి.ఎడ్.లో కూడా అడ్మిషన్లు ఆపేశారు. 2016-17ను బి.ఎ. బి.ఎడ్.లో జీరో అకాడమిక్ ఇయర్‌గా మార్చేశారు. చదువుకు ఉద్యోగానికి లింకు పెట్టకుండా చదువుకునే అవకాశం కల్పించాలి తప్ప చదువుకున్న తరువాత వారు ఉద్యోగాలు అడుగుతారు వాటిని ఇవ్వలేమనే ఉద్దేశంతో అడ్మిషన్లు ఆపివేయడం ఎంతవరకు సబబని నేను అడుగుతున్నాను.

తెలంగాణలో ఎంతసేపు కార్పొరేట్ విద్యా విధానమే కొనసాగుతోందని ఉద్యమ సమయంలో అనుకున్నాము. ఈ రాష్ట్రంలో ఉన్న కార్పొరేట్ కాలేజీలు నారాయణ, చైతన్యలను చూస్తే ప్రభుత్వ విద్యా సంస్థల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో తెలుస్తుంది. ప్రభుత్వం ఆంగ్ల మాధ్యమములో కె.జి. టు పి.జి. ఉచిత నిర్బంధ విద్య అని చెప్పింది. అది ఇప్పటి వరకు అందుబాటులోకి రాలేదు. దాన్ని అందుబాటులోకి తీసుకు వచ్చినట్లైతే ఈ ఫీ రీఇంబర్స్‌మెంట్ అంశమే తెర మీదకు వచ్చేది కాదు. దాన్ని ప్రక్కన పెట్టేశారు. రాష్ట్రంలో 1,740 జూనియర్ కాలేజీలుంటే వాటిలో నారాయణ, చైతన్య లాంటి 85 కార్పొరేట్ కాలేజీల్లో 3 లక్షల మంది పైగా చదువుతున్నారు. 1,660 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదివేది 4 లక్షల 50 వేల మంది మాత్రమే. అంటే దీన్ని బట్టి ఈ విద్యా విధానం క్రమేణా కార్పొరేట్ చెప్పు చేతుల్లోకి వెళుతోంది, దాన్ని విముక్తి చేయాల్సిన అవసరం ఉంది. దాన్ని విస్మరించినట్లైతే సమైఖ్య రాష్ట్రంలో ఏ కార్పొరేట్ విద్య మీదైతే పోరాటం చేశామో దానికి అర్థం లేకుండా పోతుంది. ప్రభుత్వ విద్యా సంస్థలను పటిష్టం చేయండి. నేను నా నియోజక వర్గంలో ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లినప్పుడు చెబుతుంటాను ప్రభుత్వ పాఠశాలల్లో చదివితే విద్య రాదని పై చదువులకు వెళ్ల లేమని ప్రయోజకులు కాలేమని ఉన్న భావన నుంచి విముక్తి కావాలి. Abdhul Kalam – He started his Career as a News Paper Boy. పేదరికంలో పుట్టి, సైకిల్ మీద పేపర్లు అమ్ముకునే వ్యక్తి ఈ ప్రపంచంలో ఒక గొప్ప అణు శాస్త్రవేత్తగా భారత రాష్ట్రపతిగా మారాడంటే అలాంటి వ్యక్తిని ఇన్స్‌పిరేషన్‌గా తీసుకోండి. ఒకప్పుడు ఛాయ్ అమ్ముకునే నరేంద్ర మోది గారు దేశానికి ప్రధాని కావడమే కాకుండా ప్రపంచానికి మార్గదర్శకంగా ఉన్నారు, వారిని ఇన్స్‌పిరేషన్‌గా తీసుకోవాలి. మన మధ్య ఉన్న ముత్యాల రాజు ఒక తెలుగు వాడు. ఎక్కడో చేపలు పట్టే కుటుంబంలో పుట్టి, హైదరాబాద్‌లో చదువుకొని ఐ.ఎ.ఎస్. టాపర్‌గా వచ్చాడు. ప్రైవేట్ స్కూల్లోనో, కాన్వెంట్ స్కూల్లోనో, ఒలంపియాడ్ స్కూల్లోనో, ఇంటర్నేషనల్ స్కూల్లోనో చదువుకుంటే మీకు కమ్యూనికేషన్ స్కిల్స్ పెరుగుతుండ వచ్చు, కానీ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్నా మీకు మంచి భవిష్యత్ ఉంటుంది.

**MADAM DEPUTY SPEAKER:-** Please conclude. I am requesting you to please conclude.

**డా.కె. లక్ష్మణ్:-** 5 నిమిషాలు మేడమ్, సబ్జెక్టు మాట్లాడుతున్నాను. సబ్జెక్టు కాకుండా వేరే మాట్లాడితే మీరు అడగండి. మాట్లాడ్డానికి అవకాశం ఇవ్వకపోతే ఎలా. సబ్జెక్టు డీవియేట్ కావడం లేదు. మీకు కూడా కొంచెం ఓపిక ఉండాలి మేడమ్.

**మేడమ్ డిప్యూటి స్పీకర్: –** లక్ష్మణ్ గారు 16 నిమిషాలు ఇచ్చాను. 10 నిమిషాలే కేటాయించినా మీకు 16 నిమిషాలు ఇచ్చాను. ప్లీజ్ కన్‌క్లూడ్ చేయండి.

**శ్రీ టి.హరీష్ రావు:-** మీరు ప్రొఫెసర్, మీకు చాలా కన్సర్న్‌డ్ ఉంది. షార్ట్ డిస్కషన్ 2 గంటల్లో కంప్లీట్ చేస్తే మంత్రి గారు క్లారిఫికేషన్ ఇవ్వాలి. కౌన్సిల్లో కూడా సభ్యులు ఎదురు చూస్తున్నారు మంత్రిగారు అక్కడకు వెళ్లి సమాధానం చెప్పాలి. ఏమన్నా ఉంటే సూటిగా చెప్పండి. మీరు 5గురు సభ్యులున్నా వారు అర్థం చేసుకొని ఇప్పటికే ఎక్కువ సమయం ఇచ్చారు. కానీ మనం ఛైర్‌ను పట్టుకొని పదే పదే అలా అనడం తగదు. దయచేసి కన్‌క్లూడ్ చేయండి.

**డా.కె. లక్ష్మణ్: –** అధ్యక్షా, చర్చ జరగాలి. చర్చకు సమాధానం రావాలి. ఏదో వచ్చాము ఉపన్యాసం ఇచ్చామంటే సరిపోదు. ప్రతిపక్ష పార్టీ బాధ్యతను నిర్వహించాలి. పోలీస్ వాళ్లను పెట్టి ప్రభుత్వం విజిలెన్స్ కమిటీలు వేసి సాధించింది ఏమిటని అడుగుతున్నాను. విజిలెన్స్ రిపోర్ట్‌ను దయచేసి ప్రభుత్వం బయట పెట్టాలి. ఏ కాలేజ్‌లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదు, ఏ కాలేజ్‌లో ఫ్యాకల్టీ లేదు , ఏకాలేజ్‌లో గైడ్ లైన్స్‌ను పూర్తిగా వదిలేశారు. ప్రైవేట్ కాలేజ్‌లకు ఒక పారామీటర్, ప్రభుత్వ కాలేజ్‌లకు ఒక పారామీటర్ ఉంటుందా అని అడుగుతున్నాను. ఉస్మానియా యూనివర్సిటీలో 60 శాతం అధ్యాపకులు లేరు. దానికి ప్రభుత్వం బాధ్యత వహించాలి. జగదీష్ రెడ్డి గారు ఒక మంత్రి ఇది వారి బాధ్యత కూడా అవుతుంది. అధ్యాపకులు లేరని, నాణ్యమైన విద్య లేదని ప్రైవేట్ కాలేజీల మీద చర్య తీసుకుంటున్నప్పుడు అధ్యాపకులు లేని ఉస్మానియా,

కాకతీయల మీద ఎందుకు చర్చ తీసుకోవడం లేదు. తెలంగాణ రావడానికి ఏ కాకతీయ, ఉస్మానియా అయితే దోహదపడ్డాయో అక్కడ ఉద్యోగాల ఖాళీలున్నాయి, వెంటనే భర్తీ చేయండి. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి అంటే గర్వకారణంగా ఉండేది కానీ ఈ రోజు ఆ గర్వమంతా నిర్వీర్యమైపోయింది. ఉస్మానియా యూనివర్సిటీ వంద సంవత్సరాల సెలబ్రేషన్స్‌ను ఏప్రిల్లో జరుపుకుంటున్నాము. కానీ 60 శాతం ప్రొఫెసర్స్ లేరు.

12.50 మ. నాణ్యమైన విద్యను ఉస్మానియా యూనివర్శిటీ ద్వారా అందించాలంటే, ప్రొఫెసర్స్, లెక్చరర్స్, రీడర్స్ అవసరం లేదా? గ్రామీణ ప్రాంతం నుండి విద్యార్థులు వచ్చి తెలంగాణ యూనివర్శిటీలో చదువుతున్నారు. అక్కడ 200 పోస్టులకు గాను కేవలం 12 పోస్టులే భర్తీ అయ్యాయి. ఇలా అయితే ఏ విధంగా విద్య అందుతుంది? విద్యార్థులు ఉన్నత విద్యను ఏ విధంగా అందుకోవాలి, వారు ఎట్లా ప్రయోజకులు అవ్వాలి? విద్యార్థులు పీ.జీ. కోసం, ఎం.ఎస్. కోసం అమెరికాకు వెళ్తే సంతోషపడతాము. అమెరికాలో ఫస్ట్ జనరేషన్ వారంతా ఆంధ్రా ప్రాంతానికి చెందిన వారే ఉన్నారు. ఇప్పుడు, సెకెండ్, థర్డ్ జనరేషన్ విద్యార్థులకు బయటకు వెళ్లి చదవడానికి అవకాశం వస్తే మీరు ఫీజ్ రీయింబర్స్‌మెంట్‌ను అందించకపోవడం వల్ల వాళ్లు చదువులు మానేసే పరిస్థితి ఏర్పడింది. విద్యావిధానంలో చాలా మార్పులు రావాలి. ఎం.సెట్ కండక్ట్ చేశారు.

విద్య పట్ల ఎందుకు ఇంత నిర్లక్ష్యం అధ్యక్షా? ఎంసెట్ పరీక్షను సక్రమంగా నిర్వహించలేకపోయారు. మంగళసూత్రం లేదని ఒక మహిళను ఎంసెట్ పరీక్ష రాయనివ్వకుండా చేశారు. ఇదేం పద్ధతి? రీయింబర్స్‌మెంట్‌కి సంబంధించి, ముఖ్యమంత్రి గారు ఏప్రిల్ నుండి జీరో డౌన్ చేస్తామని అన్నారు. ఆ విషయమై ఈ సభలో హామీ ఇవ్వాలి. విద్యార్థులు ఆశతో ఎదురుచూస్తున్నారు. విద్య పూర్తయిన విద్యార్థులకు సర్టిఫికేట్లు రావడం లేదు. విద్య పూర్తికావలసిన వారు చదువుకోలేకపోతున్నారు. చదువుకోడానికి ఉన్న ఉళ్లలో ఎకరాల భూమిని అమ్ముకొని ఇక్కడకి వస్తున్నారు. తల్లిదండ్రులకు వారు భారంగా మారుతున్నారు. రీయింబర్స్‌మెంట్‌కి సంబంధించి జీరో డౌన్ చేస్తానన్న విషయం గురించి స్పష్టంగా చెప్పాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ ఏ. రేవంత్ రెడ్డి (కొడంగల్):-** అధ్యక్షా, ఫీజ్ రీయింబర్స్‌మెంట్‌కి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం చర్చ చేపట్టిన సందర్భంలో, ప్రభుత్వం ఈ సమస్యకు ఒక పరిష్కారాన్ని చూపించి ఆదర్శంగా నిలబడుతుందని ఆశించాము. ప్రధానంగా పేద దళితుల, గిరిజనుల కష్టాలు, కన్నీళ్ల గురించి బాగా తెలిసిన పెద్దలు సంబంధిత శాఖకు మంత్రిగా ఉన్నారు. వాళ్ల దుఃఖాన్ని, బాధని అర్థం చేసుకొని సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తారని మేము భావించాము. దురదృష్టం, ఈ సభ కాని, మంత్రి గారు గాని, ప్రభుత్వం గాని ఈ సమస్యకు పరిష్కారం చూపకపోగా ఇంకా కొన్ని కొత్త సమస్యలకు తెరతీసినట్లుగా ప్రభుత్వ స్టేట్‌మెంట్ ఉంది. రాష్ట్రప్రభుత్వం ఈ పథకాన్ని సంక్షేమ పథకం కింద చూపించవలసిన అవసరం లేదు. ఈ పథకం దేశ భవిష్యత్‌కు పెట్టుబడి. ప్రపంచ దేశాలలో అత్యధికంగా యాభై రెండు శాతం యువత అనే సంపదను కలిగిన దేశం భారతదేశం అధ్యక్షా. ఈ యువతను విద్యలో, వైద్యంలో నిష్ణాతులను చేసి ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసి, ప్రపంచ దేశాల అవసరాలను తీర్చవచ్చు. అలాంటి సత్తా మన రాష్ట్రానికి, మన దేశానికి ఉన్నప్పుడు ఆ విద్యకు పెట్టే పెట్టుబడిని ప్రభుత్వం సంక్షేమ పథకంగా చూడడమే దురదృష్టకరం. భవిష్యత్‌లో ప్రపంచ దేశాలకు ఆదర్శంగా ఉండే విధంగా విద్యావిధానం ఉండాలి. ఆ రకంగా ప్రభుత్వం పరిగణించాలి. మన రాష్ట్రానికి వస్తే, దాదాపుగా 14 లక్షల 50 వేల మంది విద్యార్థులు ఫీజ్ రీయింబర్స్‌మెంట్ పథకం మీద ఆధారపడి ఉన్నారు. ప్రభుత్వం చెప్పిన లెక్కల ప్రకారం 6,843 విద్యాసంస్థలు దీని మీద ఆధారపడి ఉన్నాయి. రాష్ట్రప్రభుత్వానికి కార్పొరేట్ విద్యను అందించే శ్రీచైతన్య, నారాయణ, వెలాసిటీ విద్యాసంస్థలు లక్షల్లో ఫీజులు దోచుకుంటున్నాయని ఏదైతే ప్రభుత్వం ఆరోపణ చేసిందో, ఆ కళాశాలలన్నీ కలిపి 150 కూడా ఉండవు అధ్యక్షా. ఉస్మానియా, జే.ఎన్.టీ.యూ. యూనివర్శిటీలో చదువుకున్న యువకులు, తాము ఉద్యోగాలు చెయ్యలేక, స్వయంగా పేద విద్యార్థులకు విద్యను బోధించడం ద్వారా ఆదర్శంగా నిలుస్తామని, పేదవిద్యార్థులకు చదువు చెప్పి, కళాశాలల అనుమతి తీసుకొని ఫీజ్ రీయింబర్స్‌మెంట్ కారణంగా పేదలను తమ కళాశాలల్లో చేర్చుకున్నారు. తాము ఉద్యోగాలు చేసే బదులు తామే నలుగురికి ఉద్యోగాలు కల్పించి విద్యను బోధించడం ద్వారా రాష్ట్రాన్ని బలోపేతం చేయడానికి ఎవరైతే ఆనాడు తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారో, ఎవరైతే ప్రైవేట్ కళాశాలల యజమానులు తమ బస్సులలో డీజిల్ పోసి, భోజనాలు పెట్టి లక్షలాది విద్యార్థులను తెలంగాణ ఉద్యమంలో తిప్పారో, వారే కళాశాలల యజమానులుగా ఉన్నారు. పూర్వపు ఉస్మానియా యూనివర్శిటీ విద్యార్థులవే ఎక్కువ కళాశాలలు ఉన్నాయి. ఫీజ్ రీయింబర్స్‌మెంట్‌కి సంబంధించి వాళ్లకు నిధులు

విడుదల చేయకపోవడం వల్ల , జీతభత్యాలు చెల్లించకపోవడం వల్ల, స్టాఫ్ లేకపోవడం వల్ల ఈనాడు ఆ కళాశాలలు మూతపడే పరిస్థితికి వచ్చాయి. మీరు ఈ పథకాన్ని అమలుచేయదలచుకున్నారా? అమలు చేయాలని ప్రభుత్వం పట్టుదలతో ఉంటే, రీయింబర్స్‌మెంట్‌కి సంబంధించి ప్రతి పైసా చెల్లించండి. ఇది వృథా పథకమని ప్రభుత్వం భావిస్తే ఆ విషయాన్నే ప్రజలకు చెప్పండి. యస్, మేము ఈ పథకాన్ని రద్దు చేస్తున్నాము, ఈ పథకానికి ఒక్క రూపాయి కూడా భవిష్యత్తులో ఇవ్వము అని చెప్పండి. చదువుకునే వాళ్లు సొంతంగా ఫీజులు కట్టుకొని చదువుకోండని చెప్పండి. కేజీ టు పీజి ఉచిత నిర్బంత ప్రాథమిక విద్య అని చెప్పారు. బడికి వెళ్లని పిల్లలు పశువులను కాస్తుంటే, ప్రతి ఎస్.ఐ. ప్రతి మండలంలో తిరిగి పిల్లల్ని పట్టుకొచ్చి స్కూళ్లలో చేర్పించే బాధ్యతను వారికి అప్పజెప్పామని ముఖ్యమంత్రి గారు ఇదే సభలో చెప్పారు. కేజీ టు పీజి ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యకు సంబంధించి అన్ని వసతులు ఏర్పాటు చేసి వారికి చదువుకోడానికి అవకాశాలు కల్పించాలంటే చాలా సంవత్సరాలు పడుతుంది. కాబట్టి కేజీ టు పీజి ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యను ప్రభుత్వం అందించే వరకూ ఈ పథకాన్ని కొనసాగించాలి, ప్రతి రూపాయి ప్రభుత్వం చెల్లించాలి. అదే విధంగా 2014-15 లో లక్షకోట్ల బడ్జెట్‌ను, 2015-16 లో లక్షా పదిహేను వేల కోట్ల రూపాయల బడ్జెట్‌ను, 2016-17 లో లక్షా ముప్పై వేల కోట్ల రూపాయల బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. దాదాపు మూడు లక్షల నలభై అయిదు వేల కోట్ల రూపాయల బడ్జెట్‌ను ప్రవేశపెట్టినప్పుడు, ప్రభుత్వం రూ. 4400 కోట్లను ఫీజ్ రీయింబర్స్‌మెంట్ బకాయిలను క్రింద ఎందుకు చెల్లించలేకపోతుందో తెలంగాణ విద్యార్థులకు సమాధానం చెప్పాలి. సమైఖ్య రాష్ట్రంలో ప్రారంభించబడిన ఫీజ్ రీయింబర్స్‌మెంట్ పథకం మాకు గుదిబండగా మారిందని ప్రభుత్వం చెప్పింది. 2011 నుండి ఉన్న ఇరిగేషన్ కాంట్రాక్ట్స్ పనులకు, 2013 లో కిరణ్‌కుమార్ రెడ్డి గారి కమిటీ నియమించి జీఓ నెం. 13 జారీ చేసి, వెనుకాల చేసిన పనులకు డబ్బు చెల్లించమన్నారు. ఆ విధంగా పది వేల కోట్ల రూపాయలు గతంలో చేసిన పనులకు ప్రభుత్వం బిల్లులు చెల్లించినప్పుడు, ఈ ప్రభుత్వం ఎందుకు ఫీజ్ రీయింబర్స్‌మెంట్‌కి బిల్లులు చెల్లించదని అడుగుతున్నాను. ఇప్పటివరకూ ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడం వల్ల 103 సాంకేతిక కళాశాలలు మూతపడ్డాయి. వాసవి, సీబీఐటి వంటి కళాశాలలు, ఉస్మానియా యూనివర్శిటీతో పోటీపడి విద్యార్థులకు చదువులు చెప్పాయి. దేశ, రాష్ట్ర స్థాయిలో ప్రతిష్ట కలిగిన కళాశాలలు అవి. 1981 లో వాసవి కళాశాలను ఏర్పాటు చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బిల్లులు చెల్లించకపోవడం వల్ల వాసవి కళాశాల యాజమాన్యం, మేము కళాశాలను క్లోజ్ చేసుకుంటున్నాము, మాకు అనుమతినివ్వండని ప్రభుత్వానికి లెటర్ రాసారు. లక్షలాది మంది విద్యార్థులను తయారు చేసిన వాసవి కళాశాల, ప్రభుత్వం ఫీజ్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు చెల్లించకపోవడం వల్ల మేము కళాశాలను మూసేసుకుంటున్నాము, మాకు అనుమతినివ్వండని ప్రభుత్వానికి లేఖ రాసారు.

**1.00 మ.** ఈనాటి ప్రభుత్వానికి నేను సూచన చేస్తున్నాను. కళాశాలల్లో వసతులు లేవు, సరైన ఫ్యాకల్టీ లేరు కాబట్టి ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వడం లేదని చెబుతున్నారు. సి.బి.ఐ., వాసవి, డక్కన్ కళాశాల వంటి ఇంకా ఇతర కళాశాలల్లో వంద శాతం అన్ని వసతులు ఉన్నప్పటికీ ఈ ప్రభుత్వం ఎందుకు ఫీజు రీయింబర్స్‌మెంటు విడుదల చేయడం లేదు? తప్పు చేసిన కళాశాలలను, యజమానులను శిక్షించండి. రెవిన్యూ రికవరీ యాక్టు కింద మీరు రాబట్టండి. కానీ నిజాయితీగా పనిచేస్తున్న కళాశాలల యజమానులకు మీరెందుకు ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించడం లేదు? తక్షణమే ఆ అంశాన్ని ప్రభుత్వం పరిగణనలోనికి తీసుకొని వారికి వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాల్సిందిగా కోరుకుంటున్నాను.

అదే విధంగా తెలంగాణ గ్రామీణ ప్రాంతాలలో ఉండే యువకులు ట్రిపుల్ ఐ.టి చదువుకోవడానికి 2008లో మూడు కళాశాలలను ప్రారంభించారు. అవి (1) బాసర, (2) ఇడుపులపాయ (3) నూజివీడు.

**మేడమ్ డెప్యూటీ స్పీకర్:-** రేవంత్‌రెడ్డి గారూ, ఇంకా గౌరవసభ్యులు చాలా మంది మాట్లాడాలి. ఆ తరువాత మంత్రిగారు సమాధానం చెప్పాలి. కాబట్టి ఒక నిమిషంలో కంక్లూడ్ చేయండి.

**శ్రీ ఏ. రేవంత్ రెడ్డి:-** ఓ.కె మేడమ్. తెలంగాణ మారుమూల ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ఈనాడు ట్రిపుల్ ఐ.టికి సెలక్ట్ అయి ఇడుపులపాయ, నూజివీడులో చదువుకుంటున్న విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంటును చెల్లించడం లేదు. ఇప్పుడు బాసర ట్రిపుల్ ఐ.టిలో అడ్మీషన్లు దొరక్క ఇతర ప్రాంతాలకు వెళ్లి చదువుకుంటున్న తెలంగాణ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంటు చెల్లించాల్సిన బాధ్యత ఈ రాష్ట్ర ప్రభుత్వం మీద ఉన్నది. ఆ రాష్ట్రంలో సీట్లు పొందిన మన మెరిట్ విద్యార్థులకు ఫీజు చెల్లించనందున వారు చదువుకోలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

అదే విధంగా హైదరాబాదు పబ్లిక్ స్కూలు అంటే ఒకప్పుడు నవాబులు, దొరలు, జమీందారులు మరియు అధికారుల పిల్లలు చదువుకునే హైదరాబాదు పబ్లిక్ స్కూల్‌లో దళితులకు, వెనుకబడిన వర్గాలకు కూడా పర్సంటేజీనిచ్చి అడ్మీషన్లు ఇస్తున్నారు. ఈనాడు ఈ ప్రభుత్వం 15 శాతం మాత్రమే దళిత విద్యార్థులకు HPSలో ఫీజు రీయింబర్స్‌మెంటు చేస్తాము. మిగతా విద్యార్థులకు చెల్లించమని చెప్పడం ద్వారా వందల మంది దళిత బిడ్డలు హైదరాబాదు పబ్లిక్ స్కూల్లో చదుతున్న వారు రోడ్లమీద పడ్డారు. సుమారు రూ.2వేల కోట్లు కేటాయిస్తే HPSలో చదువుకునే దళిత విద్యార్థులందరికీ ఫీజులు చెల్లించొచ్చు. HPSలో దళితుల బిడ్డలు చదువుకోకూడదని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నదా అని అడుగుతున్నాను.అంతే కాకుండా వారి ఫీజులు ఎందుకు చెల్లించలేదనేది మంత్రిగారు సమాధానం చెప్పాలి.

అసలు ఈ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంటు పథకాన్ని కొనసాగిస్తుందా లేదా అనేది స్పష్టం చేయాలి. ఒకవేళ కొనసాగిస్తే వందశాతం ఈ జనవరి వరకు రూ.4 వేలా 400 కోట్లు బకాయిలున్నాయి. వాటిని ఎప్పటిలోగా చెల్లిస్తారనేది ఈ రాష్ట్ర విద్యార్థులకందరికీ ప్రభుత్వం ఒక స్పష్టతనివ్వాలి. దాటవేత ధోరణి మంచిది కాదు. ఎక్కడైనా కళాశాలల్లో వసతులు లేకపోతే ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు తీసుకోండి. ఉస్మానియా యునివర్సిటీలో 152 ప్రొఫెసర్ పోస్టులుంటే ఇద్దరు ప్రొఫెసర్లు మాత్రమే ఉన్నారు. కాకతీయ యూనివర్సిటీలో 54 ప్రొఫెసర్ పోస్టులుంటే ఒకడే ప్రొఫెసర్ ఉన్నాడు. ........

(ఈ దశలో మైక్ కట్ అయింది)

**మేడమ్ డెప్యూటీ స్పీకర్:–** రేవంత్ రెడ్డి గారూ దయచేసి కూర్చోండి. అక్బరుద్దీన్ ఓవైసీ గారూ.

**SRI AKBARUDDIN OWAISI (Chabdrayanagutta):-** Madam Deputy Speaker, I stand here to have my participation in an important subject of Fees Reimbursement Scheme and Scholarship to the students. There are two aspects which we need to discuss. One is hardship being faced by the students because of non-payment of scholarship and fees reimbursement in time and the other is the Institutes and Colleges which are facing hardship and problems because of fees not being received by them in time.

Firstly, I begin with strong protest on the Statement issued by the Hon'ble Minister on behalf of the Government. The reason for my protest is that though this is a very important subject, some other subjects like Harita Haram, Fisheries etc., were given priority and taken up first for discussion in the House. I am not disputing that all those subjects are not important. We all know that this is very important subject. This subject is dealing with SCs, STs, Minorities, BCs, EBCs and Disabled. When I see the Statement, I am surprised to see that only a few sentences have been mentioned. I request the Ho'ble Minister to be graceful for the House to know the details of the Fees Reimbursement and Scholarship dues which are there in all these Departments viz., SCs, STs, Minorities, BCs, EBCs and Disabled. The Statement has not given the total details.

We are now discussing on the fate of 14.00 lakh students. I am hearing from the Opposition Benches criticising the Government. Many Members have spoken that the Telangana Government is not much serious about clearing dues. Telangana Government till last year was busy clearing the carried over dues of the then Andhra Pradesh. If I have to go into details, they are really surprising. When Telangana came into emergence in 2014 what was due towards Scholarships and Fees Reimbursement was Rs.1,276.00 crores. The dues of 2011-12 which were un-cleared by the Congress Government in the then Andhra Pradesh was Rs.1,407.62 crores. In 2012-13 the dues inherited to the Telangana were Rs.1,515.00 crores and in 2013-14 the dues were Rs.1889.00 crores. If we have to calculate all these dues, they would come to more than Rs.5,000.00 crores which the Telangana Government has to clear now. This needs to be remembered. This is where the policy had gone wrong. This is where the then Andhra Pradesh Government has done a mistake. None can deny this. If we see the Statement, the demand in the year 2013-14 was Rs.2,000.00 crores. In 2014-15 financial year the demand was Rs.2,200.00 crores. The total requirement of 2014-15 was Rs.4200.00 crores. The Government has released Rs.1400.00

crores and the balance amount to be paid was Rs.2800.00 crores. In 2015-16 the demand was Rs.2100.00 crores. The total amount payable for 2015-16 is Rs.4900.00 crores. In 2015-16 the Government released Rs.2,000.00 crores. In 2016-17 Financial year, the demand was Rs.2,100.00 crores. The total amount payable for 2016-17 is Rs.5,000.00 cores. In 2016-17 financial year, the Government released Rs.1,400.00 crores and the balance to be paid is Rs.2,600.00 crores.

1.10 మ. Madam Deputy Speaker, I would like to say that the Telangana Government have paid thousands of crores of rupees towards scholarships and fees reimbursement. There is no question of doubt about it. They have paid more than Rs. 3,800 crores, almost Rs. 4,000 crores. But, the amount of arrears also needs to be paid. This is very important. When we talk and criticise the Government we also need to understand that if the Government wants to do anything first they will have to clear off the old dues which have been inherited by this Government because of the mis-management of the then Government of erstwhile Government of Andhra Pradesh ruled by the Congress Party.

At the same time, when I come to the Minorities Welfare Department the demand for 2015-16 is Rs. 290 crores. The Budget releases are Rs. 300 crores. Till now, the amount released is Rs. 165 crores. The amount to be paid is Rs. 135 crores. In 2016-17 the financial demand is Rs. 200 crores. Madam, in 2016-17 the registered students were very meager due to closing down of 140 engineering colleges during the 2016-17 academic year. We are all talking about closure of the colleges. But, at the same time, there is another side. Another story is that today, these many colleges were mis-managed and they indulged in corrupt practices. Not all colleges but a few colleges. Why those colleges are forced to be closed down? They did not have the faculty and they did not have the infrastructure. But, the sad part of it is that the colleges which had faculty and which had infrastructure bore the brunt of non-payment of the scholarships. Because of it many colleges are getting closed.

Madam Deputy Speaker, to go further ahead from these details it is apparent that in 2013-14 Rs. 2,167 crores were disbursed to 14,00,044 students towards MTF and RTF. In 2014-15 Rs. 2,216 crores were disbursed to 13, 00,848 students. In 2015-16 only Rs. 984 crores were released. Why? This the question mark. The Hon'ble Chief Minister Saab has been generous. Sir, you have been kind enough in releasing Rs. 2,167 crores once and again Rs. 2,266 crores. Why only Rs. 984 crores have not been released? It is the question mark. I would like to recall and I remember that in this august House in the Budget Session the Hon'ble Chief Minister Saab had gone on record and given assurance to this august House saying that the RTF would be cleared in the same year. The Hon'ble Chief Minister Saab also said that with regard to MTF they were going to clear quarterly. But, as of now, we require almost Rs. 5,000 crores to clear the backlog of last year and the present year. We need to release this amount because the students are suffering. It is very important thing now.

In the current financial year of 2016-17 about 12, 97,000 applications are received but not a single rupee has been released. The verification of applications is going on. The Budget allocation is Rs. 2,935 crores plus the dues are Rs. 1,400 crores for MTF and RTF for SCs, STs, Minorities, B.Cs and the disabled. The applications include Rs. 590 crores for S.Cs, Rs. 304 crores for S.Ts, Rs. 1,096 crores for B.Cs, Rs. 335 crores for Minorities, Rs. 55 crores for EBCs and Rs. 1 crore for disabled. What I would like to know from the Hon'ble Minister is what are the budgetary releases made so far during the nine months of the current financial year for MTF and RTF for S.Cs, S.Ts, B.Cs, Minorities, EBCs and the disabled. It may be recalled that the Government has enhanced the revenue ceiling fixed for the welfare schemes, scholarships and fees reimbursement to Rs. 1.5 lakh in rural areas and Rs. 2 lakhs in urban areas. Earlier for pre-matric and post-matric scholarships the income ceiling fixed by the State Government was only

one lakh rupees. On account of enhancement of income ceiling more number of students have to be covered under RTF and MTF. But, the fact is that the number of students in respect of S.Cs, S.Ts, Minorities, EBCs and the disabled are coming down. I would like to know why the number is coming down. What are the reasons? This is the question which needs to be answered. At the same time, Madam, except Degree Colleges a number of professional colleges are coming down and they include MBA, MCA, B.Ed, D.Ed, Law, Pharmacy, Medicine and B.Tech. Even a number of Junior Colleges have come down. Why so many Junior Colleges have come down? I can understand if Engineering Colleges have come down. Of course, a Committee was constituted to look into the deficiencies of the Engineering Colleges. Fine. It is good. But, why the Junior Colleges are coming down? This is the question. Not only the Junior Colleges are coming down but the schools are also coming down. This we need to know. What are the measures we are going to take in this connection? Either the colleges are closed down or denied affiliation and permission for the concerned authorities including the Universities, regulatory bodies, AICT etc.

Madam Deputy Speaker, another problem is that the scholarships and fees reimbursement are sanctioned only when the student applications are enrolled in colleges which are registered under E Pass. There are a large number of colleges which are not confirmed despite registering them. The Hon'ble Minister needs to give answer to this. Why are they not registered in spite of getting enrolled? What is happening? For eg., when a student takes admission in one college thinking that he is economically backward and belonging to SC or ST or BC or disabled and even though that college is enrolled he is not registered in E Pass and thereby the poor student is suffering there. Who is going to pay his fees? Why they have not obtained enrollment? Also, they are not registering the colleges. I would like to know what are the norms. I would like to know what are the norms for putting the colleges under E Pass for allotment of scholarship and fees reimbursement to the students which are enrolled.

Madam, I come to Minority students. It is very important. The post-matric scholarships were introduced for Minorities in 1997-98. I would like to say and I would like to go on record and say that every political leader or every leader feels and take pride in any issue which he has a successful political career achieved. I would like to say that the achievement of my political carrier is I was successful in getting fees reimbursement and scholarships for the minority students given by the late Dr. Y.S. Rajasekhara Reddy. He was generous enough. He had given scholarships and fees reimbursement to the Muslim students. It is a very big achievement for me and my party. That has been continued till now. Because of that many poor students are pursuing higher studies. They are educating themselves. When an order was given the minority students would have to be treated on par with S.Cs and S.Ts. The question arises is that only B.C – E minority students are treated on par with S.Cs and S.Ts. Why all the minority students are not treated on par with S.Cs and S.Ts? With regard to pre-matric scholarships and post-matric scholarships the Hon'ble Chief Minister Saab went on record and said during the Budget Session in this House and gave assurance also that whatever left-over students for pre-matric or post-matric scholarships were there they would be covered.

میٹرک سے پہلے جو رہیں گے دسویں جماعت سے پہلے جو رہیں گے ان کو پانچ ہزار روپے دیئے گا سی ایم صاحب نے اس ایوان میں
وعدہ کیا تھا وہ وعدہ آج تک بھی وفا نہیں ہو سکا۔

I would like to give a few details about minorities.

**MADAM DEPUTY SPEAKER:&** Please conclude.

**SRI AKBARUDDIN OWAISI: -** I conclude by giving a few facts and details with regard to minorities. The Minorities Welfare Department under RTI Act sought information. During 2016-17 Budget the total applications

received are 1, 22,516. The applications verified are 1, 14,337 and pending for disbursement are 2,137. With regard to scholarships under RTF and MTF the sanctioned students are 1, 12,200. The amount required for scholarships is as follows.

1.20 మ. During 2016-17 financial year there is a demand for Rs.105.45 crores under Reimbursement of Tuition Fee and Rs.24.55 crores under M.T.F., in respect of verified applications. Sir, the total budget requirement is very less and very meager. In spite of that, the budget has not been released so far. Through you, I request the Government to kindly look into the issue of minorities because the amount is available with the Department. But due to non operation of nodal agencies, the payments of arrears for the year 2013-14 are not yet released by the Minorities Welfare Department.

During 2016-17 Financial Year, the Minorities Welfare Department has released nearly Rs.21.00 under Reimbursement of Tuition Fee and Rs.47.79 crores under R.T.F. The concerned district authorities and D.M.W.Os., have to submit their proposals and withdraw the scholarship amounts from October, 2016 onwards. During the last three months not a single rupee has not been drawn by the district authorities in the thirty one districts of Telangana State. When the Government is committed, sincere and helping the minorities, why the officials are not performing their duties? I am raising this question again and again because the Government is getting bad name because of non-functioning of the officials. The people are questioning me for not taking up the issue with the Government.

Sir, previously there were ten districts and the Government has now increased the number of districts to thirty one. In most of the districts D.M.W.Os., are not yet appointed. I would also like to state that so many district offices have not yet been set up so far. Further, there is acute shortage of staff in Minorities Welfare Department. The Hon'ble Chief Minister was kind enough to give an assurance during the budget session.

اکبر صاحب! آپ کی بات صحیح ہے۔ محکمہ اقلیتی بہبود میں لوگوں کی ضرورت ہے۔ ہم کریں گے، لیکن وہ چیز بھی آج تک نہیں ہوئی۔ یہ لوگ صرف retired officials کو appoint کرتے ہیں، صرف وہ retired ہو جاتے ہیں جو کسی کام کے نہیں رہتے۔

Why don't you get young blood, energetic people and the people who would give good performance in the Minorities Welfare Department?

I had already spoken about the e-PASS system in Minorities Welfare Department. So many technical problems are occurring due to lack of experts in the staff. The people are not able to get access to the website during the last three months and the Department is not responding properly to the number of complaints lodged by the people. In this connection, I would request the Government to allocate one dedicated Software Programme person exclusively for Minorities Welfare Department Schemes. In the absence of which the Department is unable to release the funds even though the Government has allocated the budget for the Department. I am bringing this to the notice of the Government because there are only three months left for disbursement of scholarships and fee reimbursement during the current financial year.

MADAM DEPUTY SPEAKER:- Please conclude.

**SRI AKBARUDDIN OWAISI:-** Hon'ble Chief Minister Saheb is sitting here and that is why I am requesting for some more time.

**MADAM DEPUTY SPEAKER:-** I had already given you twenty minutes.

**SRI AKBARUDDIN OWAISI:-** I am thankful for it madam. I would also like to give the details of overseas scholarships. I am very thankful to the Hon'ble Chief Minister for kindly giving scholarships and financial assistance to the overseas students based on our M.I.M., Party's demand.

اب کیا ہوا میڈم؟ Overseas students کو ہم دیکھتے ہیں کہ پچھلے سال کے پیسے دے دئے گئے۔ نئی درخواستیں آتی ہیں لیکن آج تک بھی ان درخواستوں کے پیسے نہیں دئے گئے ہیں جس کی وجہ سے overseas students بہت پریشان ہیں، ان کی تعلیمات ہیں، لیکن وقت نہیں ہے، میں نہیں دے رہا ہوں۔ لیکن میڈم آخر میں ایک اور بات یاد دلاؤں گا کہ۔۔۔۔

The Hon’ble Chief Minister was kind enough.

انہوں نے کہا کہ اکبر صاحب، بالکل صحیح ہے۔ مسلمان بچوں کو بھی Civil Services میں جانا چاہئے۔ ہم ان کو بھی ٹریننگ دیں گے۔ میڈم، آج تک بھی پچھلے سال کی کوچنگ بچوں کی نہیں ہوئی ہے، اور اس سال کے لئے بھی ایک institute سے بات کئے، لیکن اب تک agreement نہیں کئے۔ کلاسس شروع ہو چکی ہیں، اور اگر اور دیر ہوگی، تو بچے ابتدائی تعلیم سے محروم ہوں گے۔ یہ کئی باتیں ہیں۔ Pre Matric and Post Matric Scholarships کے بارے میں ہے، میں conclude کرتے ہوئے سی ایم صاحب سے کہوں گا کہ آپ نے مسلمانوں کو تحفظات دینے کا وعدہ کیا ہے۔ ضرور، ہمیں امید ہے کہ آپ ضرور مسلمانوں کو تحفظات دینے کے لئے اپنی طرف سے کوشش کریں گے۔ وہ تحفظات جب ملنا ہیں، ملیں گے، لیکن اس وقت تک میں حکومت سے درخواست کروں گا کہ آپ مسلمانوں کے لئے ایسے پروگرامس بنائیے جس کے ذریعہ جتنا استفادہ تحفظات کے ذریعہ ہوتا ہے، اس کے برابر یا اس سے زیادہ فائدہ مسلمان بچوں کو ان پروگرامس سے ہو۔ اور اس کے لئے میں سب سے پہلے کہوں گا کہ برائے مہربانی آپ مسلمان طلباء کو SC and ST students کے برابر treat کیجئے۔ جو جو سہولتیں SCs and STs کو دئے جاتے ہیں، وہ مسلمان طلباء کو بھی دیجئے، SCs and STs کے passing marks جو ہیں وہ اقلیتوں کے لئے بھی کیجئے، اور SCs and STs کی جو age ہے، وہ بھی کیجئے۔ آپ جب تک مسلمانوں کو SCs and STs کے برابر treat نہیں کریں گے، اس وقت تک مسلمان آگے نہیں بڑھے گا۔ یہ بہت اہم باتیں ہیں۔ میں امید کرتا ہوں کہ حکومت ان باتوں پر توجہ دے گی، اور مجھے یقین ہے کہ ریاستی حکومت مسلمانوں کے مسائل کے اوپر کافی سنجیدہ ہے، اور ہر مرتبہ جب بھی ہم جا کر جو بھی مطالبہ کرتے ہیں، حکومت اس کو قبول کرتی رہی ہے، اور ہم یہ بھی سمجھیں گے کہ آپ اس مطالبہ کو بھی قبول کرتے ہوئے ہم مسلم اراکین اسمبلی کو کچھ وقت دیں تو ہم آ کر مسلم مسائل پر آپ سے بات کرنا چاہتے ہیں۔ آپ مسلم مسائل پر بہت عبور رکھتے ہیں، ہمیں معلوم ہے، لیکن اگر آپ ہم کو بھی وقت دیں گے تو ہم بھی ساری تفصیلات رکھیں گے۔ میں امید کروں گا کہ جو جو مسائل میں نے یہاں پر اٹھائے ہیں، حکومت اس پر سنجیدگی سے غور کرے گی اور ساری تفصیلات دے گی۔ شکریہ میڈم۔

**శ్రీ జి. కిషోర్ కుమార్ (తుంగతుర్తి):–** అధ్యక్షా, ఫీజు రీ–ఇంబర్స్‌మెంటుకు సంబంధించి లఘు చర్చలో పాల్గొనే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు. విద్య, విద్యార్థుల ప్రాముఖ్యత తెలిసిన ప్రభుత్వం కాబట్టే, విద్యకు సంబంధించి ప్రభుత్వం ముందుకు సాగుతున్న విషయం మనకు తెలుసు. విద్య లేనిదే విత్తు లేదు, విత్తు లేనిదే వివేకం లేదు, వివేకం లేనిదే ఆలోచన లేదు, ఆలోచన లేకపోతే ఆత్మగౌరవం లేదని విన్నవించిన మహాత్మా జ్యోతిరావ్‌పూలే యొక్క నానుడిని గుండెలో పెట్టుకుని ప్రతి క్షణం ఆ విషయాన్ని గుర్తు తెచ్చుకుని ముందుకు సాగుతున్న ప్రభుత్వం ఇది. ఆ కోణం నుండి చూస్తే ఈ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, విద్యకు ప్రభుత్వం కల్పిస్తున్న విశిష్టత అర్థమవుతుంది. విద్య, విద్యార్థుల యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ, మాజీ ప్రధాని “చర్చిల్” రెండో ప్రపంచ యుద్ధ సమయంలో అవసరమైతే నా మీద బాంబులతో దాడి చేయండి కాని, నా విద్యార్థుల మీద, విద్యా సంస్థల మీద దాడి చేయకండి. మళ్లీ దేశాన్ని పునర్నిర్మించుకున్న శక్తి నా విద్యార్థులకు, విద్యా సంస్థలకు మాత్రమే ఉంటుందని విద్య యొక్క ప్రాముఖ్యతను తెలియజేసే క్రమంలో వారు చెప్పిన మాటలు. 2008 సంవత్సరంలో ప్రభుత్వం ఫీజు రీ–ఇంబర్స్‌మెంట్ అంశాన్ని ప్రారంభించింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సొంతంగా మ్యానిఫెస్టోలో పెట్టిన అంశాలతోబాటు, మ్యానిఫెస్టోలో పెట్టని అంశాలను దృఢ నిశ్చయంతో ముందుకు తీసుకుపోతున్న విషయంలో మంచి కార్యక్రమం గతంలో అమలు పరిస్తే దానిని ఇంకా అద్భుతంగా ముందుకు తీసుకుపోయే అవకాశాన్ని పరిశీలించే ఆ దిశగానే ప్రభుత్వం కొనసాగుతున్న విషయం కనపడుతున్నది. మొదటి సంవత్సరం నుండి ఈ సంవత్సరం వరకు ప్రతి ఏడాది వస్తున్న తేడాను చూస్తే, ఈరోజు వరకు చేసిన చెల్లింపులను గమనిస్తే, ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు పోతుందా లేదా అనేది మనకు అర్థమవుతుంది. గతంలో ఉన్న ప్రభుత్వాలు ఫీజు రీ–ఇంబర్స్‌మెంట్‌ను విద్యార్థుల కోసం కాకుండా కళాశాలల యజమానుల కోసం, దీనిని ఒక అవినీతికి కేంద్రంగా మలుచుకుని వాడుకునే ప్రయత్నం చేశారు తప్పితే నిజంగా విద్యార్థుల కోసం చేసిన సందర్భం కనపడలేదు. ఇప్పటి వరకు జరిగిన చర్చలో ఈరోజు ప్రతిపక్షనాయకులు మాట్లాడుతుంటే ఈ సమస్యను అధిగమించడం కోసం ప్రభుత్వానికి ఏమైనా సలహాలు సూచనలు చేస్తారని వింటే, ప్రభుత్వాన్ని విమర్శించడం పనిగా పెట్టుకుని మాట్లాడారు తప్పితే ఈ సమస్యను అధిగమించడం కోసం ప్రభుత్వానికి ఒక్క సూచన కూడా చేయలేదు. జరిగిన అవినీతిని పక్కదోవ పట్టించే ప్రయత్నం గతంలో జరిగితే దాని మీద చర్యలు తీసుకున్నారు. కోళ్ల ఫారాల షెడ్లలో ఇంజనీరింగ్ కళాశాలలు నిర్వహిస్తున్నారని టాస్క్‌ఫోర్స్ బృందం తనిఖీలో తేలింది. కనీసం ఒక బయో మెట్రిక్ విధానం లేకుండా లక్షల కోట్ల రూపాయలు దుర్వినియోగం చేస్తే ఏ పార్టీలో ఉన్నా సంబంధం లేకుండా చాలా సీరియస్‌గా ముఖ్యమంత్రి గారు వ్యవహరించి ప్రమాణాలను ఉన్నతంగా పాటిస్తున్న కళాశాలలను ముందుకు తీసుకుపోండి మిగతా వాటికి అవసరమైతే రద్దు చేయండని ముందుకు వచ్చిన సందర్భం చూస్తేనే మనం చేసిన అన్ని చర్యల వలన పూర్ ఎడ్యుకేషన్ వస్తుందా, ప్యూర్ ఎడ్యుకేషన్ వస్తుందా అనే విషయాన్ని గమనించాలని లక్ష్మణ్ గారికి తెలియజేస్తున్నాను.

**1.30 మ.** మనం తీసుకున్న చర్యల వల్ల రిచ్ స్టేట్‌లోనైనా పూర్ ఎడ్యుకేషన్ వస్తుందని లక్ష్మణ్ గారు అన్నారు. కాని ప్యూర్ ఎడ్యుకేషన్ కోసం ప్రయత్నం చేస్తున్న క్రమంలో కొన్ని ఒడిదుకులు వస్తున్న మాట వాస్తవమని తెలియజేస్తున్నాను. ఈ రాష్ట్ర ప్రభుత్వం

ఎడ్యుకేషన్‌పై గల స్పష్టతతో డా.బి.ఆర్.అంబేద్కర్ 125 జయంతిని పురస్కరించుకున్న సందర్భంగా 130 గురుకుల పాఠశాలలను ఇచ్చినా, 70 మైనారిటీ కాలేజీలను ఇచ్చినా, రాబోయే సంవత్సరానికి 119 బిసి గురుకుల పాఠశాలలను ఇస్తామని చెప్పిన అంశాల్ని గమనంలోకి తీసుకోవాలని తెలియజేస్తున్నాను.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ నాటికి రూ.1800కోట్ల బకాయిలు ఉన్నట్లు నోట్‌లో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెల్లించినది రూ.4,687.72కోట్లు. గతంలో ప్రతి సంవత్సరంలో గల ఎరియర్స్‌ను గమనిస్తే, ప్రతి సంవత్సరం వెయ్యి కోట్ల రూపాయల బకాయిలు పెండింగ్‌లో ఉంటూనే వచ్చాయని తెలియజేస్తున్నాను. వాటిని తరువాత నెరవేరుస్తూ వచ్చారు. ప్రభుత్వం బడ్జెట్ రిలీజ్ ఆర్డర్ ఇచ్చినప్పటికీ, పెద్ద నోట్ల రద్దు ద్వారా కొద్దిగా ఆలస్యమైన మాట వాస్తవమని నోట్‌లో కూడా తెలిపారు.

దాదాపు 6,843 విద్యా సంస్థలు ఉంటే, కేవలం 20శాతం ప్రభుత్వ, 80శాతం ప్రైవేట్ విద్యా సంస్థలు ఉన్నాయి. విద్యను మొత్తం ప్రైవేటు పరం చేసి, విద్యార్థులను ప్రైవేట్ విద్యా సంస్థలకు వెళ్లే విధంగా చేసి ప్రభుత్వ పాఠశాలలను ఎవరు నిర్వీర్యం చేశారో వంటి విషయాలను మీరు గుర్తుతెచ్చుకోవాలని మనవి చేస్తున్నాను. గౌరవ సభ్యులు మాట్లాడుతూ, ఉస్మానియా యూనివర్సిటీ మిగిలిన యూనివర్సిటీలు నిర్వీర్యమయ్యాయనే విధంగా బాధను వెళ్లబుచ్చారు. నేను కూడా విద్యార్థి నాయకునిగా 14 సంవత్సరాలు పని చేసిన వ్యక్తిగా చెబుతున్నాను. ఈ విధంగా జరగడానికి గల వారిని మనం గమనంలోకి తీసుకోవాలని తెలుపుతున్నాను. 80 శాతం ప్రైవేట్ విద్యా సంస్థలు ఉంటే, వాటిలో 90శాతం ఫీజ్ రీఇంబర్స్‌మెంట్ ఈ సంస్థలకు వెళుతున్న విషయం కనపడుతున్నది. గౌరవ సభ్యులు పదే పదే ఫీజు రీఇంబర్స్‌మెంట్ ఉంటుందా, ఉండదా అని అడిగే విషయాల వెనుక ఈ స్కీమును కొనసాగించడానికి వారికి ఇష్టమున్నదా లేదా అనే అనుమానం ప్రజల్లో తలెత్తుతుందని తెలియజేస్తున్నాను. విద్యా వ్యవస్థల పట్ల, ఫీజ్ రీఇంబర్స్‌మెంట్ వంటి విషయాల్లో ప్రభుత్వం అభివృద్ధి దిశలోకి వెళ్లే విధంగా సలహాలు, సూచనలు ఇవ్వగలిగితే బాగుంటుందన్న విషయాన్ని గుర్తు చేస్తున్నాను. ఉస్మానియా యూనివర్సిటీకి సంబంధించి 100 సంవత్సరాల సెలెబ్రేషన్స్ ఏప్రిల్ మాసంలో జరగబోతున్నందున, ఉస్మానియా యూనివర్సిటీకి NAC అక్రిడేషన్ పొందడంలో, అదే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దీనికోసం కొన్ని నిధులు కేటాయించినప్పటికీ, ఈ విషయంలో ఇంకొంత ఇనిషియేటివ్ తీసుకోవాలని కోరుతున్నాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత జరుగుతున్న మహోన్నత కార్యక్రమం, కనుక ప్రభుత్వం ఈ విషయమై ప్రత్యేక దృష్టి సారించి, ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించే విధంగా చూడాలని మీద్వారా ప్రభుత్వం దృష్టికి ఈ విషయాన్ని తీసుకువస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదములు తెలియజేస్తున్నాను.

**శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం):-** అధ్యక్షా, ఫీజ్ రీఇంబర్స్‌మెంట్‌పై మంత్రి గారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. రాష్ట్రంలో ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీలు, ఎమ్‌బిసిల్లోని 93 శాతం మంది విద్యార్థులకు, కాలేజీల్లో ఫీజ్ రీఇంబర్స్‌మెంట్స్ కానీ, స్కాలర్‌షిప్‌లు కాని సరిగా అందనందున, విద్యా సంవత్సరం మధ్యలోనే అనేక మంది విద్యార్థులు చదువులు మానివేసే పరిస్థితి వస్తున్నందున, వారు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కనుక వెంటనే ఫీజ్ రీ ఇంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయవలసిన అవసరం ఉందని మా పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాను. వీటిని ఇవ్వడానికి రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు జత చేయాలని అంటున్నందున, వీటిలో కొన్ని ఇబ్బందులు ఉంటాయి. కనుక వీటిని కూడా పరిశీలిస్తే, అందరికీ స్కాలర్‌షిప్‌లు, ఫీజ్ రీఇంబర్స్‌మెంట్ అందించే అవకాశం ఉంటుందని మనవి చెస్తున్నాను. ప్రభుత్వ, ప్రైవేట్ కాలేజీల్లో, యూనివర్సిటీల్లో ఒకేవిధమైన ఫీజ్ ఉండాలి, ఎందుకంటే ప్రభుత్వం రూ.20వేలు ఇస్తున్నది. కాని ప్రైవేట్ కాలేజీల్లో అదనపు ఫీజ్ ఉంటే, పిల్లలు చదువుకోలేని, ఫీజులు కట్టలేని పరిస్థితిలో ఎస్.సి, ఎస్.టి, బిసి, మైనారిటీలు ఇబ్బందులు పడుతున్నారు. కనుక ఫీజు ఒకే విధంగా ఉండే విధంగా, నియంత్రణ చట్టం తీసుకువస్తే బాగుంటుంది.

పేద పిల్లలకు అందించే స్కాలర్‌షిప్స్ మూడు నుంచి ఏడవ తరగతి వరకు రూ.750, హైస్కూల్ పిల్లలకి రూ.850, మాత్రమే ఇస్తున్నారు. కాని ఈనాడు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా స్కాలర్‌షిప్ పెంచవలసిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. హైస్కూల్ పిల్లలకి రూ.2,000, కాలేజీ పిల్లలకి రూ.2,500 ఉండే విధంగా ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను. అన్ని రకాలైన ఫీజ్ రీ ఇంబర్స్‌మెంట్స్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని కోరుతున్నాను. 2015-2016 సం॥ల్లో రూ.4వేల కోట్లు నుంచి రూ.5వేల కోట్లు ఉన్న వాటిని బకాయిలను వెంటనే విడుదల చేయాలని, పేద పిల్లల చదువులు ముందుకు సాగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాను.

**శ్రీ కె. చంద్రశేఖర్ రావు:-** అధ్యక్షా, విద్యార్థులకు సంబంధించి ఫీజ్ రీ ఇంబర్స్‌మెంట్ బకాయిల చర్చలో గౌరవ

సభ్యులు కోమటిరెడ్డి వెంకట రెడ్డి గారు, రామ్మోహన్ రెడ్డి గారు, లక్ష్మణ్ గారు, రేవంత్ రెడ్డి గారు, అక్బర్ గారు, జి. కిషోర్ గారు, సున్నరా రాజయ్య గారు పాల్గొని ప్రభుత్వానికి చాలా సూచనలు మరియు వారి వారి అభిప్రాయాలను, కొందరు కొన్ని విమర్శలు చేశారు. అన్ని విషయాలను తెలపడానికి మంత్రి గారు ప్రిపేర్డై ఉన్నారు. కాని కొన్ని వాస్తవాలు ప్రజలకు ఖచ్చితంగా తెలియవలసిన అవసరం ఉంది. బాధ్యత గల వ్యక్తులుగా, ప్రజాప్రతినిధులుగా మనం సభలో మాట్లాడే మాటలు బయట యువతలో ఆశలు రేకెత్తించి ఆశోపాతులైతే వచ్చేటటువంటి పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయి, అవి మంచివి కావు. కనుక we have to properly guide them. కనుక యువతకు సరైన మార్గం, పంథా చూపించాలే తప్ప లేని ఆశలు చూపించరాదు. కాని ఇప్పటికే కొన్ని తప్పులు జరిగాయి. గత శాసన సభలో, బయట జరిగే సమావేశాల్లో వీటి గురించి చెప్పాను. మిత్రులు లక్ష్మణ్ గారు చదువుకుంటున్నా చదవనివ్వడం లేదని, చదువుకుంటే ఉద్యోగాలు అడుగుతారేమోనని అన్నారు. గతంలో ఈ విషయాన్ని కుండబద్దలు కొట్టినట్టు చెప్పాను, మరోసారి కూడా చెబుతున్నాను. పిల్లలు చదువుకున్నా ప్రభుత్వాలు ఇచ్చే ఉద్యోగాలు ఎన్ని? మా ముందు చాలా ప్రభుత్వాలు పని చేశాయి, ఎన్ని కోట్ల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాయి, What is the gambit of the Government? ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చే లిమిటెంత, ఎందుకు అమాయకత్వం నటిస్తున్నారు. కాలేజీలో చదువుకున్న ప్రతి ఒక్కడికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చేందుకు సాధ్యమవుతుందా, ఏ ప్రభుత్వమైనా ఇస్తుందా, మొత్తం ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్య మూడు నుంచి మూడుంపావు లక్షలు. ఆ ఖాళీలను బట్టి ఆయా శాఖల్లో ఉద్యోగాలను నింపుతూ ఉంటారు. అప్పుడప్పుడు కొంత expansion అవసరమని ఆయా ప్రభుత్వాలు భావిస్తే కొన్ని కొత్త ఉద్యోగాలను కల్పిస్తుంది. ఉదాహరణకి వ్యవసాయ శాఖ మంత్రివర్యులు పోచారం శ్రీనివాస రెడ్డి గారు కొన్ని విషయాలను స్టడీ చేసి, 5వేల ఎకరాలకు ఒక అధికారి అవసరమని తెలిపినందున, 1200 నుంచి 1300 మందిని రిక్రూట్ చేసుకుంటామని అడిగినందుకు, వాటిని శ్యాంక్షన్ చేశాము, ఆ శాఖలో రిక్రూట్ చేసుకున్నారు. ఆ విధంగా అప్పుడప్పుడు సందర్భాన్ని బట్టి ఉద్యోగావకాశాలు కల్పిస్తాయి. ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో కూడా కొత్త పోస్టులు కావాలంటే, అక్కడ కొన్నింటిని మంజూరు చేశాము. రిక్రూట్‌మెంట్ చేసుకున్నారు. అంతే తప్ప ప్రభుత్వంలో కోటి ఉద్యోగాలు ఉంటాయన్నట్టు లేని భ్రమలు, లేని ఆశలు కల్పించే మాటలు మాట్లాడ్డం కరెక్ట్ కాదని తెలియజేస్తున్నాను. ఉపాధి అంటే, ప్రభుత్వ ఆఫీసులో బల్లపై ఫైళ్లు పెట్టుకుని వ్రాయడం మాత్రమే ఉద్యోగం కాదని తెలియజేస్తున్నాను. ఈ మెసేజ్‌ను ఎందుకు చెబుతున్నాననే విషయాన్ని ఆలోచించవలసిన అవసరం ఉంది. Definitely, if we not, who else will think and who else will answer these questions? తప్పకుండా ఈ రోజు ప్రభుత్వ అధికారంలో, ప్రతిపక్ష సభ్యులుగా ఉన్న వాస్తవాల గురించి ప్రజలకు తెలుపవలసిన అక్కర ఉంటుంది. హైదరాబాద్‌లో ప్రభుత్వ ఉద్యోగాల్లో దాదాపు మూడు లక్షలు మంది పని చేస్తున్నారు.

**1.40 మ.** హైదరాబాద్‌లోని ఐ.టి. సెక్టార్లో పని చేసే వారు సుమారు 7నుంచి 8లక్షల మంది ఉన్నారు. ఇండస్ట్రీయల్ సెక్టారులో పనిచేసే వాళ్లు అనేక లక్షల మంది ఉన్నారు. ఇతర ఉద్యోగాలు చేసే వాళ్లు ఇంకా అనేక లక్షల మంది ఉంటారు. ఉద్యోగాలు అనేవి కేవలం ప్రభుత్వంలో మాత్రమే అన్నట్లు కొంత కాలం ప్రచారం జరిగింది. ఒక ఆపోహ తలెత్తే విధంగా చేశారు. అది మంచి పద్ధతి కాదు. విద్యార్థుల ఫీజు, ఉద్యోగాల గురించి ఎక్కువ మంది సభ్యులు మాట్లాడారు. అందుకే మంత్రిగారిని రిక్వెస్ట్ చేసి నేను మాట్లాడుతున్నాను. ఇది చాలా సింపుల్. ఇందులో బ్రహ్మపదార్థం ఏమీ లేదు. ఫీజు రీయింబర్స్‌మెంట్ గురించి మంత్రి గారు తమ స్టేట్‌మెంట్‌లో చాలా స్పష్టంగా చెప్పారు. యధాతదంగా కొనసాగించాలని ప్రభుత్వం స్పష్టంగా చెప్పింది. The Statement is abundantly clear. మీరు దీన్ని గుదిబండ అనుకుంటున్నారా, ఎత్తివేద్దామనుకుంటున్నారా? స్టేట్‌మెంట్‌లో స్పష్టంగా చెప్పిన తర్వాత The question does not arise. The Statement is amply clear that the Government wants to implement the Fee Reimbursement Programme as it is. It is mentioned and there is no ambiguity. స్టేట్‌మెంట్‌లో మరో మాటను కూడా స్పష్టంగా చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి టి.ఆర్.ఎస్. ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటికి ఈ ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం క్రింద మొత్తం 1880కోట్ల రూపాయలు చెల్లించవలసి ఉన్నది. ఇది పెద్ద సమస్య కాదు. ఈ స్కీమ్‌కు పెద్ద మొత్తంలో ఖర్చుపెట్టగలము. అది ప్రభుత్వానికి భారం కూడా కాదు. ఈ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను జీరో డౌన్ చేస్తానని చెప్పింది అని లక్ష్మణ్ గారు ఇందాకే అన్నారు. తప్పకుండా చేద్దాము. ఆర్థిక శాఖ సంబంధిత అధికారులను పిలిపించి బిసి, ఎస్సి, మైనారిటీ, ఎస్‌టి డిపార్ట్‌మెంట్ వారిని కూడా పిలిపించి నేను సమావేశం ఏర్పాటు చేసి వాళ్లతో మాట్లాడాను. ఎందుకయ్యా, ఈ

విషయంలో ఇంత పెద్ద గందరగోళం, ఎవరో చిన్న విద్యార్థి నాయకుడు వచ్చి ప్రభుత్వాన్ని తిట్టడం ఎందుకు? ఇంత పెద్ద ప్రభుత్వం ఉన్నది తప్పకుండా వారికి న్యాయం చేద్దాము. ఇది డైనమిక్ సమస్య. బడ్జెట్‌లో పెట్టి చెప్పడానికి కూడా వీలు కానీ సమస్య. ఎందుకంటే ప్రతిసంవత్సరం విద్యార్థుల సంఖ్య మారుతుంటుంది. నాకు తెలిసినంతవరకు సుమారు రూ.2,000 నుంచి 2500 కోట్లు మధ్య ప్రతి సంవత్సరం ఎక్స్‌పెండీచర్ అవసరం అవుతున్నది. ఈ రెండున్నర కోట్లు భారం మోయలేని స్థితిలో రాష్ట్రప్రభుత్వం లేదు. ఇది అంత పెద్ద మొత్తం కాదు. భరించలేని భారం కూడా కాదు.

ఈ స్కీమ్‌లో గత ప్రభుత్వాలు ఏ నియమాలైతే పెట్టారో, అదే విధంగా ఈ స్కీమ్‌ను మేము అమలు చేస్తున్నాము. ఈ స్కీమ్‌ను గతంలో పరిపాలించిన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ప్రభుత్వంలో వైఎస్ రాజశేఖర రెడ్డిగారు పెట్టారు. దాన్ని యథాతదంగా కొనసాగిస్తున్నాము. ఎందుకు కొనసాగించవలసివచ్చిందంటే దాని సిస్టమే ఆ విధంగా ఉన్నది. వాళ్లు మొదలు పెట్టినప్పటి నుంచి ఏ సంవత్సరంలో మొత్తం రీయింబర్స్‌మెంట్ చేసిన దాఖలాలు లేవు. అవకాశం లేదు. ఈ స్కీమ్ అలా ఉన్నది. పూర్తి అటెండెన్స్ కావాలి, పరీక్షల్లోపాస్ కావాలి వంటి అనేక కారణాలు అడ్డు వస్తున్నాయి. బిఏసిలో భట్టివిక్రమార్క గారు ఈ అంశం మీద చర్చ చేద్దామని అన్నప్పుడు నేను సంబంధిత అధికారులను పిలిచి మాట్లాడాను. విద్యార్థులు ఫిబ్రవరి దాక అప్లై చేస్తూనే ఉంటారంటా, రిజిస్ట్రేషన్ అవుతూనే ఉంటాయి. అదే పద్ధతి పెట్టారు. ఇప్పుడు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకపోతే, మేము రిజిస్ట్రేషన్ చేశాము అయినా మాకు ఇవ్వలేదు అంటారు. మమ్మల్ని ముంచేయడానికా, ఈ విద్యార్థులను నొక్కేయడానికా, అవకాశం ఇవ్వరా, రిజిస్ట్రేషన్ చేసుకోనివ్వరా, అని మళ్లీ పెద్ద అపవాదాలు వేస్తుంటారు. ఈ సంవత్సరానికి సంబంధించిన రిజిస్ట్రేషన్లు ఇంకా ఇప్పుడు కొనసాగుతూనే ఉన్నాయి. అక్బర్‌గారు ఎన్ని నిధులు ఈ ప్రస్తుత సంవత్సరంలో రిలీజ్ చేస్తున్నారని అడిగారు. సుమారు రు.1487కోట్లు రిలీజ్ చేశాము. మూడు సంవత్సరాలల్లో ఫీజులు చెల్లించకపోవడం వలన చాలా మంది విద్యార్థులు కంగారు పడుతున్నారు, ఇబ్బందిపడుతున్నారని లక్ష్మణ్ గారు చెప్పారు.

మంత్రిగారి స్టేట్‌మెంట్‌లో చాలా స్పష్టంగా ఉంది. 4687.72కోట్లు తెలంగాణ రాష్ట్రం వచ్చి టి.ఆర్.ఎస్. ప్రభుత్వం వచ్చిన తర్వాత ఫీజు రీయింబర్స్ క్రింద ప్రభుత్వం చెల్లించిందని స్పష్టంగా స్టేట్‌మెంట్‌లో చెప్పడం జరిగింది. This is paid money. ఈ విషయంలో అసత్యాలు చెప్పడం వంటివి ఉండవు. This is audited money and paid by the Government. 4687.72కోట్లు అల్‌రెడీ ప్రభుత్వం చెల్లించింది కాబట్టి నేను చెప్పినట్లుగా ప్రతి సంవత్సరం రూ.25000కోట్లు అవసరం ఉన్నది. ఈ సంవత్సరం రూ.1400కోట్లు చెల్లించాల్సి ఉన్నది. ఇది ప్రాసెస్‌లాగా జరుగుతూనే ఉంటుంది. క్వార్టర్లీ, మంత్లీ అని కాకుండా సందర్భాన్ని బట్టి రిలీజ్ చేస్తుంటారు. ఈ విషయం యాజమాన్యాలకు, విద్యార్థులకు ,ప్రభుత్వానికి అందరికి తెలుసు. ఇందులో ఏ రాద్ధాంతం లేదు. సిద్ధాంతం లేదు. మొత్తం వంద శాతం పూర్తి చేద్దామని గత సమావేశంలో లక్ష్మణ్‌గారు అన్నప్పుడు నేను సమాధానం చెప్పాను. సార్, అలా ఇవ్వడానికి లేదు మీరు అన్నట్లు జరగదు. ప్రతి నెలా ఇవ్వడానికి వీలు లేదు. కొత్త విద్యాసంస్థలు వస్తుంటాయి. ఒకసారి అడ్మిషన్లు కూడా కావు. సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ వాళ్లు ఈ అకౌంట్‌ను చూస్తున్నారు. గవర్నమెంట్ కంటే ఎక్కువ లెక్కలు వాళ్ల దగ్గరే ఉంటాయి. సిస్టమ్ అంతా కంప్యూటరైజ్ చేసి ఆన్‌లైన్‌లో పెట్టారు. కొంత బయోమెట్రిక్ విధానాన్ని కూడా తెచ్చారు. ముఖ్యంగా నేను చెప్పేదేమంటే ప్రభుత్వం ఈ పథకాన్ని యథాతదంగా కొనసాగిస్తుంది. విద్యార్థులకు ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బందులు కలుగనివ్వము. వాళ్ల సంక్షేమం కొరకు మేము కృషి చేస్తున్నాము. మేము మెత్తానికే పట్టించుకోనట్లు మాట్లాడుతున్నారు. వెంకట్‌రెడ్డిగారు కైరోదాకా తీసుకొనిపోయారు. అలాంటిది ఏమి లేదు. కైరో లాంటి పరిస్థితులు రావు. తెలంగాణ ప్రభుత్వం ఇండియాలో ఎక్కడలేని విధంగా రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రారంభిస్తున్నది. దళిత విద్యార్థుల కోసం చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 71 మైనారిటీ స్కూళ్లను ప్రారంభించాము. ఇంకా కొన్ని ప్రారంభించబోతున్నాము. బిసిలకు సంబంధించిన రెసిడెన్షియల్ స్కూల్స్ చాలా తక్కువగా ఉన్నాయి. ప్రతి నియోజకవర్గానికి ఒక పాఠశాలను ఏర్పాటు చేసే విధంగా 119 బిసి రెసిడెన్షియల్ స్కూళ్లను వచ్చే అకాడమిక్ సంవత్సరంలో ప్రారంభించబోతున్నాము. ఇవి కాకుండా అక్బర్‌గారు అడిగిన విధంగా, విదేశీ విద్య కోసం వెళ్లే విద్యార్థులకు ప్రభుత్వం రూ.20లక్షల స్కాలర్ షిప్‌ను ఇస్తున్నది. చరిత్రలో ఈ విధంగా ఎప్పుడూ లేదు. ఇది దళిత, బిసి,ఇబిసి, ఎస్‌సి, ఎస్‌టి, విద్యార్థులకు వర్తిస్తుంది. ఈ మధ్యనే జ్యోతీరావ్ పూలే గారి పేరు మీద మొదలు పెట్టి 300 బిసి విద్యార్థులకు ఇవ్వమని చెప్పాము. విదేశాలకు వెళ్లి చదువుకుంటామంటే రూ.20లక్షలు ఇచ్చిన ప్రభుత్వం ఏదంటే అది కేవలం టి.ఆర్.ఎస్. ప్రభుత్వమే.

ప్రభుత్వ విద్యాసంస్థలు సుమారు 1200పైచిలుకు ఉన్నాయి. 5550 సంస్థలు ప్రైవేటుగా ఉన్నాయి. ఈ రీయింబర్స్‌మెంట్ పొందుతున్న ప్రైవేటు సంస్థలను మేము ప్రారంభించలేదు. గత ప్రభుత్వం హయాం నుంచే ఈ ప్రైవేటు సంస్థలు రీయింబర్స్‌మెంట్‌ను పొందుతున్నాయి. 90శాతం నిధులు ప్రైవేటు సంస్థలకు పోతున్నాయి. మేము ఏదో వాళ్లను తీసివేయాలి, అన్యాయం చేయాలనే దురభిప్రాయం మాకు లేదు. విజిలెన్స్ దాడులు చేసి ఏమి సాధించారని అడిగారు. మేము తప్పకుండా సాధించాము. నేను గతంలో చెప్పాను. మళ్లీ కూడా చెబుతున్నాను. విజిలెన్స్ ఎంక్వైరీ చేయించిందే నేను, ఆర్డర్ ఇచ్చిందే నేను. I am taking up the responsibility. పెద్దపెద్ద కంపెనీలు నా మోహం పట్టుకొని మీ దగ్గర క్యాంపస్ రిక్రూట్‌మెంట్‌ను ఆపివేసామని చెబుతుంటే నాకే నచ్చకనేను రివ్యూ చేసి ఆ తర్వాత అడిగాను. గౌరవనీయులు విద్యా శాఖ మంత్రి కడియం శ్రీహరి గారిని పిలిచి నేను మాట్లాడాను. ఏ రాష్ట్రంలో అయినా 370 ఇంజనీర్ కాలేజీలు ఉంటాయా?

**1.50 మ.** ఒక సంవత్సరం మనం ప్రొడ్యూస్ చేసే ఇంజనీరింగ్ విద్యార్థుల సంఖ్య ఒక లక్షా నలభై వేలు, ఒక లక్షా అరవై వేలు, ఆ ఇంజనీర్లందరూ ఏమి చేయాలి, ఎక్కడకు వెళ్లాలి. పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం 36 వేల ఇంజనీరింగ్ పట్టభద్రులు అప్లై చేశారని పోలీస్ డి.జి.పి. నాతో చెప్పినప్పుడు చాలా బాధ కలిగింది. ఇంజనీరింగ్ పట్టభద్రులు హోంగార్డ్స్‌గా అనేకవేల మంది అప్లై చేస్తున్నారు. ఈ ఇంజనీరింగ్ పట్టభద్రులను మనం అవసరమై ప్రొడ్యూస్ చేస్తున్నామా దీంట్లో ఈక్విలిబ్రియమ్ ఉందా, ఇందులో సో ప్రొడ్యూస్ ఇంజనీర్లు ఎక్కడకు వెళ్లాలి. ఏమి చేయాలి, దీనికో అంతం, ఆరంభం ఉందా. మనం బి.ఇడి. కాలేజీల సంఖ్య తగ్గించే అవసరం ఉంది. ప్రతి సంవత్సరం డి.ఎడ్. బి.ఎడ్. నుంచి 42 వేల పట్టభద్రులు వస్తున్నారు, అన్ని వేల ఉద్యోగాలు మనం ఇవ్వగలమా, ప్రభుత్వం దగ్గర అన్ని ఉద్యోగాలు లేవు. ప్రతి ఏటా రిటైర్‌మెంట్ సంఖ్య 2 నుంచి 3 శాతం మాత్రమే ఉంటుంది. అప్పుడు వాళ్లు రోడ్ల మీద పడాలి, ధర్నాలు చేయాలి దానికి ప్రతిపక్షం వాళ్లు నాయకత్వం వహించాలి. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు టి.డి.పి. ధర్నా, టి.డి.పి. అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ ధర్నా, కానీ ఉద్యోగాలు మాత్రం రాలేదు. ఇప్పుడు వాళ్లిద్దరూ కలిసి మా మీద ధర్నా. పార్టీలు మారుతున్నాయి తప్ప సమస్య మాత్రం అలాగే కంటిన్యూ అవుతోంది. విద్యావంతులమై చాలా పెద్ద బాధ్యతలో ఉన్న మనం ఆ మూలంలోకి వెళ్లి పట్టభద్రులు ఎంత మంది ప్రొడ్యూస్ కావాలి, టీచర్ ట్రైనింగ్ అయ్యే వాళ్లు ఎంత మంది ప్రొడ్యూస్ కావాలి, ఇంజనీర్లు ఎంత మంది ప్రొడ్యూస్ కావాలి మన డొమెస్టిక్ నీడ్ ఎంత ఉంది. ఆ తరువాత ఎక్స్‌టర్నల్ పోవడానికి ఉద్యోగావకాశాలు ఏమిటి అని అందరం కలిసి కట్టుగా ఆలోచించాలి.

చదువు కోసం వచ్చిన ఎస్.సి. ఆడ పిల్లలకు వివక్ష వల్ల బస్తీలలో గాని, టౌన్లలో గాని వారికి రూమ్‌లు ఇవ్వడం లేదంటే వారి కోసం 30 రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్‌లు స్టార్ట్ చేద్దామని నేను కడియం శ్రీహరి గారికి చెప్పాను. మీరు కూడా విద్యాధికులు, లెక్చరర్‌గా పని చేశారు, మనం డైనమిక్‌గా ఉండాలి, పిల్లల చదువు అయిపోగానే ఉద్యోగం దొరికే విధంగా కొత్త కోర్సులను తీసుకు రావాలి. అవే పాత చదువులు బి.ఎ., బి.కాం. పెట్టకండి అని విద్యా మంత్రి గారిని రిక్వెస్ట్ చేశాను. లేటెస్ట్ ట్రెండ్స్ ఏమున్నాయో వాటిని పెట్టమన్నాను. ఆ ప్రయత్నం జరుగుతోంది. నా విన్నపం ఒక్కటే. ఇక్కడ రాజకీయాలు కొద్దిసేపు ప్రక్కన పెట్టి ఒక ఈక్విలిబ్రియమ్ అనేది మెయిన్‌టెన్ కావాలి. ఈ రోజు మా ప్రభుత్వం ఉండవచ్చు, రేపు ఇంకొకరు ఉండొచ్చు. యువతలో ఈ కన్‌ఫ్యూజన్ కంటిన్యూ కావడం ఎవరికీ ఆరోగ్యకరం కాదు. ఇందులో మంత్రి గారు చెప్పిన మాట ఒకటి ఉంది దాన్ని నేనే వ్రాయించాను. డీమానిటైజేషన్ జరిగింది అది మన తెలంగాణ రాష్ట్రానికే పరిమితం కాదు మొత్తం దేశానికి సంబంధించింది That is a Government of India policy. ఆ పాలసీ వల్ల మనీ సర్క్యులేషన్ తగ్గినప్పుడు ఎంతో కొంత ఆదాయం మనకు తగ్గుతుంది. మన అదృష్టానికి మనం అంత ఘోరంగా లేమని మొన్న కూడా హౌజ్‌లో చెప్పాను. అంత భయంకరమైన దెబ్బ మనకు తగల లేదు.

రిజిస్ట్రేషన్ల విషయానికి వస్తే రూ.15 నుంచి రూ.17 కోట్లు ప్రతి రోజు మనకు వచ్చేది. అది తగ్గి ప్రతి రోజుకు రూ.10.5 కోట్ల నుంచి 11 కోట్లకు వచ్చింది. నిన్న, మొన్న అది రూ.6 నుంచి రూ.7 కోట్లు ఉంది. మోటార్ సేల్స్ కూడా 15 నుంచి 20 శాతం పడి పోయాయి. వ్యాట్ మాత్రం గత సంవత్సరం లాగా వస్తోంది. గ్రోత్ కంటిన్యూ అవుతోంది. చాలా ఘోరంగా కాకపోయినా మన తెలంగాణ రాష్ట్రం అర్బన్ స్టేట్ కాబట్టి కొంత మేర ప్రభావం ఉంటుంది. ఎంత పెద్ద నిపుణులను అడిగినా దాని అంచనా ఎవరూ చెప్పలేక పోతున్నారు. No body is able to assess. రియల్ ఇంపాక్ట్ ఎప్పుడు తెలుస్తుందని ఆర్థిక శాఖ వాళ్లను గాని, కేంద్రంలో ఉన్న ఆర్థిక శాఖ నిపుణులను గాని అడిగినప్పుడు వాళ్లు చెప్పింది ఏమిటంటే We can come to know the real impact on the finances of the Government only in the

month of January. రిజిస్ట్రేషన్లు పాతవి కంటిన్యూ కావొచ్చు రకరకాలు ఉంటాయి. పాత అగ్రిమెంట్లు కాబట్టి నిజమైన ఇంపాక్ట్ జనవరిలో అంటే ఈ డిసెంబర్‌లో జరిగిన ట్రాన్‌జాక్షన్స్ అన్నీ తెలుస్తాయి.

కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల రూ.24 వేల 5 వందల కోట్ల నగదు రూపంలో చెలామణిలోకి వచ్చింది. బ్యాంకులు రిలీజ్ చేశాయి. ఈ నెల కూడా మనకు రూ.11 వేల కోట్ల రూపాయలు రిలీజ్ చేస్తామని మొన్న ఆర్.బి.ఐ. వాళ్లు చెప్పారు. నాన్ డినామినేషన్ నోట్లను కూడా అడిగాము. మన దగ్గర ఎలక్ట్రానిక్ యుసేజ్ బాగా ఉంది. నేను మొన్న మాట్లాడినప్పుడు చెప్పాను, ఇప్పుడు కూడా చెబుతున్నాను. ఎలక్ట్రానిక్ మారకం చేయడంలో దేశంలో మనం నెంబర్ వన్ గా ఉన్నాము. గతంలో మనీ సర్క్యులేషన్ హెవీగా ఉన్నా దాంట్లో చాలా వరకు జీరో వరకే జరిగేది. ట్యాక్స్ వచ్చేది కాదు, ఈ రోజు ఎలక్ట్రానిక్ మారకం, చెక్కు మారకం జరగడం వల్ల 90 నుంచి 95 శాతం ట్యాక్స్ వస్తోంది. అదంతా బ్యాలెన్స్ అవుతుంది. మనం భయపడాల్సినంతగా ఏమీ లేదు. ఫస్ట్ రాగానే ఏమి చేస్తాము సాలరీలు, పెన్షన్లు, డెత్ సర్వీసులు డిసిప్లీన్‌గా వెళ్లాలి. నేను మొన్న ఫైనాన్స్ సెక్రటరీ గారికి ఫోన్ చేసి పరిస్థితి ఎలా ఉందంటే అంత భయంకరంగా ఏమీ లేదు రూ.3,900 కోట్లు ఉన్నాయని చెప్పారు. సాలరీలు అన్నీ పోయిన తరువాత కూడా రూ.1,000, రూ.1,200 కోట్లు కుషన్ ఉండే పరిస్థితుల్లో రాష్ట్రం నడుస్తోందని చెప్పారు. మనకు జనవరిలో తెలుస్తుంది. తెలిస్తే వందో, రెండు వందలో అన్నిటి మీద ఆ దెబ్బ పడుతుంది. ఫీజ్ రీఇంబర్స్‌మెంట్ మీదనే పడుతుందని అనడంలేదు. అది ఒక సూచనగా మంత్రి గారు చెప్పారు. ఆ నోట్ల రద్దు ప్రభావం మన మీద ఏమన్నా ఉంటే గౌరవ సభ్యులకు కూడా తెలుస్తుందని చెప్పడం తప్ప దురుద్దేశం కాదు. ఆ నెపంతో ఎగ్గొట్టాలనే ఉద్దేశం మాకు లేదు. గౌరవ సభ్యులకు తెలియచేయాల్సిన అవసరం దృష్ట్యా దాన్ని చెప్పడం జరిగింది.

లక్ష్మణ్ గారు విజిలెన్స్ విషయం చెప్పారు. ఇంజనీరింగ్ కాలేజ్‌లు సక్రమంగా లేవని మా దృష్టికి వచ్చిన తరువాత ఎంక్వైరీ చెయ్యాలని చెప్పాము. దాని మీద చాలా మంది చాలా రకాలుగా మాట్లాడారు. ఒక సమయంలో ఇంజనీరింగ్ కాలేజీల వారందరినీ నేనే పిలిపించాను. ఎవరైతే ఉద్యమంలో బస్సులు సమకూర్చారో, ఉద్యమంలో పాల్గొన్నారో వారి మీద మాకు కూడా ప్రేమ ఉంది కాబట్టి నేనే స్వయంగా వాళ్లందరిని పిలిపించాను. వాళ్లే నాకు చెప్పారు యు.జి.సి., ఎ.ఐ.సి.టి.ఇ. నిబంధల ప్రకారం మేము క్వాలిఫై చేయము ఇది వాస్తవం. అంత స్టాఫ్ లేరు. ఫ్యాకల్టీ లేరు. ల్యాబ్స్, బంగళాలు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదని చెప్పారు. నేను వారితో చెప్పాను మీరంతా తెలంగాణ బిడ్డలు, మంచో, చెడో కాలేజ్‌లు పెట్టారు, చెడ్డ పేరు మనకు మంచిది కాదు. ఇన్ఫీరియర్ ఇన్‌స్టిట్యూట్‌లుంటే ఎవరికీ గౌరవం కాదు. మీరు రెండు పనులు చేయండని చెప్పాను. రెండు మూడు కాలేజీలు ఉంటే ఒకటిగా చేసుకోండి. ఉన్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఒక దగ్గరకు తీసుకు వచ్చి ఒక పవర్‌ఫుల్ సంస్థను ఏర్పాటు చేయండి. మిమ్మల్నందరినీ తీసుకు వెళ్లి జైలో ఏమీ పెట్టము. మీరు ప్రభుత్వాన్ని టైమ్ అడగండి It is the duty of the Government to ensure quality education to the students.

విద్యార్థులకు ఈ రూ.2,500 వేల కోట్లు ఖర్చు పెట్టినా దానికి తగ్గట్టుగా క్వాలిటీ చదువు విద్యార్థులకు రావాలి. మీ దగ్గర వసతులు సరిగ్గా లేకపోతే ఒక సంవత్సరం టైమ్ తీసుకోండి. మీరు సంవత్సరం సంవత్సరంన్నర తరువాత పెట్టుకుంటామని చెప్పండి పర్మిషన్ ఇస్తామన్నాను. మెడ మీద కత్తి పెడితే వంద కాదు రెండు వందల యాభై కాలేజీలు మూత పడతాయి. మేమే అన్నింటినీ మూసి వేయవద్దని చెప్పాము. వారంతట వారే వాలంటరీగా క్లోజ్ చేసుకున్నారు, తప్ప మేము ఏమి మూసి వేయించలేదు. ప్రభుత్వం ఒక మంచి సలహా చెప్పిందని వారే నిర్ణయం తీసుకున్నారు. మూడుంటే రెండు చేసుకున్నారు, రెండుంటే ఒకటి చేసుకున్నారు ఆ రకంగా ఇంజనీరింగ్ కాలేజ్‌ల సంఖ్య తగ్గింది. కోర్సులను కూడా తగ్గించుకొని లేనివి పెట్టుకొని అత్యాశకు పోవద్దని వారే నిర్ణయించుకున్నారు. నేనొక మాట చెప్పదలుచుకున్నాను, డిగ్రీ, పీ.జీ., ఇంజనీరింగ్ అవి ఏ కాలేజీలైనా ఏ ఇన్‌స్టిట్యూట్‌లైనా తప్పుడు ఇన్‌స్టిట్యూట్‌లైతే మాత్రం వంద శాతం వాటిని మూసి వేస్తాము వాటి మీద చర్య తీసుకుంటాము. అక్కడ మాత్రం వెనుకకు పోము. కక్కుర్తి పడి డబ్బులు వస్తాయని విచ్చలవిడిగా మా ఇష్టం వచ్చినట్లు చేస్తామంటే ప్రభుత్వం సహించదు. తప్పకుండా ఫీజ్ రీఇంబర్స్‌మెంట్ పథకం కొనసాగుతుంది. ఈ రోజు 81 శాతం ప్రైవేట్ ఇన్‌స్టిట్యూట్‌లున్నాయి, మనం అన్ని ప్రైవేట్ ఇన్‌స్టిట్యూట్‌లను పెడతామా అధ్యక్షా.

**2.00 మ.**

81 శాతం ప్రైవేట్ ఇన్‌స్టిట్యూషన్స్ ఉన్నాయి. ఇందులో విద్యార్థులు చదువుతున్న మాట వాస్తవం. ఒక ఇన్‌స్టిట్యూష్‌లో 10 మంది ఎక్కువ, మరొక ఇన్‌స్టిట్యూషన్‌లో 10

మంది తక్కువ ఉండొచ్చు. విద్యార్థులు ఉన్నారు. విద్యార్థులు చదువుకోవాలి, వాళ్లు మన పిల్లలు. సడన్‌గా గవర్నమెంట్ సిబ్బందిని రిక్రూట్ చేయలేదు, అన్ని ఇన్‌స్టిట్యూషన్స్‌ని కూడా ఏర్పాటు చేయలేము. కాబట్టి ప్రైవేట్ ఇన్‌స్టిట్యూషన్స్ కొనసాగాలి. ఈ స్కీమ్ కూడా కొనసాగాల్సిందే. ఇది బంద్ చేసే స్కీమ్ కాదు. బకాయిలనే ప్రశ్నే ఉత్పన్నం కాదు. ఇది కొనసాగుతూనే ఉంటుంది. ప్రభుత్వం డబ్బు ఖర్చుపెడుతూనే ఉంటుంది. వారు తీసుకుంటూనే ఉంటారు. ఆ విధంగా సిస్టమ్ habituate అయ్యింది. విద్యార్థులకు, ఇన్‌స్టిట్యూషన్స్‌కి, ప్రభుత్వానికి ఈ రకంగా సిస్టమ్ habituate అయ్యింది. అక్కడ ఏదో ప్రళయం వచ్చిందన్నట్లు మాట్లాడుతున్నారు. ప్రళయం ఏమీ రాలేదు అధ్యక్షా. ఏదీ గంగపాలు కాలేదు. ప్రభుత్వాన్ని విమర్శించడానికి ఇది పనికొస్తుందేమోనన్న భావనతో వారు వచ్చారు తప్ప వాస్తవంగా ఎక్కడా సంక్షోభం రాలేదు. సంక్షోభం రానివ్వము. మేము వైబ్రెంట్‌గా ఉన్నాము. సంక్షేమ శాఖా మంత్రులున్నారు, విద్యా శాఖా మంత్రి ఉన్నారు, నేనున్నాను. మేమంతా అటెంటివ్‌గా ఉన్నాము. ఎక్కడా ఏమి ప్రమాదం రానివ్వము, ఎక్కడా ఏ ఇబ్బంది ఉండదని నేను హామీ ఇస్తున్నాను. విద్యార్థులు కూడా కన్‌ఫ్యూజన్‌కి గురికావలసిన అవసరం లేదు. డెఫినెట్‌గా క్రమం తప్పకుండా ఫండ్స్ రిలీజ్ అవుతాయి. గతంలో ఏ విధంగా ఇచ్చారో ఆ విధంగా ఇస్తున్నాము. ఇంతకు ముందు మీరు అనుసరించిన పద్ధతే అది. మీ నుంచి వచ్చిన వారసత్వమే అది. కాబట్టి దానిని యథాతథంగా కొనసాగిస్తాము. వంద శాతం క్లీనప్ మాత్రం సాధ్యం కాదు అధ్యక్షా. జూన్, జూలై నెలల్లో అన్నీ అయిపోవాలి, ఇంత మంది విద్యార్థులకు ఇవ్వాలి అని లెక్క లేదు. క్రిటికల్ సిట్యుయేషన్ ఉంటుంది అధ్యక్షా. ఈ పద్ధతిని పెట్టిందే కాంగ్రెస్ పార్టీ. ఈ స్కీమ్ పెట్టిందే వాళ్లు. వాళ్లు ఏ పద్ధతిని పెట్టారో దాన్ని కొనసాగిస్తున్నాము తప్ప మేము కొత్తగా సంక్షోభాన్ని సృష్టించడం లేదు. ఈ పథకం పాత పద్ధతిలోనే కొనసాగుతూ ఉంటుంది. ఎవరూ కూడా ఆందోళన చెందవలసిన అవసరం లేదు. రామ్మోహన్ రెడ్డి గారు మాట్లాడుతూ ఫార్చ్యూన్ 500 అని చెప్పారు, సంతోషం. వారు ఒక ముచ్చట చెప్పారు. అది కరెక్ట్ కాదు. నేను దాన్ని కరెక్ట్ చేస్తున్నాను. ఐ.టీ.ఐ.ఆర్. అనే సంస్థ లక్షా ఇరవై వేల కోట్ల రూపాయలతో ప్రారంభించారని ఏదో అన్నారు. అది కరెక్ట్ కాదు. వారు కరెక్ట్ చేసుకోవాలి. అమౌంట్ గురించి కూడా చెప్పారు, అది కూడా కరెక్ట్ కాదు. వారు దాన్ని కూడా కరెక్ట్ చేసుకోవాలి. ఐ.టీ.ఐ.ఆర్. అనేది సంస్థ కాదు. ఐ.టీ.ఐ.ఆర్. అంటే ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ ఇన్వెస్ట్‌మెంట్ రీజన్. ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ ఇన్వెస్ట్‌మెంట్ రీజన్‌గా మన హైదరాబాదును అప్పటి ప్రభుత్వం గుర్తించింది. ఆ ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ ఇన్వెస్ట్‌మెంట్ రీజన్‌కి most suitable ప్లేస్ హైదరాబాద్ అని చెప్పారు. ఐ.టీ. ఇన్వెస్ట్‌మెంట్‌ను అట్రాక్ట్ చేయడానికి, అవసరమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేయడానికి సెంట్రల్ గవర్నమెంట్ కూడా పది వేల కోట్ల రూపాయలను ఖర్చు పెడతామని అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ గారు ప్రకటించారు. అది టేకాఫ్ అయ్యింది. గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ కూడా కొంత డబ్బు ఖర్చుపెట్టాలి. మెదక్ జిల్లాకు ప్రధాన మంత్రి గారు వచ్చినప్పుడు స్టేజ్ మీద వారిని అభ్యర్థించాను. హైదరాబాద్‌ను ఐ.టీ.ఐ.ఆర్.గా గత ప్రభుత్వం గుర్తించింది, రాష్ట్ర ప్రభుత్వం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేస్తుంది, మా శక్తికి మించి నిధులు ఖర్చుపెడుతున్నాము, కేంద్ర ప్రభుత్వం కూడా సహాయం చెయ్యండని వారిని కోరాను. వారు పాజిటివ్‌గా ఆలోచిస్తామన్నారు. మన ఐ.టీ. శాఖా మంత్రి గారు కూడా అక్కడి ఐ.టీ. శాఖా మంత్రితో రెగ్యులర్‌గా పర్స్యూ చేస్తున్నారు, మొన్న కొంత డబ్బు ఇచ్చారు, భవిష్యత్‌లో ఇంకా వస్తుంది. ఆ ప్రకారంగా ఐ.టీ.ఐ.ఆర్. అనేది సంస్థ కాదు, ఉద్యోగాలిచ్చే కంపెనీ కాదు, అది ఒక ప్రమోషనల్ ఎవెన్యూ అని మనవి చేస్తున్నాను. దానిని సంస్థ అని చిత్రీకరించుకోవడం కరెక్ట్ కాదు. వారు దానిని సరిచేసుకోవాలని నేను కోరుతున్నాను. అక్బర్ గారు, మైనారిటీల గురించి చివర్లో అడిగారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులతో సమానంగా మైనారిటీ విద్యార్థులకు అన్ని సదుపాయాలు ఎక్స్‌టెండ్ చేయమని చెప్పాము. ఆల్‌రెడీ ఆర్డర్స్ ఇష్యూ చేశాము. అందులో అనుమానం అక్కర లేదు. మైనారిటీ విద్యా సంస్థలకు సంబంధించి స్టాఫ్ తక్కువగా ఉంది, అనుకున్న ప్రకారం ముందుకు వెళ్లడం లేదని అన్నారు. 85 మంది సిబ్బందిని రిక్రూట్ చెయ్యడానికి గవర్నమెంట్ పోస్టులను శాంక్షన్ చేసింది. కేబినెట్ కూడా క్లియర్ చేసింది. అప్పటివరకూ 75 మందిని డెప్యుటేషన్ మీద తీసుకోమని చెప్పాము. ఆల్‌రెడీ డెప్యుటేషన్ మీద సిబ్బంది పనిచేస్తున్నారు. ఒక సాఫ్ట్‌వేర్‌ను మైనారిటీ విద్యాసంస్థల కోసం సెపరేట్‌గా పెట్టాలని కోరారు. ఈ విషయమై మైనారిటీ సెక్రటరీ గారికి ఆదేశాలిస్తాము. ఆ విద్యాసంస్థలకు ఇవ్వవలసిన ప్రతిపత్తిని ఇస్తాము. మైనారిటీలకు కూడా ఎస్సీ, ఎస్టీలతోబాటు స్కాలర్‌షిప్స్, వసతులు ఎక్స్‌టెండ్ చేయడం జరుగుతుంది. ఆల్‌రెడీ ఆర్డర్స్ కూడా ఇష్యూ చేశాము. దీంట్లో లెక్కలు అవసరం లేదు. మనం సమయాన్ని వృథా చేసుకోవలసిన అవసరం లేదు. కరెంట్ ఇయర్ లెక్క తేలదు కాబట్టి, ప్రతి సంవత్సరం కంటిన్యూగా డ్యూ ఉంటుంది. ఇన్‌స్టిట్యూషన్ సభ్యులు కూడా బయట వింటున్నారు. వాళ్లకు

కూడా ఆ విషయం తెలుసు. రీయింబర్స్‌మెంట్‌కి సంబంధించి రిజిస్ట్రేషన్స్ అనేవి జూన్, జూలై, ఆగస్టుతో అయిపోవు. విద్యార్థులు అప్లై చేస్తూనే ఉంటారు. ఇప్పుడు మనం జనవరి నెలలో ఉన్నాము. ఇప్పటికీ విద్యార్థులు అప్లై చేస్తూనే ఉన్నారు. రిజిస్ట్రేషన్లు కొనసాగుతూనే ఉన్నాయి. గత సంవత్సరం బకాయిలు ఈ సంవత్సరం చెల్లిస్తారు, ఈ సంవత్సరం బకాయిలు వచ్చే సంవత్సరం చెల్లిస్తారు. ఆ విధంగా ఉంటుంది. అది కాంగ్రెస్ పార్టీ అవలంభించిన పద్ధతి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి రూ. 1880 కోట్లు అంటే దాదాపు రెండు వేల కోట్ల రూపాయలు బకాయిల రూపంలో వచ్చాయి. అవి ఒక్కొక్క సంవత్సరం క్లియర్ చేసుకుంటూ వెళ్లినా ఎంతోకొంత బకాయిలు ఉంటాయి. గౌరవ ప్రతిపక్ష సభ్యులు విద్యార్థుల భవిష్యత్ పట్ల, సంస్థల భవిష్యత్ పట్ల కన్సర్న్ ఎక్స్‌ప్రెస్ చేశారు. మాకు కూడా కన్సర్న్ ఉంది. ఫీజ్ రీయింబర్స్‌మెంట్ పథకం కొనసాగిస్తాము, వీలైనంతత్వరగా ఆ డబ్బు రిలీజ్ చేయిస్తాము. విద్యార్థుల అకడమిక్ ఇయర్ దెబ్బతినకుండా, వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది, ఏ విద్యార్థి క్షోభ పడవలసిన అవసరం లేదు. బ్రహ్మాండంగా ముందుకు వెళ్దామని తెలియజేస్తూ ఈ పథకానికి ఇబ్బంది రానివ్వమని తమరి ద్వారా విద్యార్థులకు, విద్యాసంస్థలకు, గౌరవ సభ్యులకు హామీ ఇస్తున్నాను.

**MADAM DEPUTY SPEAKER :-** Now the House is adjourned to meet again at 10.00 A.M. tomorrow.

(The House then adjourned at 2.08 p.m. to meet again at 10.00 A.M. on Thursday, the 5th day of January, 2017)

* * *

“Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad.”